దాశరథి సాహిత్యం-3
రూ॥ 450/-
పేజీలు: 480
దాశరథి సాహిత్యం
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★



సౌదీ అరేబియా జెడ్డాలోని రిడ్జ్ కార్ల్టన్ హోటల్‌లో ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలికిన భారతీయులు

సంపుటి 08, సంచిక: 143 | బుధవారం | 23-04-2025 | కరీంనగర్

Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar

పేజీలు: 12+8 | వెల రూ. 5.00

TRINITY, The Exemplary of success in Inter Results - 2025

43 YEARS OF EXCELLENCE

కేవలం కరీంనగర్ పట్టణం నుండి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ఫలితాలు సాధించిన.. ట్రినిటి...




Our Prestigious Programmes
T-IPL 45 (JEE ADVANCED)
T-MPL 40 (NEET)
T-SUPER 60 (JEE MAIN)

సీట్లు పరిమితం

MPC : 465 & Above : 67 Students
BiPC : 435 & Above : 21 Students

College Codes :
35209, 35216, 35217,
35235, 35243, 34226

- రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనవి.
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫీజులో రాయితీ
- విద్యార్థులు నేరుగా కళాశాలను సందర్శించి స్కాలర్‌షిప్ టెస్ట్ వ్రాసి ఫీజులో రాయితీ పొందగలరు. Venue : Trinity Prime Campus

సమయం ఉ॥ 9:00గం॥ల నుండి సా॥ 5:00 గం॥ల వరకు

ఇంతటి ఘన విజయం సాధించిన మా విద్యార్థులకు, ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి హృదయపూర్వక శుభాభినందనలు

TAMASOMA JYOTIRGAMAYA

TRINITY
JUNIOR COLLEGES
For Admissions Contact :
KNR : 83860 59999 & PDPL : 85209 11559



Dr. V. NARENDER REDDY garu
Chairman

The Pride of TELANGANA & MAHARASHTRA

ALPHORES

GREATLY LEADS WITH THE
STATE TOP MARKS
IN IPE 1st YEAR & 2nd YEAR RESULTS

SENIOR INTER

| BiPC | MPC | MEC | CEC |
|---|---|---|---|
| 997 | 996 | 988 | 987 |
| J. ANJANA | K. RUTHWIK | V. RISHITHA | B. GREESHMA |

JUNIOR INTER

| MPC | BiPC | MEC | CEC |
|---|---|---|---|
| 468 | 438 | 491 | 493 |
| Many ALPHORESIANS | Many ALPHORESIANS | R. CHIDWILASA | P. BHAVAGNA |

& Many More








# జనరల్
STATE & REGIONAL NEWS

## సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సివిల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, మంచి ఫలితాలు సాధించిన తెలంగాణ విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. సివిల్స్ ఫలితాల్లో విజయం సాధించి లక్ష్యాన్ని చేరుకున్న వారు భవిష్యత్తులో అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల పక్షాన పనిచేయాలని సూచించారు. సివిల్స్ ప్రిలిమ్స్ పాస్ అయి మెయిన్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం రాజీవ్ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించి, వారికి ప్రోత్సాహకాన్ని అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి పొన్నం ధన్యవాదాలు తెలిపారు.

### బిజెపికి ఓటేయకపోతే
## కార్పొరేటర్లు హిందువులు కాదా?

మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో హిందుత్వ వాదులు బిజెపికి ఓటు వేయాలని కార్పొరేటర్ల ఇంటి ముందు బ్యానర్లు కట్టడాన్ని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. బిజెపి గెలవడానికి కావాల్సినంత బలం లేకపోయినా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీచేయడం, ఓట్లు వేయాలని కార్పొరేటర్ల ఇండ్ల ముందు బ్యానర్లు కట్టి బ్లాక్‌మెయిల్ చేయడం ఏమిటని ఆయన నిలదీశారు. ఇంత రెచ్చగొట్టే పనులు చేస్తున్నా ఎన్నికల అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడంలేదన్నారు.
బిజెపికి ఓటేయకపోతే కార్పొరేటర్లు హిందువులు కాదా? అని ఆయన ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ కలిసి పోటీచేసేందుకు కిషన్ రెడ్డి చేసిన ప్రయత్నం బెడిసి కొట్టిందన్నారు. గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో హిందుత్వవాదులు బిజెపికి ఓటు వేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, బండి సంజయ్‌పై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మతపరమైన అంశాలతో ఎన్నికల్లో రెచ్చగొడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్పొరేట్ల ఇళ్ల ముందు ఫ్లెక్సీలు కడుతూ రెచ్చగొట్టి ప్రభావితం చేస్తున్నారన్నారు. బిజెపికి ఓటు వేయమని కాంగ్రెస్ పార్టీని అడుగుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి నైతికత ఉందాలన్నారు. రాజకీయంగా రూరల్‌బాడీ ఎంఎల్‌సి ఎన్నికల్లో అన్ని పార్టీలు పోటీ చేస్తాయని, అక్కడ ఓట్ల సంఖ్య ఎక్కువ అని, కానీ హైదరాబాద్ స్థానిక సంస్థలు ఎన్నికల్లో మొత్తం 112ఓట్లు ఉండగా, దానిలో బిఆర్ఎస్‌కు 24, బిజెపికి 24 మొత్తం కలిసినా వాళ్ల మెజారిటీ రాదన్నారు. ఎంఐఎంకు 50, కాంగ్రెస్ 14 ఓట్లు ఉన్నాయని, 50 ఓట్లు మెజారిటీ ఉన్న ఎంఐఎం గెలుస్తుంటే 24 ఓట్లు ఉన్న బిజెపి పోటీ చేస్తూ హిందువులు అన్న వారు ఓట్లు వేయాలని రెచ్చగొడితే ఏమి అర్థమని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎన్నికలను బహిష్కరించిందని, కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉందని, బిజెపికి ఓటు వేయబోమని ఆయన స్పష్టం చేశారు.
కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా ఓటింగ్‌లో పాల్గొంటుందని, దేశ రాజకీయాల్లో కాంగ్రెస్, బిజెపిలవి వేరువేరు దారులన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తూ పరిరక్షిస్తుందని, బిజెపి నియంతృత్వాన్ని విశ్వసిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు.

## సమగ్ర విత్తన చట్టం దిశగా చర్యలు

విత్తన చట్టం 1966కు మార్పులు, చేర్పులు

ప్రత్యేక కమిటీ ఏర్పాటు, 3 నెలల్లో నివేదిక రూప కల్పన

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నకిలీ విత్తన కంపెనీల భరతం పట్టేందుకు సమగ్ర విత్తన చట్టం తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు ప్రయోజనాల పరిరక్షణ చట్టం పరమావధిగా మార్పులు, చేర్పులతో కొత్త చట్టం రూపొందించి, దీనిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించే దిశగా కృషిచేస్తామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన సమగ్ర విత్తన చట్టం, ఆవశ్యకత, చట్టంలో అదనంగా చేర్చాల్సిన అంశాలపై రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు, సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1966లో విత్తన చట్టం తీసుకురాగా, మారిన పరిస్థితులు, స్థానిక అవసరాల దృష్ట్యా వాటిలో అదనపు రూల్స్ లేదా క్లాజ్‌లను చేర్చాల్సిన అవసరముందన్నారు. 3 నుండి 5 సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ఒక నిర్దిష్టమైన కాలపరిమితిలో 3 నెలలలో ముసాయిదా సిద్ధం అయ్యేట్లు చూడాలని మంత్రి ఆదేశించారు.
మరీ ముఖ్యంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కంపెనీ ఆర్‌డి వసతులపై నిరంతర నిఘా అవసరమని, ఎవరైనా కల్తీ విత్తనాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకునేలా చట్టం రూపొందించాలన్నారు. అదేవిధంగా విత్తనోత్పత్తి రైతులను కూడా ఈ చట్టం పరిధిలోకి తీసుకొచ్చేవిధంగా విత్తన చట్టం 1966లో కొన్ని మార్పులు తీసుకొని కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో విత్తన చట్టంలో మార్పుల కోసం ప్రయత్నాలు జరిగాయని, అప్పటి ప్రభుత్వం ప్రయత్నం వల్లనే బి.టి కాటన్ విత్తనం ధర రూ.1800 నుండి రూ.650కి తగ్గడం జరిగిందని తెలిపారు. సభ్యులు సునీల్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న చట్టాల వివరాలు, ముఖ్యంగా మహారాష్ట్రలో అమలవుతున్న పరిహారం చెల్లింపు వంటివి పరిశీలించాల్సిందిగా సూచించారు. వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం విత్తనోత్పత్తి రాష్ట్రంగా ఉందని, విత్తన రైతుల ప్రయోజనాలు కూడా కాపాడే విధంగా చట్టంలో మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

మంత్రి కొండా సురేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ఎర్త్ డే స్టూడెంట్, యూత్ ఇన్ యాక్షన్ పోస్టరును కొండాసురేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూమి సమస్త జీవరాశులకూ ఆధారమని పేర్కొన్నారు. పుడమి తల్లి మానవాళి జీవనానికి అవసరమై గాలి, నీరు, ఆహారం, ఉపాధి కల్పిస్తోందన్నారు. వాతావరణ మార్పులు వంటి ఇతరత్రా చర్యలతో ప్రకృతి వనరులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధనాలు, గ్రీన్‌హౌస్ వాయువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అలాగే, సౌరపవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనాలను పెంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో భూమిని కాపాడుకునేందుకు సోలార్ ఎనర్జీ చాలా అవసరమని, సోలార్ ఎనర్జీని ప్రోత్సాహించేందుకు దేవాదాయ శాఖకు చెందిన భూముల వినియోగంపై చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు.

### 69 విద్యుత్ మరణాలపై
## హెచ్‌ఆర్‌సి ఆగ్రహం

సుమోటోగా కేసు స్వీకరణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న విద్యుత్ మరణాలపై మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సి) తీవ్రంగా స్పందించింది. ఈ మరణాలపై నివేదిక సమర్పించాలని హెచ్‌ఆర్‌సి చైర్మన్ విద్యుత్ సంస్థలను ఆదేశించారు. ఇటీవల కాలంలో విద్యుత్ షాకుల వల్ల ఎక్కువమంది చనిపోతున్నారు. విద్యుత్ రిపేర్లు చేస్తుండగా.. కరెంట్ వైర్లు తగిలి మరణించడం, కొన్నిచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ లాంటివి లేకపోవడం వల్ల మనుషులతోపాటు పశువులు కూడా మృత్యువాత పడుతున్నాయి. ఈ వరుస మరణాలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ విచారణకు స్వీకరించింది. విద్యుత్ షాకుల వల్ల జరుగుతున్న మరణాలపై ఓ పేపర్‌లో వచ్చిన కథనం ఆధారంగా సుమోటోగా తీసుకుంది. గత ఏడాది కాలంగా రాష్ట్రంలో 69 మంది విద్యుత్ ఘాతానికి గురై మరణించారని వెల్లడించింది. అయితే ఈ మరణాలపై జూన్ 4లోగా నివేదిక సమర్పించాలని టిజిఎస్‌పిడిసిఎల్, సిఎండి, అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఆదేశించారు.

### లగచర్ల ఆడబిడ్డలను లైంగికంగా హింసించిన
## పోలీసులను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** లగచర్ల ఆడబిడ్డలను లైంగికంగా హింసించిన పోలీసులను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడేళ్లలో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, ఓవరాక్షన్ చేస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేదే లేదని, వారు రిటైర్డ్ అయి ఏ మూలలోదాసుకున్నప్పటికీ పట్టుకొస్తామని, వారి ఇసాబ్ కితాబ్ బరాబర్ చేస్తామని హెచ్చరించారు. లగచర్ల బాధితులు హైదరాబాద్ నందీనగర్‌లోని కెటిఆర్ నివాసంలో కెటిఆర్‌ను బుధవారం కలిశారు. 'బిఆర్ఎస్ రజతోత్సవ సభ'కు లగచర్ల బాధితులు లక్ష రూపాయల విరాళాన్ని కెటిఆర్‌కు అందజేశారు. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ లగచర్ల మహిళలపైన వేధింపులు జరిగాయని, అక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని ఎన్.హెచ్.ఆర్.సి నివేదికలో వెల్లడించిందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని చెంప మీద కొట్టినట్టుగా జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదికను సమర్పించిందని కెటిఆర్ అన్నారు. దళిత గిరిజనులపై జరిగిన అరాచకాలు, లైంగిక వేధింపులకు బాధ్యత వహించి సిఎం పదవికి రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఒక మనిషిని ఎన్నిరకాలుగా శారీరకంగా చిత్రవధ చేసే అవకాశం ఉంటుందో, అన్నిరకాలుగా లగచర్ల గిరిజనులను పోలీసులు హింసించారని మండిపడ్డారు. హిర్యానాయక్ కు ఛాతిల గుండెనొప్పి వస్తే బేడీలు వేసి, ఆసుపత్రికి తీసుకుపోయారన్నారు. లగచర్లలో భూ సేకరణ కూడా తప్పుడు పద్ధతిలో చేశారని ఎన్‌హెచ్‌ఆర్‌సి చెప్పిందన్నారు. దేశంలో ఇంకా న్యాయం, ధర్మం బతికే ఉన్నాయని, మానవత్వం కూడా మిగిలే ఉన్నదని ఎన్‌హెచ్‌ఆర్‌సి రిపోర్ట్‌తో స్పష్టమైందన్నారు. హెచ్‌సియు భూముల విషయంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని బడా ఆర్థిక మోసానికి పాల్పడిందని ఇటీవల సుప్రీం కోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక ఇచ్చిందని కెటిఆర్ తెలిపారు.

### నిజామాబాద్ జిల్లాకు
## పూర్వ వైభవం తీసుకువస్తాం

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ జిల్లాకు పూర్వవైభవం తీసుకువస్తామని, జిల్లాలో రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు, అనుభవజ్ఞులైన నిపుణులతో మూడురోజులపాటు రైతు మహోత్సవ కార్యక్రమం కిసాన్ మేళాను నిర్వహించడం జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతే దేవుడు అని నమ్మి రైతు క్షేమంగా ఉండాలని కోరుకునే ప్రభుత్వం తమదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల మీద లాఠీ చార్జీలు, బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదన్నారు. కేంద్రంలో మోదీ రైతు వ్యతిరేక చట్టాలకు ఓటు వేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదన్నారు. కానీ సన్నబియ్యం ప్రతి పేదవాడు తినాలన్నది కాంగ్రెస్ లక్ష్యమని, ప్రతి ఒక్కరికీ నెలకి ఆరు కిలోల సన్నబియ్యం ఇస్తామన్నారు. వరి పండించిన రైతులకు క్వింటాలుకు రూ.500లు అదనంగా బోనస్ ఇవ్వడం ద్వారా 25 లక్షల నుండి 40 లక్షలకు సాగు పెరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో పండని విధంగా వరి పంట మన దగ్గర పండిందని, 2 లక్షల మెట్రిక్ టన్నులు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వరి దిగుబడి వచ్చిందన్నారు. దీనికి కారణం ప్రభుత్వ ప్రోత్సాహకమన్నారు. జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల పూడిక తీయిస్తామని అన్నారు. జిల్లాకు నీరు రావాలని ప్యాకేజీ 21,22,23 తీసుకువచ్చిన ఘనత సుదర్శన్‌రెడ్డిదన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తిచేస్తే సుదర్శన్ రెడ్డికి పేరు వస్తుందని, దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ఆపిందన్నారు. పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిజామాబాద్‌కు ఏం చేశారో ప్రశాంత్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. జిల్లాలో బిఆర్ఎస్ పని అయిపోయింది, దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాల గురించి తెలుసుకుంటున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.500ల బోనస్, సన్నబియ్యం పంపిణీ వంటి పనుల ద్వారా తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నుడా చైర్మన్, నగర అధ్యక్షుడు కేశ వేణు, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావెద్ అక్రమ్, పిసిసి మాజీ కార్యదర్శులు రామ్ భూపాల్, రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి వేణురాజ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, లవంగ ప్రమోద్, అబ్దుల్ ఏజాజ్, మధుసూదన్, సిరికొండ గంగారెడ్డి తదితరులున్నారు.



## సిసిటిఎన్ఎస్‌పై దృష్టి పెట్టండి

కమిషనర్లు, ఎస్‌పిలతో డిజిపి జితేందర్ వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్ (సిసిటిఎన్ఎస్) లో వస్తున్న అధునాతన పద్ధతులను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. డిజిపి కార్యాలయంలో మంగళవారం అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టుపై డిజిపి చర్చించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... రాష్ట్రంలో వివిధ రకాల నేరాలు పాల్పడుతున్న నేరస్తులను కనిపెట్టేందుకు ఈ ప్రాజెక్టులో నూతన పద్ధతులు ప్రవేశపెడుతున్నారని వాటిపై పరిణతి సాధించాలని డిజిపి సూచించారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టును సమర్థవంతంగా ఉపయోగించాలని, తద్వారా క్రింది స్థాయి సిబ్బంది మరింత మెరుగ్గా వినియోగించగలుగుతారని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా ఇసమన్స్, ఇసక్షయ వంటి వాటిని విస్తృతంగా ఉపయోగించాలన్నారు. సిసిటిఎన్ఎస్ డేటా, సమాచారం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఐసిజెఎస్ పథకం కింద కంప్యూటర్లను, వాటి అనుసంధానమైన పరికరాలను భారీ స్థాయిలో పంపిణీ చేసిన రాష్ట్రంగా తెలంగాణ పోలీస్ శాఖకు దేశంలోనే పేరు ఉందని తెలిపారు. ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపిక, గుర్తింపు ఈ ప్రాజెక్టు ద్వారా జరుగుతుంది కాబట్టి దీనిని విస్తృతంగా వినియోగించుకోవాలని, క్రింది స్థాయి ఉద్యోగులు కూడా పకడ్బందీగా వినియోగించుకునేలా పర్యవేక్షణ చేయాలని డిజిపి ఎస్‌పిలకు, కమిషనర్లకు సూచించారు. ప్రాజెక్టును సమర్థంగా ఉపయోగించడం ద్వారా కిందిస్థాయి సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని డిజిపి సూచించారు. టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డిజిపి వివి. శ్రీనివాస్‌రావు, శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం.భగవత్, శాంతి భద్రతల డిసిపిలు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## పౌరసత్వం చీటింగ్ కేసులో దర్యాప్తు వేగం పెంచిన సిఐడి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వేములవాడ బిఆర్ఎస్ మాజీ ఎంఎల్‌ఎ చెన్నమనేని రమేష్‌పై నమోదైన భారత పౌరసత్వం చీటింగ్ కేసులో తెలంగాణ సిఐడి పోలీసులు దర్యాప్తు వేగం పెంచారు. భారత పౌరసత్వం లేకున్నా తప్పుడు పత్రాలతో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన మాజీ ఎంఎల్‌ఎ చెన్నమనేని రమేష్‌పై చర్యలు తీసుకోవాలని వేములవాడ కాంగ్రెస్ ఎంఎల్‌ఎ ఆది శ్రీనివాస్ డిజిపికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదుపై గత నెలలో సిఐడి పోలీసులు చెన్నమనేని రమేష్‌పై కేసు నమోదు చేశారు. ఆ తరువాతాది శ్రీనివాస్ ఫిర్యాదుపై సిఐడి అధికారులు విచారణ ప్రారంభించారు. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు అందించడానికి రావాలని ఆది శ్రీనివాస్ కు సిఐడి అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు చెన్నమనేని రమేష్ చేసిన మోసంపై పక్కాసాక్ష్యాధారాలను సేకరించిన ఆది శ్రీనివాస్ సిఐడి అధికారులకు ఇవ్వనున్నారు. ఇదిలా ఉండగా.. పౌరసత్వ వివాదంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఆది శ్రీనివాస్‌కు రూ.25 లక్షలను సోమవారం మాజీ ఎంఎల్‌ఎ చెన్నమనేని రమేష్ హైకోర్టు ద్వారా అందజేశారు. తన పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను మాజీ ఎంఎల్‌ఎ చెన్నమనేని రమేష్ హైకోర్టులో సవాల్ చేయగా.. ఆయన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. అంతేగాకుండా పౌరసత్వంపై ఫిర్యాదు చేసిన ఆది శ్రీనివాస్‌కు రూ.25 లక్షలు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి మరో రూ.5 లక్షలను నెల రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. కాగా ఈ అంశంపై కోర్టులో ఆది శ్రీనివాస్ సుదీర్ఘ కాలం పోరాటం చేశారు. దీనిపై అనేక దఫాలుగా విచారణ చేపట్టిన న్యాయస్థానం.. చెన్నమనేని రమేష్‌కు జర్మనీ పౌరసత్వం ఉన్నట్లు తేల్చింది. తప్పుదోవ పట్టించినందుకు ఆయనకు జరిమానా విధించింది.

## మతం పేరుతో పాకులాడుతున్న బిజెపి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**ప్రజాపక్షం/మోత్కూర్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలను నమ్ముకోలేదని, ప్రజా సమస్యల పట్ల విశ్వాసం లేదని, కేవలం మతం పేరుతో, మతాన్ని మాత్రమే నమ్ముకున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఐ కార్యాలయం (కేఆర్ భవన్)లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై సిపిఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ దేశంలోని అనేక రాష్ట్రాల్లో మత విద్వేషాలు ఎక్కువ అవుతున్న సందర్భంలో ప్రతిపక్షాలు అన్నీ ఏకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విధానంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఫెయిల్ అయ్యారన్నారు. బిజెపి పార్టీ తన అధికారాన్ని కాపాడుకోవడం కోసం దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కూడా వెనుకాడదని ఆయన విమర్శించారు. దేశంలో పార్లమెంటరీ పునర్వ్యవస్థీకరణలో జనాభా ప్రాతిపదికన తీసుకోవడం అంటే దక్షిణ భారతదేశానికి అన్యాయం చేయడమే అన్నారు. మావోయిస్టులను తుదముట్టిస్తానన్న అమిత్ షా వ్యాఖ్యలపై స్పందిస్తూ, అమిత్ షాను యుద్ధ ఖైదీగా పరిగణించాలన్నారు. భారతదేశం పేరుకే సంపన్న దేశంగా ఉందని, ఈ దేశంలో పేదరికం విలయతాండవం చేస్తుందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆకలి బాధిత దేశాల్లో మనం 109వ స్థానంలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో స్నేహపూర్వక పొత్తు ఉంటుందని, పొత్తు ఉన్నంతమాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతామని, యూనివర్సిటీ భూములు అమ్మకానికి సిపిఐ మొట్టమొదటగా వ్యతిరేకించిందన్నారు.
కెసిఆర్‌ను తట్టుకోవడం కోసం అంతులేని వాగ్దానాలు చేసిందని, కానీ కెసిఆర్ ప్రభుత్వం చేసిన రూ.60వేల కోట్ల అప్పుల వల్ల వాటిని చేయలేకపోతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ తీరు, దొంగే...దొంగ..దొంగ అన్న చందంగా ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం కమ్యూనిస్టులు, ముస్లింలు, క్రైస్తవులంటే వారికి గిట్టరని వాళ్లపై అనేక చర్యలకు పాల్పడతున్నారని, అలాంటి చర్యలకు పాల్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులను చర్చలకు పిలవకుండా కక్షపూరితమైనటువంటి చర్యలకు పాల్పడుతుందని, అలా కాకుండా ఇప్పటికైనా సామరస్యంగా చర్చలు జరపాలని కోరారు.
ఈ సమావేశంలో సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాశి కంటి లక్ష్మీ నరసయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడ చంద్రయ్య, కల్యాణ్, కృష్ణ, ఉప్పల ముత్యాలు, ఎండి.ఇమ్రాన్, కుసుమంచి హరిచంద్ర, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, బచ్చగొని గాలయ్య, చెక్క వెంకటేశం, బోడ సుదర్శన్, ఎలిషాల అశోక్, సిపిఐ మోత్కూర్ మండల కార్యదర్శి అన్నపు వెంకట్, గీతపనివార్ల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, జిట్టా రాములు, పులకరం మల్లేష్, మొగుల శేఖర్ రెడ్డి, తాదూరు లక్ష్మీ నరసయ్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదోడి ప్రభుత్వం



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు చేసిన దరిద్రమే ధరణి

భూభారతి అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం, పేదల ప్రభుత్వం, పేదలకు భూములిచ్చే ప్రభుత్వం నడుస్తుందని భూభారతి చట్టంతో ప్రజల కష్టాలను ఎలా తీర్చాలో అన్నివిధాలుగా చర్చించి తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్లుగా లక్షలల్లో పేరుకు పోయిన భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నదని తెలిపారు. వలిగొండ మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి(ఆర్ఓఆర్) చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, నకిరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వర్గస్థులైన రోమన్ క్యాథలిక్ మత గురువు పోప్ ఫ్రాన్సిస్‌కు నివాళులు అర్పించారు. భూభారతి కరపత్రాలను ఆవిష్కరించారు. సభ ప్రారంభానికి ముందుగా భూభారతి (ఆర్ఓఆర్) చట్టంపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసి చట్టంలోని ప్రతి ఒక్క అంశాన్ని సమగ్రంగా వివరించారు. ధరణి కింద స్వీకరించిన పరిష్కారం కాని 9.26 లక్షల దరఖాస్తులను భూభారతిలో పరిష్కరిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్టుకు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేనిపక్షంలో ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్‌ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జఠిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, వలిగొండ మార్కెట్‌కమిటీ చైర్మన్ బీమా నాయక్, ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అమ్మ
రూ॥ 350/-
పేజీలు: 400

నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

ఇడి ఆహ్వానం కోసం ఎదురుచూస్తున్నా
పార్లమెంట్ కాదు, కార్యనిర్వాహక సంస్థ కాదు.. 'రాజ్యాంగమే సుప్రీం'
కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య
సెస్‌ల పేరుతో రూ.38.89 లక్షల కోట్లు వసూలు
లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 143 | బుధవారం | 23-04-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00





## పర్యాటకులపై ఉగ్రపంజా

### ఇద్దరు విదేశీయులు సహా 27 మంది మృతి

- జమ్ము కశ్మీర్‌లో మరోసారి రెచ్చిపోయిన ఉగ్రవాదులు
- అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులే లక్ష్యంగా దాడులు
- జీవంలేని శవాలు, విలపించే మహిళలతో విషాద దృశ్యం
- మృతులసంఖ్య పెరిగే అవకాశం
- మేమే చేశాం : లష్కరే అనుబంధ టిఆర్‌ఎఫ్ ప్రకటన

**శ్రీనగర్ :** కొద్దిరోజులుగా నిశ్శబ్దంగా ఉన్న కశ్మీరులో లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ఉగ్రవాదులు అనూహ్యంగా చెలరేగిపోయి సామూహిక హింసాకాండ సృష్టించారు. ఈ దాడిలో 26 మంది మరణించారు. వీరిలో ఎక్కువమంది దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు ఉన్నారు. మరణించిన వారిలో దక్షిణాది రాష్ట్రం కర్ణాటక వ్యాపారవేత్త మంజునాథ్ రావు ఉన్నారు. ఇద్దరు విదేశీయులు, ఇద్దరు స్థానిక ప్రజలు కూడా ఉన్నారు. ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఆ ప్రాంతమంతా తుపాకులశబ్దాలతో, పర్యాటకుల హా..హాకారాలతో మారుమోగిపోయింది. అదంతా విశాలమైన బహిరంగ ప్రకృతి ప్రదేశం, ఎవరూ భయపడి దాక్కునే చోటు కూడా ఎక్కడా లేకపోవడంతో ఎక్కువమంది కాల్పుల్లో మరణించారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఈ కాల్పుల దాడి ప్రారంభమైంది. కాల్పులు జరిపేముందుగా ఉగ్రవాదులు పర్యాటకుల పేర్లు కూడా అడిగి తెలుసుకున్నారని సమాచారం. దాడి తర్వాత యావత్ జిల్లా యంత్రాంగాన్నీ, జిల్లా పోలీసులను, అంబులెన్స్‌లను, వైద్యసిబ్బందినీ రంగంలోకి దింపారు. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించారు. ఐతే మృతుల సంఖ్యను ఇంకా ఇప్పటికీ ధృవీకరించుకోవాల్సిన అవసరం ఉందని ఉన్నత స్థాయీ అధికారి ఒకరు చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ సహా పలు రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు మరణించినవారిలో ఉన్నారు. ఉగ్రవాదులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని దాడిచేశారన్న వార్త కశ్మీరు అంతటా వ్యాపించిన తర్వాత పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ఉగ్రవాద గ్రూపునకు అనుబంధంగా పనిచేసే "ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్) ఈ దాడికి తామే కారణమని ప్రకటించుకుంది. జమ్మూలోని కిష్త్వార్ దాటి దక్షిణ కశ్మీర్ కోకెర్‌నాగ్ మీదుగా బైసారన్ పర్యాటక ప్రాంతానికి ఉగ్రవాదులు చేరుకుని ఉంటారని అధికారులు అంచనావేశారు. 2019 ఫిబ్రవరిలో పుల్వామాలో జరిగిన ఆత్మాహుతిదాడిలో 47 మంది సిఆర్‌పిఎఫ్ జవానులు ప్రాణత్యాగం చేసిన ఘటన తర్వాత మళ్ళీ ఆరేళ్ళకు ఉగ్రవాదులు సృష్టించిన అతిపెద్ద హింసాకాండ, భారీ దాడి ఇదే. దక్షిణ కశ్మీర్ అనంతనాగ్‌జిల్లా పహల్గామ్ సమీపంలోని బైసారన్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇతర వివరాలేమీ చెప్పలేదు. ఈ ప్రాంతం నుండి వచ్చిన వీడియోలను చూసినప్పుడు జీవంలేని పర్యాటకుల శవాలు అక్కడ పడి ఉండటం కనిపించింది. భయకంపితులైన మహిళలు పెద్దపెద్దగా ఏడుస్తున్న దృశ్యాలు కనిపించాయి. అక్కడ వారిని సముదాయించడానికి వ్యక్తిగతంగా అధికారులు ఎవ్వరూ ఆ సమయంలో అక్కడ లేరు. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ తరువాయి 6లో



హింసాకాండ సూత్రధారులను వదిలిపెట్టేదిలేదు. జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడివల్ల నష్టపోయిన కుటుంబాలకు వీలైనంత పూర్తి సహాయాన్ని అందిస్తాం. ఈ నీచమైన దాడి చర్య వెనుక ఉన్న సూత్రధారులను చట్టం ముందుకు తెచ్చి నిలబెడతాం. వారిని వదిలిపెట్టేదిలేదు. ఈ దుష్టపన్నాగాల ఎజెండా ఎన్నటికీ విజయవంతం కాబోదు. ఉగ్రవాదంపై మా పోరాటం చెక్కుచెదరదు. పైగా ఉగ్రవాదంపై మేం చేసే పోరాటం మరింత పటిష్టం అవుతుంది.

– ప్రధానమంత్రి నరేంద్రమోదీ



ఇటీవలి సంవత్సరాలలో ఇంత భారీస్థాయిలో ప్రత్యక్షంగా ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడి చేసిన సంఘటన లేదు. ఇది చాలా చాలా పెద్ద దాడి. ఎంతమంది మరణించారన్న వివరాల్లోకి వెళ్ళదలచుకోలేదు. పరిస్థితి ఏమిటో స్పష్టంగా తెలిసిన తర్వాత అధికారికంగా ఆ సమాచారం అంతా తర్వాత తెలియజేస్తా. ఇది మన పర్యాటకులపై ఉగ్రవాదుల నీచమైన దాడి, ఈ దాడికి పాల్పడినవారు, వారివెనుక ఉన్న సూత్రధారులు అందరూ మనుషులు కాదు, జంతువులు, మంగళవారం జరిగిన దాడిలో 20మందికిపైగా పర్యాటకులు మరణించారనీ, అనేకమంది గాయపడ్డారని భయపడుతున్నారు.

– ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా




## ఇంటర్ ఫలితాల్లో మళ్లీ బాలికలదే హవా

- ప్రథమ సంవత్సరంలో 65.96 శాతం, ద్వితీయ సంవత్సరంలో 65.65 శాతం ఉత్తీర్ణత
- ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం
- సెకండ్ ఇయర్‌లో బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం పాస్
- ఫలితాలు విడుదల చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం
- మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ పరీక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో65.96 శాతం (జనరల్, వొకేషనల్), ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 65.65 శాతం (జనరల్, వొకేషనల్) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం, ద్వితీయ సంవత్సరంలో బాలికలు 74.21 శాతం,బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 77.59 శాతంతో మేడ్చల్ మొదటి స్థానంలో నిలువగా, రంగారెడ్డి జిల్లా 76.95 శాతంతో రెండవ స్థానం, 71.15 శాతంతో ఖమ్మం జిల్లా మూడవ స్థానంలో నిలువగా, 46.87 శాతంతో మెదక్‌లో చివరి స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 80.12 శాతం ములుగు మొదటి స్థానంలో ఉండగా,79.52 శాతంతో కొమురం బీమ్ ఆసిఫాబాద్ రెండవ స్థానంలో, 78.08 శాతంతో మేడ్చల్ మూడవ స్థానంలో నిలువగా, 54.93 శాతంతో కామారెడ్డి చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాద్,నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే పాల్గొన్నారు. రాష్ట్రంలో మార్చి 5 నుంచి 25 వరకు 1532 కేంద్రాల్లో ఇంటర్ తరువాయి 6లో

## కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమే

- ప్రపంచానికి నిరూపించిన నగరం హిరోషిమా
- ఆ నగరం మాదిరే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన
- హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్‌ను సందర్శించిన తెలంగాణ రైజింగ్ బృందం



ప్రజాపక్షం / హైదరాబాద్

"హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం తెలంగాణ. హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది" అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జపాన్‌లో అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం) ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన తరువాయి 6లో

### రూ.12,062 కోట్ల పెట్టుబడులు

దాదాపు 30,500 ఉద్యోగాలు
జపాన్ పర్యటనలో సాధించిన తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం

జపాన్‌లో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం' ఇప్పటివరకు సుమారు రూ.12,062 కోట్ల పెట్టుబడులను, దాదాపు 30,500 తరువాయి 6లో

## న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం

- భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ నాంది కావాలి
- కార్మికులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపు

ప్రజాపక్షం/ రంగారెడ్డి ప్రతినిధి




కార్మిక వర్గం తమ న్యాయమైన కోరికల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతంగా నిర్వహించాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ దానికి నాంది కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కార్మికులకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగవ మహాసభల్లో భాగంగా మంగళవారం నాడు రెండవ రోజు ప్రతినిధుల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులను ఉద్దేశించి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీ తో ప్రజల మీద భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు దోచుపెడుతుందని విమర్శించారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన గత పది సంవత్సరాల కాలంలో ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు కొనుక్కోలేని పరిస్థితి ఉందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి, పేదలు తీవ్ర నిరాశ, నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతూ ఉంటే, మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎడాపెడా లేకుండా ధరలు పెంచడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రజలు తీవ్ర అసంతృప్తి ఉన్నప్పుడు వారి ఆలోచనను దారి మళ్లించడానికి మతాన్ని, దేవుడిని రాజకీయాల్లోకి తెచ్చి పబ్బం కడుక్కునే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఎంతకాలం ఇలాంటి దుర్మార్గాలు చెల్లవని ప్రశ్నించే రాజకీయ నాయకుల పైన ఈడి,సిబిఐ లాంటి సంస్థలను పంపి భయభ్రాంతులకు గురిచేసి రాజకీయంగా నిర్బంధాన్ని ప్రదర్శించడం హేయమైన చర్యని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. భవన నిర్మాణ కార్మికులు తరువాయి 6లో

## తెలంగాణ బిడ్డ సాయి శివానీకి 11వ ర్యాంకు

- సివిల్స్‌లో సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు
- టాపర్‌గా యుపి వాసి శక్తి దూబే
- హర్షిత్ గోయల్‌కు 2, డోంగ్రీ అర్చిత్‌కు పరాగ్‌కు 3వ ర్యాంకు



శక్తి దూబే హర్షిత్ గోయల్


**న్యూఢిల్లీ :** అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యుపిఎస్‌సి నిర్వహించిన సివిల్స్ 2024 తుది ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఫలితాల్లో శక్తి దూబే టాపర్‌గా నిలిచారు. హర్షిత్ గోయల్ రెండవ ర్యాంకు, డోంగ్రీ అర్చిత్ పరాగ్‌లు మూడవ ర్యాంకు సాధించారు. ఆ తరువాత షా మార్గి చిరాగ్ –4, ఆకాశ్ గార్గ్ –5, కోమల్ పునియా –6, ఆయుషీ బన్సల్ –7, తరువాయి 6లో

## మధ్యాహ్నం బయటకు రావొద్దు

- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పెరుగుతున్న ఎండల తీవ్రత
- 4 రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం

ప్రజాపక్షం/హైదరాబాద్


తెలంగాణలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మొన్నటి వరకు వర్షాలతో కాస్త తెరిపినిచ్చినా, ఉదయం నుంచి సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఉత్తర తెలంగాణలో ఈ నాలుగు రోజుల పాటు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గరిష్ఠ ఉష్ణోగ్రత 45 డిగ్రీల వరకు నమోదవుతాయని వెల్లడించింది. ఉత్తర తెలంగాణలో పలు జిల్లాలకు రెడ్ ఆరెంజ్, తరువాయి 6లో



## నటుడు మహేష్‌బాబుకు ఇడి నోటీసులు

- సురానా, సాయిసూర్య డెవలపర్స్ మనీ ల్యాండరింగ్ కేసులో తాకీదులు
- 28న విచారణకు హాజరుకావాలని ఆదేశం

ప్రజాపక్ష/హైదరాబాద్



సూపర్ స్టార్ మహేష్ బాబు కు డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. ఈ నెల 28న ఉదయం 10.30కి విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. బ్యాంక్‌ల నుంచి వందల కోట్లు రుణాలు తీసుకుని మోసగించిన సురానా, సాయిసూర్య డెవలపర్స్ మనీ ల్యాండరింగ్ కేసులో మహేష్‌బాబుకు తరువాయి 6లో



ఢిల్లీలోని అజయ్‌భవన్‌లో లెనిన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు




యాదాద్రి జిల్లా మోత్కూర్‌లో సిపిఐ కార్యాలయం కట్కూరి రామచంద్రారెడ్డి భవన్‌లో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తదితరులు



హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో లెనిన్‌చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్సీ సత్యం తదితరులు.

ప్రజాపక్షం
బుధవారం, ఏప్రిల్ 23

# మహమ్మారి వ్యాధులపై ఒప్పందం

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) నుండి అమెరికా ఉపసంహరణను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జనవరి20న, పదవీ ప్రమాణ స్వీకారం వెనువెంటనే ప్రకటించి ప్రపంచాన్ని దిగ్భ్రమకు గురిచేశారు. దాంతో అనేక అంతర్జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నిలిచిపోయా యి. అయినా పెండమిక్ (ఒక దేశాన్ని లేక ప్రపంచాన్ని ఆవహించే కోవిడ్ 19 లాంటి మహమ్మారి అంటు వ్యాధులు) పై అంతర్జాతీయ ఒప్పందం ముసాయిదాను ప్రపంచదేశాలు 2025 ఏప్రిల్ 16న ఆమోదించటం నూతన చరిత్రను సృష్టించింది.

భవిష్యత్‌లో మహమ్మారి వ్యాధులు సంభవించినపుడు వాటిని ఎదుర్కొనేందుకు ప్రపంచాన్ని సిద్ధం చేయటం ఎలా, ప్రతిస్పందించటాన్ని మెరుగుపరచటం ఎలాగో ఈ ప్రపంచ ముసాయిదా ఉద్దేశించింది. ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ 19 మహమ్మారి తదుపరి 2021 డిసెంబర్‌లో ప్రారంభమైన చర్చలు మూడేళ్లకుపైగా సంప్రదింపులతో ముసాయిదా ఒప్పందాన్ని సిద్ధం చేశారు. దీన్ని పరిశీలన, ఆమోదముద్ర నిమిత్తం మేలో డబ్ల్యుహెచ్ఒ కేంద్ర కార్యాలయమున్న జెనీవాలో జరిగే 78వ ప్రపంచ హెల్త్ అసెంబ్లీకి సమర్పిస్తారు. ఈ అసెంబ్లీ ప్రపంచ ఆరోగ్యంపై ఐక్యరాజ్యసమితి అత్యున్నత వేదిక. ముసాయిదా ఆమోదం తర్వాత దాన్ని విడివిడిగా దేశాల ధృవీకరణకోసం పంపుతారు. ట్రంప్ ప్రకటన దరిమిలా ఈ ముసాయిదాపై తుది చర్చల్లో అమెరికా పాల్గొనకపోవటం దురదృష్టకరం. కాబట్టి ఈ ముసాయిదా దానికి శిరోధార్యం కాదు. కోవిడ్ వ్యాప్తి చెందిననాడు అది సాధారణ వ్యాధి అంటూ నిరోధక చర్యలు తీసుకోని ట్రంప్ తొలి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అమెరి కా లక్షల్లో అత్యధిక మరణాలను చవిచూసింది. కరోనా మహమ్మారి భయంకరంగా వ్యాపిస్తున్న తరుణంలో డబ్ల్యుహెచ్ఒ సభ్య దేశాలు చట్టరీత్యా శిరోధార్యమైన అంతర్జాతీయ ఒప్పందం అత్యావసరాన్ని అంగీకరించారు. 2021 డిసెంబర్‌లో ప్రారంభమైన చర్చలు ఫలప్రదమై ముసాయిదా ఒప్పందాన్ని ఏకగ్రీవంగా ఆమోదించటం హర్షించదగిన పరిణామం. ప్రపంచదేశాలు చరిత్ర సృష్టించాయని డబ్ల్యుహెచ్ఒ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనం ఘెబ్రియేసస్ వ్యాఖ్యానించారు. బహుళపక్ష సహకారం సజీవంగా ఉందని, విభజించబడివున్న మన ప్రపంచంలో ఉమ్మడి ప్రమాదాలెదురైనపుడు ఉమ్మడి ప్రయోజనం నిమిత్తం కలిసి పనిచేయటానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రపంచ దేశాలు చాటి చెప్పాయని ఆయన అన్నారు.

భవిష్యత్‌లో ప్రపంచానికి ఆరోగ్య ముప్పులు తలెత్తినపుడు అంతర్జాతీయ సహకారాన్ని పటిష్ఠం చేయటం, సమానంగా బాధ్యతలు పంచుకోవటం వంటి పరిధులను ముసాయిదా నిర్దేశించింది. మహమ్మారి నిరోధానికి "ఒక ఆరోగ్యం" దృక్పథాన్ని వక్కాణించింది. అయితే ప్రజారోగ్యంపై నిర్ణయాల్లో జాతీయ సార్వభౌమత్వాన్ని వక్కాణించింది. లాక్‌డౌన్‌లు, టీకాల కార్యక్రమం, సరిహద్దుల మూసివేత వంటి ఆరోగ్య చర్యలను విధించే అధికారం డబ్ల్యుహెచ్ఒకు ఉండదని ముసాయిదా స్పష్టంగా పేర్కొన్నది.

ఈ ప్రపంచ ముసాయిదా ఒప్పందం ప్రాముఖ్యత కోవిడ్–19 అనంతరం నేర్చుకున్న పాఠాల్లో ఉంది. అప్పుడు గందరగోళాన్ని, నిందారోపణలను, సహకారం, సమన్వయం లేమిని వైద్యపరీక్షలు, చికిత్సలు, టీకాలు లేకపోవటాన్ని చూశాం. కరోనా వైరస్ ప్రపంచ వ్యాప్తంగా 70 లక్షల మానవ ప్రాణాలు బలితీసుకుంది. ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేసింది. ప్రపంచవ్యాప్తంగా వైద్యసేవలు ఎందుకూ కొరగాలేదు. అయినా ప్రపంచ దేశాల ప్రయత్నాలవల్ల 2023 ఏప్రిల్ నాటికి ప్రపంచమంతటా 13.3 బిలియన్ డోస్‌ల టీకాలు వేయబడ్డాయి. ఈ నేపథ్యంలో, తాజా ఒప్పందానికి దీర్ఘకాల ప్రాముఖ్యత ఉంది. టెడ్రోస్ అన్నట్లు ఇది భవిష్యత్ తరాలకు ఎంతో కీలకమైంది. రానున్న వరల్డ్ హెల్త్ అసెంబ్లీ (మే 19–29) థీమ్ "ఆరోగ్యం కోసం ఒక్కటే ప్రపంచం". ట్రంప్ కూడా ఆ ప్రపంచంలో భాగమైతే అమెరికన్‌లకూ రక్షణ లభిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, వాతావరణ ఒప్పందం వంటి అంతర్జాతీయ మానవాళికోసం ఉద్దేశించిన ఒప్పందాలనుంచి వైదొలిగే ట్రంప్ ఏకపక్ష ధోరణి విపరీత లక్షణం. ప్రపంచదేశాలు అంటువ్యాధుల పాలైతే, వాతావరణ వైపరీత్యాలకు గురైతే అమెరికా సురక్షితంగా ఉండగలదా? ఉండలేదని ఇప్పటికే రుజువైంది.

# మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

ఎస్.బాల్‌రాజ్
ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
8074246685

కేంద్ర కార్మిక సంఘాలు అన్ని వర్గాల శ్రామిక ప్రజలకు నాయకత్వం వహించే స్వతంత్ర సెక్టార్ జాతీయ సమాఖ్యలు/సంఘాల ఉమ్మడి వేదిక పిలుపు మేరకు మార్చి 18న జరిగిన జాతీయ సదస్సు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా దేశంలోని కార్మికులు అన్ని వర్గాల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఆందోళనకరమైన పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేసింది.

కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం అత్యధిక శాతం శ్రామిక ప్రజల జీవితాలు వారి జీవనోపాధిపై దాడి చేస్తుంది. కార్పొరేట్ బానిస విధానం అమలు చేయడానికి దారుణంగా ప్రయత్నిస్తూ పేదరికం, ఆకలి, పోషకాహార లోపం, నిరుద్యోగం, ఆకాశాన్ని అంటుతున్న ధరలను పెంచి, కార్పొరేట్ మరియు పెద్ద వ్యాపార సంస్థలు అన్ని కాలాలలోనూ లాభాలను పొందేలా తోడ్పడుతున్నది.

2017–2018 సంవత్సరం, 2023–2024లో అధికారిక లెక్కల ప్రకారం కార్మికుల వేతనాలు తగ్గాయని నివేదిక వెల్లడిస్తున్నది. దేశంలో ఒక ప్రక్క నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుంటే ఉపాధి పెరుగుదల 1.5 శాతం మాత్రమే అంటే దేశంలో నిరుద్యో గ భూతం ఎంత దారుణంగా కరాళనృత్యం చేస్తుందో ఊహించుకోవచ్చు. పురుష కార్మికులు రోజుకు రూ.203 నుండి రూ.242 వరకే సంపాదిస్తున్నారు. అదే విధంగా మహిళలు రూ.128 నుండి రూ. 159 వరకు సంపాదిస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. మరోప్రక్క కార్పొరేట్ రంగం లాభాలు 22.3 శాతం పెరిగాయని అదే ఆర్థిక నివేదిక ప్రతిబింబిస్తుంటే ప్రభుత్వం మోసపు మాటలతో దేశం వెలిగిపోతుందని, అచ్చేదిన్ ఆయేగా అని చెపుతుంటే, కార్మికులు, పేదలు సచ్చేదినం వస్తుందని వాపోతున్నారు.



దేశంలో అసమానతలు పెరుగుతున్నాయి. 5 శాతం జనాభా కల్గిన కార్పొరేట్, పెట్టుబడిదారులు, బడా వ్యాపారస్తుల సంపద 70 శాతం పెరుగగా, మరోప్రక్క పేద, మధ్యతరగతి కార్మికవర్గం నుండి వచ్చిన 50 శాతం మందికి, సంపదలో కేవలం 3 శాతం మాత్రమే దక్కుతున్నది. ప్రస్తుత పాలనలో పదేళ్లలో పేదరికం 17 శాతం పెరిగింది. ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నిర్వహించిన సర్వేలలో అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం 2018లో 90 శాతం కుటుంబాలు కనీస ప్రమాణాల కంటే కడు పేదలుగా జీవిస్తున్నాయి.

ప్రభుత్వం కార్మిక కోడ్‌లను అమలు చేయడంలో తీవ్రంగా చురుగ్గా వ్యవహరిస్తూ శ్రామిక ప్రజలపై బానిసత్వ పరిస్థితులను పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈ కోడ్‌లు వారి పని ప్రదేశాలలో కార్మికుల హక్కులను హరిస్తున్నారు. కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యలు పని గంటలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత, పని పరిస్థితులకు సంబంధించిన కార్మికుల అన్ని ప్రాథమిక హక్కులకు తీవ్రమైన సవాలుగా పరిగణిస్తున్నాయి. యూనియన్, గుర్తింపు, సామూహిక బేరసారాలు, ఆందోళనలు/పోరాటాలు మరియు సమ్మె హక్కులతో సహా నిరసన చేసే ఏ విధమైన సామాజిక అభిప్రాయ వ్యక్తీకరణలకు సంబంధించిన అన్ని హక్కులను లాక్కోవాలని కేంద్రం చూస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకిస్తూ ఆందోళనలు, పోరాటాలు, ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు, సమ్మెలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గత 10 సంవత్సరాల కాలంలో కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని, కార్మికుల ప్రయోజనాలను, చట్టాలను కాపాడాలని 27సార్లు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలు చేసాయి. మే 20, 2025న 28వసారి దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెకు 50కోట్ల మంది కార్మికులు సమ్మెలో పాల్గొనబోతున్నారంటే కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతుంది.

కార్మికులు డిమాండ్లను సాధించుకోవటానికి, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను అమలు చేయటం నిలిపివేయాలని జాతీయ స్థాయిలో ఐక్య పోరాటాలు, ఉద్యమాలు, సమ్మెలు, నిరసనలు చేస్తూ దేశ వ్యాపితంగా ఐక్య పోరాటాలను నిర్మించాలని జాతీయ సదస్సు పిలుపునిచ్చింది. మానవీయ పని జీవితం, నాణ్యమైన ఉపాధి హక్కు కోసం కార్మిక కోడ్‌లను ఓడించి, రద్దు చేయడానికి జరుగు ప్రతిఘటన కార్మికవర్గం ఐక్యపోరాటంలో ఒక భాగం కాగా కేంద్ర ప్రభుత్వం అణచివేయచూస్తుంది.

మతం, కులం, వర్గం, జాతి, భాషా మరియు సాంస్కృతిక వైవిధ్యాలతో సంబంధం లేకుండా, శ్రామిక ప్రజలందరినీ ఐక్యంగా, వారి న్యాయమైన, చట్టబద్ధమైన హక్కులు, మరియు డిమాండ్ల కోసం రాబోయే పోరాటంలో ఐక్యం చేయటం శ్రామిక ప్రజల ఉమ్మడి ఉద్యమానికి అత్యంత కీలకమైన పని.

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలతో సహా వివిధ చట్టాలను ఉల్లంఘించడానికి కార్పొరేట్‌లకు లైసెన్స్ ఇచ్చింది. బాయిలర్ చట్టం, అటవీ చట్టం, టీ చట్టం మొదలైన 41 చట్టాల కింద ప్రభుత్వం ఇప్పటికే కార్పొరేట్/పెద్ద వ్యాపార వర్గాల 180 నేరాలను నేరరహితం చేసింది. ఆ చట్టాలను ఉల్లంఘించినందుకు జైలు శిక్ష విధించే అన్ని నిబంధనలను ఉపసంహరించుకుంది మరియు కొన్ని జరిమానాలు చెల్లించడం ద్వారా స్కాట్‌ఫ్రీగా బయటపడింది, కేంద్ర బడ్జెట్‌లో మరో 100 నేరాలను నేరరహితం చేయాలనే నిర్ణయాన్ని కేంద్రం ప్రకటించింది. అదే విధంగా కార్పొరేట్ యజమానులు చేసే నేరాలను మోసాలను నేరరహితం చేయడంలో అనేక కార్మిక చట్టాల క్రింద బాధ్యతలను ఉల్లంఘించడం/నెరవేర్చకపోవటాన్ని బలపరుస్తున్నది.

జాతీయ ప్రయోజనాల దృష్ట్యా భారతీయ రైల్వేలు, రోడ్డు రవాణా, బొగ్గు గనులు మరియు ఇతర బొగ్గుయేతర గనులు, పోర్ట్ మరియు డాక్, రక్షణ, విద్యుత్, ఉక్కు, పెట్రోలియం, పోస్టల్, టెలికాం, బ్యాంకులు మరియు భీమా రంగం మొదలైన వాటి ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. చీమీ పథకాన్ని రద్దు చేయాలని, రక్షణ ఆర్డినెన్స్ కర్మాగారాలు జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనవి మరియు ప్రభుత్వ రంగంలో ఉండాలి మరియు కార్పొరేటీకరణను వెనక్కి తీసుకోవాలి. పాలసీ మరియు ఏజెన్సీ పోర్టబిలిటీని రద్దు చేయడంతో పాటు భీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడిని నిలిపివేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

75 లక్షల మంది బీడీ కార్మికులు, బహుముఖ సంక్షేమ పథకాన్ని ప్రభుత్వ నిధులతో పునరుద్ధరించాలని 57.5 మిలియన్లకు పైగా నిర్మాణాలు మరియు ఇతర భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రతా ప్రయోజనాలను గణనీయంగా మెరుగుపరచాలని, 30 కోట్లతో పాటు ఇశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న అసంఘటిత రంగ కార్మికులను అవసరమైన బడ్జెట్ నిధుల ద్వారా సామాజిక భద్రత కింద కవర్ చేయాలని, గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికులను కార్మికులుగా గుర్తించాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అదే విధంగా వలస కార్మికులపై జాతీయ విధానాన్ని అత్యవసరంగా పునరుద్ధరించి, అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979ని పునఃసమీక్షించాలని, బలోపేతం చేయాలని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి.

అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులంతా కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్స్. లక్షలాది మంది శ్రమ దోపిడికి గురవుతూ అతి తక్కువ వేతనాలతో ఎక్కువ గంటలు పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా ప్రయత్నిస్తుంటే, ఆయా రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు భోజనం, ఆశా కిరణ్ మొదలైన పథకాల కార్మికులను ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సును అమలు చేయాలని, వారి న్యాయమైన అన్ని చట్టాలను అమలు చేస్తూ గ్రాట్యుటీని వెంటనే నిర్ధారించాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అదే విధంగా ఈ స్కీం వర్కర్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తగినంత బడ్జెట్ కేటాయింపు చేసి గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు కనీస వేతనం రూ.600లు చెల్లిస్తూ 200 రోజులకు పనిదినం కల్పించాలని డిమాండ్ చేస్తుంది.

జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం 2025 మే 20న భారీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహించాలి. దీనికి ప్రజలను, దేశాన్ని రక్షించడానికి, కేంద్ర ప్రభుత్వ తిరోగమన కార్మిక నియమావళిని ఓడించడానికి ప్రతిఘటన పోరాటాన్ని కొనసాగించాలని, దృఢసంకల్పంపై దృష్టి సారించి వరుస సన్నాహక సమావేశాలు, ప్రచారం/ ఆందోళనలు/ సమీకరణలు జరగాలని జాతీయ సమితి పిలుపునిచ్చింది.

కార్మిక కోడ్‌లను రద్దు చేయాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తూ, వినాశకరమైన నయా ఉదారవాద విధానాల యొక్క మొత్తం ప్రక్రియను ఆపేందుకు ప్రత్యామ్నాయ శక్తిగా 17చార్టరాఫ్ డిమాండ్స్‌ను అమలు చేసేందుకు యావత్తు దేశ కార్మికవర్గం సంఘటిత, అసంఘటిత కార్మికులు 20 మే 2025న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి.

మే 20 వరకు రాష్ట్ర/జిల్లా/మరియు రంగాలవారీ సమావేశాలను నిర్వహించండి.

కార్మిక కోడ్‌ల అమలు ప్రకటించిన మరుసటి రోజు, నిరసన మరియు ధిక్కరణగా నిరసన చర్యలను నిర్వహించండి.

మే 20, 2025న భారీ సమీకరణ, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ముందుకు సాగుదాం.

# భారతదేశంలో అకడెమిక్ లైబ్రరీలు:లక్ష్యాలు, సమస్యలు

భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉన్న అకడెమిక్ లైబ్రరీలు (విద్యాసంస్థల గ్రంథాలయాలు) విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల గుణాత్మక బోధన, అధ్యయన అవసరాలను తీర్చేలా ఉండాలన్నది ఆరంభ దశలో పెట్టుకున్న ముఖ్యమైన లక్ష్యం. జ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తేవడం, పరిశోధనకు మద్దతు ఇచ్చే వేదికగా ఉండడం, మేధస్సును పెంపొందించే వనరులుగా మారడం అనే ఆలోచనలపై, లక్ష్యాలపై ఈ గ్రంథాలయాల బాట మొదలైంది. కానీ, చాలావరకు ఈ ఆశయాలు, లక్ష్యా లు కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. ఆచరణలో పై లక్ష్యాలకు, ఆదర్శాలకు దూరంగా ఉండటం దురదృష్టకరం.

నేటి పరిస్థితుల్లో భారతదేశంలో అకడెమిక్ లైబ్రరీలు అనేక విభాగాల్లో తీవ్ర నిర్లక్ష్యాలకు వదిలిపెట్టబడ్డాయి. దేశంలోని ఐఐటీలు, ఐఐఎంలు వంటి ప్రీమియం సంస్థల లైబ్రరీలు మినహా, మిగతా రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న కళాశాలల వనరులను ప్రైవాటితో పోలిస్తే, వాటి మధ్య తేడా చూస్తే, ఈ వ్యవస్థ ఏ స్థాయిలో విఫలమైందో స్పష్టంగా తెలుస్తుంది.



లైబ్రరీల ముఖ్యమైన లక్ష్యాలు, ఆశయాలు, అభిప్రాయాలు – గుణాత్మకమైన జ్ఞానాన్ని అందరికీ సమానంగా పంచాలనే దృష్టికోణాన్ని కలిగి ఉండటం. అవి పరిపూర్ణం గా సాకారమవ్వాల్సిన అవసరం ఉంది. గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాల నిల్వ ఉంచే స్టోర్ రూమ్ భావన మారాలి.గ్రంథాలయం అంటే అది విజ్ఞాన గని. అది పరిశోధనకు అవసరమైన అంతర్జాతీయ జర్నల్స్, డేటాబేస్‌లు, ఇన్స్టిట్యూషనల్ రిపోజిటరీలు వంటి ఆధునిక వనరులను అందించగలగాలి. కానీ వాస్తవ పరిస్థితిలో కేవలం కొన్ని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలే జర్నల్ స్టోరేజ్ (JSTOR), స్ప్రింజర్ పబ్లిషింగ్ కంపెనీ (Springer), ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఈఈఈ) ( IEEE ) వంటివి డిజిటల్ వనరులకు సభ్యత్వం కలిగి ఉండగా, వేలాది కళాశాలలు ఇప్పటికీ పాత పుస్తకాలపైనే ఆధారపడుతున్నాయి.

అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏ.ఐ.యూ.)(AIU) నిర్వహించిన ఒక సర్వే ప్రకారం, దేశవ్యాప్తంగా ఉన్న కళాశాలలలో 60 శాతం పైగా ఇప్పటికీ పూర్తిస్థాయి డిజిటల్ లైబ్రరీలు కలిగి లేవు. అన్ని రాష్ట్రాల మీదుగా 2023లో విడుదలైన (ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్) (ఎ.ఐ.ఎస్.హెచ్.ఈ.) (AISHE) నివేదిక ప్రకారం, 70 శాతం అకడెమిక్ లైబ్రరీలు గత ఐదేళ్లుగా తమ పుస్తకాల కలెక్షన్‌ను నవీకరించలేదు. పుస్తకాల కొనుగోలు కోసం కేటాయించే బడ్జెట్‌లు క్రమంగా తగ్గిపోవడం వల్ల, పాత సమాచారం మీదే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల అధ్యాపన, పరిశోధన నాణ్యతకే గండిపడుతోంది. కొన్ని సంస్థలు డిజిటలైజేషన్ మొదలుపెట్టినా, సరిగ్గా పనిచేసే ఇంటర్నెట్ లేకపోవడం, సిబ్బందిలో సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, సరైన లైబ్రరీ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ లేకపోవడం వల్ల ఈ వనరుల ఉపయోగం చాలా, చాలా పరిమితమవుతోంది.

సాంకేతిక నవీకరణ ఎక్కడైనా జరుగుతోందంటే అది కేవలం అగ్రశ్రేణి విద్యాసంస్థలకే పరిమితం. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్వర్క్ (INFLIBNET), నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్.డి.ఎల్.ఐ.) (NDLI) వంటి జాతీయ వనరుల ప్రయత్నాలు ఉన్నా, గ్రామీణ, తిరోగమన కళాశాలల వరకు ఇవి చేరలేదు. 2023, జనవరి 25 నాటికి భారతదేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి) ఇచ్చిన నివేదిక ప్రకారం మన దేశం లో మొత్తం విశ్వవిద్యాలయాలు 1074 ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు 460, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు 128, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు 56, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు 430 ఉన్నాయి. వీటిల్లో రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో కేవలం 20 శాతానికి మాత్రమే పూర్తి స్థాయి ఆటోమేషన్ ఉంది. లైబ్రరీలు ఇంకా పూర్తిగా డిజిటలైజ్ కాలేదు. ఇంకా క్యాటలాగ్ కార్డుల ఆధారంగా పనిచేస్తున్నాయి. సిబ్బంది సమస్య కూడా తీవ్రమైనది. అనుభవజ్ఞులైన లైబ్రేరియన్ల కొరత తీవ్రంగా ఉంది. కొన్ని కళాశాలల్లో లైబ్రరీ పోస్టులు చాలా సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి లేదా అసంబంధమైన విభాగాల వారిని తాత్కాలి కంగా నియమించటం జరుగుతోంది. 2022లో ఐదు రాష్ట్రాల్లో 300 కళాశాలలపై నిర్వహించిన ఆడిట్‌లో, 40 శాతం లైబ్రరీలను లైబ్రరీ సైన్స్ చదవని వారు నిర్వహిస్తున్నట్టు వెల్లడైంది. వారికి డిజిటల్ వనరులను నిర్వహించగల సాంకేతిక పరిజ్ఞానం లేదంటే, విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకునే అవగాహన లేదు. ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్విరామంగా ఉండాలి కానీ చాలాచోట్ల అవి లేవు. అంతేకాకుండా, లైబ్రేరియన్లను విద్యావేత్తలుగా కాకుండా కేవలం పుస్తక నిక్షేపాధికారులుగా చూస్తున్న తీరూ ఈ వృత్తిని నిరుత్సాహపరిచే మరో కారణం అయింది.

వినియోగదారులకు అందించాల్సిన సేవలు కూడా తక్కువ స్థాయిలో ఉన్నాయి. మద్దతు టీమ్‌లు, ఇంటర్ లైబ్రరీ లోన్ సేవలు, పరిశోధన వర్క్‌షాప్‌లు వంటి సేవలు చాలాచోట్ల లేవు. పుస్తకాల గురించి లేదా డిజిటల్ వనరుల గురించి విద్యార్థులకు సరైన అవగాహన కల్పించే కార్యక్రమాలు చేయడం లేదు. చాలా కళాశాలల్లో తరగతుల నిర్వహణకే పూర్తి సమయం కేటాయిస్తున్నారు. లైబ్రరీలలో విద్యార్థులు చదువుకునే సమయాన్ని కేటాయించటం లేదు. ఐఐటిలు, ఐఐఎంలు వంటి సంస్థలు 24 గంటల లైబ్రరీలు నడుపుతూ, రీసెర్చ్ హెల్ప్‌డెస్క్‌లు, ఆధునిక సేవలతో విద్యార్థుల అవసరాలను తీర్చగలుగుతున్నాయి. కానీ సామాన్య కళాశాలలు అందుకు భిన్నం గా, విద్యార్థులకు, పరిశోధకులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేక పోతున్నాయి. ఇంకొక పెద్ద సమస్య – భాషా సమస్య. దేశంలో అధిక శాతం మంది విద్యార్థులు స్థానిక భాషల్లో చదువుకున్నవారే అయినా, లైబ్రరీ వనరులు, ముఖ్యంగా డిజిటల్ వనరులు, చాలావరకు ఆంగ్లంలో మాత్రమే ఉంటున్నాయి. ఈ భాషా అంతరాయం వేలాది మంది విద్యార్థులను అధ్యయన, పరిశోధనా రంగాల నుంచి అడ్డుకుంటుంది. ప్రాంతీయ భాషల్లో స్కాలర్‌షిప్ పెరగాలంటే, అనువాద కార్యక్రమాలు, కొత్త భాషా వనరులు అత్యవసరం.

లైబ్రరీ భవనాల స్థితిగతులు చూస్తే, చాలా ప్రభుత్వ కళాశాలల గ్రంథాలయాలు పాతబడ్డ భవనాల్లో, సరైన కుర్చీలు, వెలుతురు లేకుండా, మౌలిక సౌకర్యాల్లేకుండా పనిచేస్తున్నాయి. భద్రతా వ్యవస్థలు లేకుండా, పుస్తకాల దొంగతనం లాంటి సమస్యలతో విలువైన పుస్తకాలను తాళాలతో మూసేస్తున్నారు. ఇది లైబ్రరీ ఆవశ్యకతను తుడిచిపెట్టడమే అవుతుంది. ఇంతకన్నా క్లిష్టంగా చెప్పాల్సిందేనంటే – భారత అకడెమిక్ లైబ్రరీలు ఒక విషాదాత్మక విరుద్ధ భావాల తో చిక్కుకున్నాయి. ఒకవైపు అవి జ్ఞాన ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా ఉండాలనుకుంటున్నారు, కానీ మరో వైపు బడ్జెట్, సిబ్బంది, సౌకర్యాల్లో తీవ్రంగా విఫలమవుతున్నాయి. దీని ప్రభావం దేశం మొత్తం విద్యా నాణ్యతపైనే పడుతోంది. పరిశోధనా అవుట్‌పుట్ తగ్గుతోంది. గ్లోబల్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో మన స్థానం తగ్గుతోంది. ప్రపంచం లో మూడవ అతి పెద్ద హయ్యర్ ఎడ్యుకేషన్ వ్యవస్థ ఉన్న దేశంగా మన స్థానం ఉండి కూడా మేధో సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం.

ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనాలంటే సమగ్ర చర్యలు అవసరం. ముందుగా, అకడెమిక్ లైబ్రరీల ఆధునీకరణ కు ప్రత్యేక జాతీయ విధానం రూపొందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించాలి. లైబ్రేరియన్లకు నిరంతర శిక్షణ ఇవ్వాలి. ప్రతి కళాశాల, విశ్వవిద్యాల యం నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్.డీ.ఎల్.ఐ.)(NDLI,) షోధగంగా, ఈ షోధ సింధు వంటి జాతీయ వనరులకు లింక్ చేయాలి. అవసరమైన సాఫ్ట్‌వేర్, హార్డ్వేర్, ఇంటర్నెట్ సదుపాయాలు కల్పించాలి. విద్యార్థులు, అధ్యాపకులు లైబ్రరీ వనరుల గురించి తెలుసుకునేలా పాఠ్య పథకంలో భాగంగా లైబ్రరీ లిటరసీ ని ప్రవేశపెట్టాలి. ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ను అభివృద్ధి చేయడం అత్యవసరం – ఇదే అంతరాలు లేని సమానత్వానికి మార్గం. భారత అకడెమిక్ లైబ్రరీలు కేవలం సహాయక వ్యవస్థలు కాదు – అవి జ్ఞానానికి, పరిశోధనకు ప్రాణాధారాలు. ఇవి నిర్వీర్యమవుతున్నాయంటే, విద్యలో మధ్యస్థతను (వెనుకబాటుతనాన్ని) అంగీకరించడమే. లైబ్రరీలలో పెట్టుబడి పెట్టడం అంటే అది విద్యను ఒక హక్కుగా చూడటానికి చేసిన మౌలిక ప్రయత్నంగా భావించాలి. లైబ్రరీలను నిర్లక్ష్యం చేస్తే, దేశం తన విద్యా సార్వభౌమత్వాన్ని కోల్పోతుంది. ప్రపంచమంతా ఆవిష్కరణల కోసం పోటీలో ఉన్నప్పుడు, మనం పోటీకి సిద్ధంగా ఉండాలంటే – లైబ్రరీలు వెలుగు చూడాలి. అదే దేశానికి చెలామణీ అయ్యే నిజమైన భవిష్యత్ పెట్టుబడి.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

ఎస్.తిర్మల్
9441864514

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేటు విద్యా సంస్థలు చట్టంలోని సెక్షన్ 12 (1)(సి)ప్రకారం అడ్మిషన్‌లలో యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు 25శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అక్షింతలు వేసింది. అంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించింది? 2020లో కొందరు సామాజిక కార్యకర్తలు ప్రైవేటు విద్యా సంస్థలు విద్యాహక్కు చట్టం ఉల్లంఘన విషయమై దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణా హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకిస్తూ విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం సీట్లు పేద విద్యార్థులకు ఇవ్వాలని తీర్పునిచ్చింది. తీర్పు ప్రతులు అందుకొన్న తెలంగాణా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి 2024 అక్టోబర్ 10న ప్రైవేటు విద్యా సంస్థలకు నోటీసు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. దీనితో మరోసారి ఈచట్టం అమలు విషయం పై న్యాయ స్థానం ప్రభుత్వం తీసుకున్న చర్యలు గురించి ప్రశ్నించాల్సి వచ్చింది. పరోక్షంగా మందలించాల్సి వచ్చింది. వాస్తవంగా విద్యాహక్కు చట్టం 2009చట్టం,2010 ఏప్రియల్ నుండి అమలులోకి వచ్చింది.దీనితో సిలబస్, బోధనా విధానం, మూల్యాంకనం ప్రక్రియ, పాఠశాల నిబంధనలు అన్నింటా గుణాత్మక మార్పులే వచ్చాయి.అప్పటినుంచి 15ఏళ్ళుగా ప్రైవేటు విద్యా సంస్థలు చట్టంలోని బలహీన వర్గాల రిజర్వేషన్ల అంశాన్ని అసలు పట్టించుకోలేదు.అంతేకాదు ఆర్టీఇ సెక్షన్ 18 ప్రకారం విద్యార్థుల వద్ద క్యాపిటేషన్ ఫీజు వసూలు చేయరాదని చట్టం నిర్దేశించినప్పటికీ, ఈ రెండు అంశాలు ప్రైవేటు విద్యా సంస్థలుఅమలు జరపడం లేదు. చట్టం అమలు జరపాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా కేవలం నోటీసులిచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు తప్ప, నిబంధనలు అమలు జరపాలని వత్తిడి కూడా చేయడంలేదు?అంటే చట్టం అమలు ఉద్దేశ్యపూర్వకంగానే నిరాకరిస్తున్నారని అర్థం అవుతుంది. ఇక ప్రభుత్వ విద్యా సంస్థలలో నైతే బోధనా పద్ధతులు, మూల్యాంకనం విధానం అమలు జరపడంలో కొంత స్పష్టత లోపించింది. ఇక పదవతరగతి మూల్యాంకనం విషయంలో కూడా చట్టం నిర్దేశించిన విధానంలో కాకుండా 100మార్కులకు జరిపి ప్రైవేటు విద్యాసంస్థల కోరిక నెరవేర్చాలని తెలంగాణా విద్యాశాఖ అధికారులు ఈ ఏడాది చేసిన ప్రయత్నం కొన్ని సాంకేతిక కారణాలు వలన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. విద్యాహక్కు చట్టం ప్రకారం వయస్సు ఆధారిత సామర్థ్యాలు విద్యార్థులకు అందించడం,విద్యలో వెనుక బడ్డ వారికి ప్రత్యేక బోధన, మానెటరింగ్ విధానం చట్టం కు అనుగుణంగా ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతూ వచ్చాయి. అందులో భాగమే చట్టం వచ్చాక 'అసర్' నివేదికలు విద్యార్థులు నేర్చుకునే సామర్థ్యాలలో వెనుక బడినట్లు నివేదికలు ఇస్తున్నాయి. తెలంగాణా రాష్ట్రం లో కూడా టెట్ లాంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కానీ! ఉపాధ్యాయ విద్యలో, ఉపాధ్యాయ శిక్షణలో చట్టం కనుగుణమైన మార్పులు చేర్పులు పై ప్రభుత్వాలు గానీ, అధికారులు గానీ దృష్టి పెట్టిన దాఖలాలు లేవు.ఇక విద్యాహక్కు చట్టం ప్రకారం 2+3+3+4 ప్యాటర్న్ ప్రకారం ఇంటర్ విద్యను పాఠశాలలో ప్రవేశ పెట్టాలి.అఊసే లేదు. విద్యాహక్కు చట్టం వచ్చి 15ఏళ్ళు పూర్తయిన చట్టం అర్థంకాకనా? అర్థం అయినా ఉద్దేశపూర్వకంగానో చట్టం నిర్వీర్యం చేసేదిశగానే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు ఉన్నాయి.

విద్యాహక్కుచట్టం ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో నూటికి నూరు పాళ్ళు అమలు జరపాలి.కానీ, విద్యాహక్కు చట్టం సెక్షన్ 35ప్రకారం బాలలను భౌతికంగా, మానసికంగా, సామాజిక పరమైన భేదాలతో హింసించడం నేరం! కానీ, ఇప్పటికీ పాఠశాలలో విద్యార్థినీల పై అక్కడక్కడ లైంగిక వేధింపులు, విద్యార్థులపై దాడుల వార్తలు నిత్యకృత్యం అయ్యాయి. ఇక ప్రైవేటు పాఠశాలలు, కార్పోరేట్ కళాశాలల్లో అయితే ఆత్మహత్యల స్థాయికి ఇవిఎదుగుతున్నాయి. కానీ,ఈ చట్టం ప్రకారంకనీసం ఒక్కరినీ శిక్షించిన దాఖలాలు లేవు?

ఇకపోతే విద్యాహక్కు చట్టం 2009 పేరు ఉచ్చరించడానికి కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇష్ట పడటం లేదు? విద్యాహక్కు చట్టం సెక్షన్ 13ప్రకారం 6– 14సంవత్సరాల వయస్సులో చదువుకునే విద్యార్థులకు నాన్ డిటెన్షన్‌విధానం అమలు జరపాలని, సెక్షన్ 6ప్రకారం విద్యార్థులు తమవయస్సు ఆధారిత తరగతిలో ఉండాలని చట్టం స్పష్టంగా నిర్దేశిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం 'అసర్' నివేదిక సాకుగా చూపి, గీతాబుక్కల్ కమిటీ ఇచ్చిన ఓ చిన్న వెసులుబాటు ను ఆసరాగా చేసుకొని 5,8తరగతులకు డిటెన్షన్‌విధానం అమలు జరపాలని విస్పష్టంగా ప్రకటించింది. అమలు జరిపే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వాలపై మోపింది. హర్యానా రాష్ట్రానికి చెందిన మాజీ విద్యాశాఖ మంత్రి, ఒకప్పటి సంఘ్ పరివార్ కార్యకర్త ఈ గీతాబుక్కల్. బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాగానే ఈమె చైర్మన్‌గాఓ విద్యాసంస్కరణలకు, ప్రమాణాలను పెంచడానికి గాను విద్యా కమిటీ వేసింది. కమిటీ చైర్మన్ గీతాబుక్కల్ కూడా తమ నివేదికలో డిటెన్షన్‌విధానం అమలు జరపాలని స్పష్టంగా చెప్పలేదు! ఆమె కూడా విద్యా హక్కు చట్టం అమలులో జరుగుతున్నలోపాలను వివరించే సందర్భంలో చివరి అంశంగా డిటేన్షన్‌విధానం తీసుకు రావడంపట్ల మూల సూత్రంకు భంగం వాటిల్ల కుండా, జాగ్రత్తగా ఆలోచించాలని చెప్పారు.కానీ, కేంద్రం ఈ విషయాన్నే అంటే ఆమె లోగర్భితంగా చెప్పిన సిఫార్సునే, తీసుకొని 5, 8తరగతులకు డిటెన్షన్ విధానం అమలుజరపాలని విస్పష్టంగా ప్రకటించింది.మన తెలుగు రాష్ట్రంలలో నైతే 1960ప్రాంతంలోనే డిటెన్షన్‌ఎత్తివేయబడింది.అప్పటిఉమ్మడితెలుగు రాష్ట్రం ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం ఈవిధానం నుఎత్తివేసింది. 2007లోనే మనం ఏడవతరగతి కామన్ పరీక్షను కూడా రద్దుచేసుకున్నాం. విద్యాహక్కుచట్టంప్రకారంవాస్తవంగా పదవతరగతికి కూడా వత్తిడి లేని విధానం లో నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రక్రియ అనుసరించాలసిఉన్నది. విద్యాహక్కు చట్టం ప్రకారం పరీక్షలు వత్తిడి లేకుండా విద్య బోధనలో అంతర్భాగం గా సరళీకరించాలసిఉంది. ఇలాచేయడంవలన పదవతరగతి బోర్డు పనివిధానం తగ్గుతుంది. పరీక్షలటెన్షన్, స్పాట్ వాల్యేషన్ లాంటి ఖర్చులు తగ్గుతాయి. పాఠశాలలో నిరంతర సమగ్ర మూల్యాంకనం ఆధారంగా బోర్డు ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ జారీ చేస్తే సరిపోతుంది. బిడ్డసచ్చినా పురిటి కంపు పోలేదన్న సామెత గా సాంప్రదాయ మూల్యాంకనం విధానం పట్టుకొని వ్రేలాడుతున్నారు?డిటెన్షన్ విధానం ఎత్తివేసిన తర్వాత నే పాఠశాల మానివేసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.ఆ అనుభవాలు మనరాష్ట్రంలో ఉన్నాయి.అయితే కేంద్ర ప్రభుత్వం 5, 8తరగతులకు తిరిగి డిటెన్షన్ విధానం ప్రవేశ పెడితే విద్యాహక్కు చట్టం సెక్షన్ 6నిర్దేశించిన వయస్సుఽ ఆధారిత తరగతి అనే నిభందనకు తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుంది!? అంతేకాదు! విద్యాహక్కు చట్టం నిర్వచించిన వయస్సు ఆధారిత సామర్థ్యాలు అందజేత, 6–14వయస్సు పిల్లలకు నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య అనబడే విద్యాహక్కుఽ చట్టం మూలసూత్రంకు మంగళం పాడినట్లే అవుతుంది. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయం కనుక గమనిస్తేవిద్యాహక్కు చట్టం ను క్రమంగా నిర్వీర్యం చేసే ఆలోచనలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం మరోవైపు నూతన విద్యా విధానం 2020 పాలసీ ప్రకారం తమ భావజాలం కనుగుణంగా చరిత్ర, పాఠ్యాంశాలు, సిలబస్ ను మార్చుకోవాలనే బలమైన ప్రయత్నంలోనే ఉంది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టం పట్ల అనుసరిస్తున్న విధానాలే విద్యాహక్కు చట్టం అమలులో ప్రమాదకర సంకేతాలు కనిపిస్తున్నాయి. కనుక,6–14 సంవత్సరాల విద్యార్థులకు ఫండమెంటల్ రైట్ గా సంక్రమించిన విద్యాహక్కు చట్టం ను,వందేళ్ళుగా విద్యాభిమానులు, ప్రజలు పోరాడి సాధించుకున్న విద్యాహక్కు చట్టంను, చాలా ఏళ్ళ తర్వాత ఏర్పరచుకున్న మనదైన విద్యావిధానంను, విద్యాహక్కు చట్టంస్ఫూర్తిని సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రజలపైన, ప్రజా ప్రభుత్వాల పైనేఉంది!?



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

### తమిళనాడు బిల్లుల తీర్పును పరిశీలిస్తాం

**న్యూఢిల్లీ :** తమిళనాడు దాఖలు చేసిన పిటిషన్‌పై బిల్లులకు ఆమోదం తెలిపేందుకు గడువును నిర్దేశిస్తూ ఇటీవల ఇచ్చిన తీర్పు, కేరళ ప్రభుత్వం తన పిటిషన్లలో లేవనెత్తిన అంశాలను కవర్ చేసిందా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తామని మంగళవారం సుప్రీంకోర్టు స్పష్టం తెలిపింది. కేరళ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తూ తీర్మానం చేసిన బిల్లులను గవర్నర్ జాప్యం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్.నరసింహ, జాయ్‌మాల్యా బగ్చి ద్విసభ్య ధర్మాసనం మే 6న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. కేంద్రం, గవర్నర్ కార్యాలయం తరపున హాజరైన అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహ్‌తాను ఉద్దేశించి ధర్మాసనం మాట్లాడుతూ 'మేం లేవనెత్తిన అంశాలు కవర్ అయ్యాయా లేదా అన్నది చూడటానికి మేం తమిళనాడు జడ్జిమెంట్‌ను పరిశీలించదలచుకున్నాం' అని చెప్పింది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాలను ఇటీవల జస్టిస్ జెబి.పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును పరిశీలిస్తామని జస్టిస్ పిఎస్.నర్సింహా నేతృత్వంలోని డివిజన్ బెంచ్ వెల్లడించింది.

## ఇడి ఆహ్వానం కోసం ఎదురుచూస్తున్నా

ప్రియాంక గాంధీ

హెరాల్డ్ ఆస్తులు సోనియా, రాహుల్‌గాంధీల పేర్లపైనే లేవు

వాటిని ఎవరికీ బదలాయించలేరు

బిజెపి ఆరోపణలు అబద్ధాల పుట్ట


ప్రధానికి సలహాదారులు తప్పుడు సలహాలిస్తున్నారని ఎద్దేవా



**న్యూఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆయన సలహాదారుల నుంచి తప్పుడు సలహాలు లభిస్తున్నట్లుందని, రాజకీయ కారణాల కోసమే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నట్లు ప్రజలు గుర్తించారని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, ఎంపి ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ (ఇడి) నుంచి తనకు ఆహ్వానం లభిస్తుందని ఎదురుచూస్తున్నానని, ఇప్పటి వరకు ఇడి పిలవకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా అనే ఎన్‌జిఒను ఏర్పాటు చేయడం ద్వారా నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులను కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బిజెపి చేస్తున్న ఆరోపణలను ఆమె తిరస్కరించారు. ఢిల్లీలో ప్రియాంక గాంధీ మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ఆ ఆస్తులను ఎవరూ అమ్మడం లేదా వారి వారసులకు లేదా వేరే ఎవరికైనా బదలాయించడం చేయలేరని వెల్లడించారు. పైగా ఆ ఆస్తులు వారి పేర్లపై లేనే లేవని స్పష్టం చేశారు. ''దీనిని కబ్జా అని ఎలా అనగలుగుతారు?' అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. బిజెపి ఆరోపణలు అబద్ధాల పుట్ట అని ఆమె మండిపడ్డారు. ''వన్ నేషన్, వన్ ఇండియా'' సమావేశానికి బిజెపి ఎంపి బాసూరి స్వరాజ్ ''నేషనల్ హెరాల్డ్‌కి లూట్'' అని ముద్రించిన బ్యాగ్‌ను వేసుకొని వెళ్ళడంపై ప్రియాంక గాంధీ స్పందిస్తూ బిజెపి ఎంపి తన బ్యాగ్‌లో లూటీ చేసిన మొత్తాన్ని పెట్టుకున్నారా? అని నిలదీశారు. 2008లో హర్యానా భూముల ఒప్పందానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఆమె భర్త రాబర్ట్ వాద్రాను ఇడి ప్రశ్నించడాన్ని ప్రస్తావిస్తూ, 17 ఏళ్ళ క్రితం తన తల్లి రూ.4 లక్షలు ఎందుకు ఇచ్చిందనే అప్రాధాన్య ప్రశ్నను అడిగేందుకే ఆయనను పదే పదే ఇడి పిలుస్తున్నదని అన్నారు. ఇడి కార్యాలయంలో తన కుటుంబసభ్యులను ప్రశ్నిస్తున్న సమయంలో తాను బైట ఎదురు చూస్తున్నప్పుడు అనేక మందిని రాజకీయ కారణాలు లేదా బెదిరింపు ఆరోపణలతో ఇడి కార్యాలయానికి పిలుస్తున్న అంశాన్ని గమనించానని తెలిపారు. తన కుటుంబసభ్యులు ఇడికి సం పూర్ణంగా సహకరిస్తున్నారని వెల్లడించారు. మోదీ వ్యూహం పని చేస్తున్నట్లుగా అనిపించడం లేదని ప్రియాంక గాంధీ అన్నారు.

పార్లమెంట్ కాదు, కార్యనిర్వాహక సంస్థ కాదు...

## 'రాజ్యాంగమే సుప్రీం'



ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన ప్రముఖ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్

**న్యూఢిల్లీ :** ప్రముఖ న్యాయవాది, మాజీ కాంగ్రెస్ నేత, ఇండిపెండెంట్ రాజ్యసభ సభ్యుడు కపిల్‌సిబల్, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ మధ్య విమర్శలు, ప్రతివిమర్శల యుద్ధం ఉధృతమవుతోంది. ఒకరు 'రాజ్యాంగమే సుప్రీమ్' అంటే మరొకరు 'పార్లమెంటే సుప్రీమ్' అని పరస్పరం విమర్శల దాడికి దిగుతుండటం చర్చనీయాంశమవుతోంది.'అటు పార్లమెంట్ కాదు, ఇటు కార్యనిర్వాహక సంస్థ కాదు..'రాజ్యాంగమే సుప్రీమ్'. రాజ్యాంగంలోని నిబంధనలను సుప్రీం కోర్టు అర్థం చేసుకుంటుంది.ఈ దేశం ఇప్పటి వరకూ చట్టాన్ని అలాగే ఎదుర్కొంది' అని మంగళవారం రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ అన్నారు. సుప్రీంకోర్టు ఇటీవలి ఉత్తర్వులపై తన వ్యాఖ్యలను ప్రశ్నించినందుకు తన విమర్శలను తీవ్రంగా విమర్శించిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై కపిల్ సిబల్ ప్రతివిమర్శతో ఎదురుదాడికి దిగారు. కోర్టు చెప్పినవన్నీ దేశ రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ఉన్నాయని, దేశం ఆసక్తిని మార్గనిర్దేశం చేస్తున్నాయని సిబల్ తెలిపారు. ధన్‌ఖడ్ వ్యాఖ్యలు చేసిన కొద్దిసేపటి తర్వాత కపిల్ సిబల్ తన వ్యాఖ్యలను 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రాజ్యాంగఅధికారి మాట్లాడే ప్రతీపదం జాతీయ ప్రయోజనాలకు సంబంధించినదేనని స్పష్టీకరించారు.తన 'ఎక్స్' పోస్ట్‌లో కపిల్ సిబల్ ఇలా అన్నారు. 'సుప్రీంకోర్టు పార్లమెంట్ చట్టాలను ఆమోదించడానికి పూర్తి అధికారం ఉంది. ఆర్టికల్ 142 ప్రకారం రాజ్యాంగాన్ని అర్థకం చేసుకుని పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత సుప్రీం కోర్టుపై ఉంది' అని తెలియజేశారు. అంగీకారం కోసం గవర్నర్ రిజర్వ్‌చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు 3నెలల నిర్దిష్ట గడువును ఇటీవల అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటీవల సూచించిన నేపథ్యంలో జగ్‌దీప్‌ధన్‌ఖడ్ దానిపై తీవ్రంగా స్పందించారు.'రాష్ట్రపతికి గడువు విధించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు.శాసనాలు చేయగలిగే జడ్జీలూ మనకు ఉన్నారు. కార్యనిర్వాహక విధులూ వారే నిర్వహిస్తుంటారు. 'సూపర్ పార్లమెంట్'లా వ్యవహరిస్తారు.వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే వారికి మన దేశ చట్టాలు ఎలాంటివీ వర్తించవు కాబట్టి' అని ధన్‌కర్ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

### పార్లమెంటే సుప్రీం : ధన్‌ఖడ్ స్పష్టీకరణ



రాజ్యాంగపరమైన అంశాలలో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాజ్యాంగ కార్యనిర్వాహకుడు దేశం యొక్క అత్యున్నత ఉత్తమ ప్రయోజనాలతో మార్గనిర్దేశం చేయబడ్డాడు' అని అన్నారు. 'ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీగా ఉండాలి. ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినాసరే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాలలో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కన్నా అత్యుత్తమమైనది ఉన్నదని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. పార్లమెంటే సుప్రీం అన్నారు. 'రాజ్యాంగ పదవులు ఒక వేడుకగా, అలంకార ప్రాయంగా ఉండవచ్చని, ఈ దేశంలోని ప్రతీ ఒక్కరి పాత్రనూ తప్పుగా అర్థం చేసుకోవడం నుండి ఏదీ దూరంగా ఉండదని కొందరు ఇటీవల ఆలోచించడం నాకు ఆసక్తిగా అనిపిస్తున్నది. ఈ దేశంలోని ప్రతీ ఒక్కరి పాత్ర రాజ్యాంగ కార్యనిర్వాహకుడు లేదా ఒక పౌరుడుగా ఉంటుంది' అని ధన్‌ఖడ్ అన్నారు.

## మోదీ, వాన్స్ దిష్టిబొమ్మలను తగలబెట్టండి

రైతులకు ఎస్‌కెఎం పిలుపు




**న్యూఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, దేశంలో పర్యటిస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలో ముంచెత్తేందుకు, కేంద్రంపై బెదిరింపు ధోరణిలో అన్యాయమైన వాణిజ్య షరతులు విధిస్తున్న అమెరికా తీరుకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని రైతులకు విజ్ఞప్తి చేసింది. ఢిల్లీలో ఆదివార నాడు ఎస్‌కెఎం జనరల్ బాడీ సమావేశం జరిగింది. భారతదేశంలో అమెరికా ఆహార చైన్‌లకు, వాణిజ్య దిగ్గజాలకు, వ్యవసాయ వ్యాపార కార్పొరేషన్‌లకు నియంత్రణ లేకుండా స్వేచ్ఛ కల్పించేందుకు అమెరికా లక్ష్యంగా పని చేస్తుందని ఎస్‌కెఎం ఒక ప్రకటనలో విమర్శించింది. ''అధిక సబ్సిడీ పాలు, పాల ఉత్పత్తులు, సోయాబీన్, పత్తి, గోధుమ, బియ్యం, పప్పులు, నూనెగింజలు, జన్యు మార్పిడి పంటలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెస్ట్, క్యాన్డ్ ఫుడ్స్‌ను టారిఫ్ రహితంగా భారతీయ మార్కెట్‌లలో పెద్ద ఎత్తున దిగుమతి చేయడం ద్వారా భారతీయ రైతుల ఆదాయం, జీవనాధారంపై పెనుప్రభావం చూపుతుంద''ని ఎస్‌కెఎం పేర్కొంది. ట్రంప్ పరిపాలనా యంత్రాంగం ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలని, ఇంధనం, ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీలను ఉపసంహరించాలని మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తెలిపింది. అమెరికా కంపెనీలకు అనువుగా భారత పేటెంట్ చట్టాలను మార్చాలని కోరుకుంటుందని పేర్కొంది. ఈ మార్పులు భారతీయ రైతుల స్వేచ్ఛను తగ్గిస్తుందని, భారత ప్రజల ఆహార భద్రతపై పెను ప్రభావాన్ని చూపిస్తుందని ఎస్‌కెఎం ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది.

## సెస్‌ల పేరుతో రూ.38.89 లక్షల కోట్లు వసూలు

రాష్ట్రాలకు ఒక్క పైసా ఇవ్వని మోదీ సర్కార్

ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ :** పెట్రోల్, డీజిల్ సెస్‌ల పేరుతో మోదీ ప్రభుత్వం రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను పీల్చేస్తున్నదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మండిపడ్డారు. అంతర్జాతీయ ముడిచమురు ధరలు పడిపోతున్నప్పటికీ మోదీ ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌లపై సెస్‌ను విధిస్తున్నదని, 2014 నుంచి సెస్ పేరుతో రూ.38.89 లక్షల కోట్లు వసూలు చేసినా, రాష్ట్రాలకు న్యాయమైన వాటా ఇవ్వడం లేదని విమర్శించారు. ''మోదీ ప్రభుత్వ కోఆపరేటివ్ ఫెడరలిజం = సెసెషన్(సెస్‌పేరుతో కోత) ఆఫ్ ఫెడరలిజం'' అని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అంతర్జాతీయ ముడి చమురు ధరలు 47 నెలల్లో అత్యంత కనిష్టంగా ఉన్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌పై మోదీ ప్రభుత్వం సెంట్రల్ ఎక్సైట్ డ్యూటీ రూ.2 పెంచిందన్నారు. ఈ ఏడాది పెట్రోల్, డీజిల్ సెస్‌ల ద్వారా మోదీ ప్రభుత్వం రూ.1.47 లక్షల కోట్లు సంపాదిస్తుందని, అందులో రూ.2 సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ ద్వారానే రూ.28వేల కోట్లు వసూలు చేస్తుందని తెలిపారు. కానీ, బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రానికి ఒక్క పైసా కూడా సెస్ నుంచి రాదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ చెప్పిన 'టీమ్ ఇండియా' నమూనాను ఆచరించకుండా కేంద్ర ప్రభుత్వం రూ.12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయపన్ను మినహాయింపు ద్వారా రూ.1లక్ష కోట్లు కోల్పోతున్న భారాన్ని ప్రజలపైనే రుద్దుతున్నదని ఖర్గే మండిపడ్డారు. 2019–20 నుంచి వివిధ సెస్‌లు, సర్‌ఛార్జ్‌ల రూపంలో వసూలైన రూ.5.7 లక్షల కోట్లు మార్చి 2026 వరకు ఖర్చు చేయలేదని వెల్లడించారు. వీటిని రాష్ట్రాలకు ఇవ్వవొచ్చని, కానీ మోదీ ప్రభుత్వం రాష్ట్రాల న్యాయమైన వాటాను లాగేసుకోవడంలో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.

## నివాస ప్రాంతంలో కూలిన ట్రైనీ విమానం

ప్రమాదంలో పైలట్ మృతి

**అమ్రేలీ :** గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో విమాన ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో శిక్షణ పొందుతున్న ట్రైనీ పైలెట్ ప్రాణాలు కోల్పోయాడు. ప్రైవేట్ ఏవియేషన్ అకాడమీకి చెందిన శిక్షణ విమానం ఇవాళ మధ్యాహ్నం ప్రమాదానికి గురైంది. ఓ రెసిడెన్షియల్ ఏరియాపై ఆ శిక్షణ విమానం కూలింది. దీంతో మంటలు వ్యాపించాయి. ఓ చెట్టుపై విమానం కూలింది. ఆ తర్వాత ఓపెన్ ప్లాట్‌లోకి దూసుకెళ్లింది. అమ్రేలీ పట్టణంలోని గిరియా రోడ్డు ప్రాంతంలో ఉన్న రెసిడెన్షియల్ ఏరియాలో ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదానికి లోనైంది. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. కారణాలు ఇంకా తెలియరాలేదు. స్పాట్‌లోనే ట్రైనీ పైలెట్ చనిపోయినట్లు అమ్రేలీ ఎస్పీ సంజయ్ ఖారత్ తెలిపారు. పైలట్ ఒంటరిగా విమానం నడుపుతున్నట్లు తెలిసింది. అమ్రేలీ విమానాశ్రయం నుంచి ఆ ఎయిర్‌క్రాఫ్ట్ తీసుకున్నది. అమ్రేలీ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి చెందిన ఏవియేషన్ అకాడమీ పైలట్లకు శిక్షణ ఇస్తోంది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. విమాన ప్రమాదం గురించి తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని ఆర్పారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలినా.. అక్కడ ఎవరికీ గాయాలు కాలేదు.

## కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

**కోటా :** రాజస్థాన్‌లోని కోటాలో ఏం జరుగుతోందని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నీటికు సిద్ధమవుతున్న విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడంపై అనుమానాలు లేవనెత్తుతున్నారు. గత కొంత కాలంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తాజాగా బీహార్‌కు చెందిన 18 ఏళ్ల నీట్ అభ్యర్థి మంగళవారం తెల్లవారుజామున తన హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తన కుటుంబం లేదా నీట్ యుజి కోసం సిద్ధం కావడం తన తీవ్రమైన చర్యకు కారణం కాదని విద్యార్థి గదిలో లభించిన సూసైడ్ నోట్‌లో రాసి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బీహార్ చాప్రాకు చెందిన విద్యార్థి ఏడాది నుంచి ఇక్కడి కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో నీట్‌యుజికి సిద్ధమవుతున్నాడని, ల్యాండ్‌మార్క్ సిటీ ప్రాంతంలోని హాస్టల్‌లో నివసిస్తున్నాడని కున్హాడి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ భరద్వాజ్ తెలిపారు. ఆత్మహత్య చేసుకునే ముందు విద్యార్థి తన సోదరికి వాట్సాప్ సందేశం పంపగా, ఆమె హాస్టల్ కేర్‌టేకర్‌కు ఫోన్ చేసి తన సోదరుడి గదిని తనిఖీ చేయమని కోరిందని భరద్వాజ్ తెలిపారు. దీంతో కేర్‌టేకర్ విద్యార్థి గది తలుపు తట్టగా, ఎటువంటి స్పందన రాలేదు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించగా, వారు వెంటనే అక్కడికి చేరుకుని తలుపు పగలగొట్టి చూశారు. విద్యార్థి గది లోపల ఉరి వేసుకుని ఉన్నట్లు కనిపించిందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. హాస్టల్ గదిలోని సీలింగ్ ఫ్యాన్‌లో ఆత్మహత్య నిరోధక పరికరం అమర్చినప్పటికీ, విద్యార్థి తాను ఉరి వేసుకోవడానికి ఉపయోగించిన తాడును ఆ పరికరం పైన ఉన్న ఇనుప హుక్‌కు కట్టగలిగాడన్నారు. గది నుండి ఒక సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నామని భరద్వాజ్ చెప్పారు.

## రూహ్ అఫ్జాపై వ్యాఖ్యలు.. బాబా రాందేవ్‌పై హైకోర్టు సీరియస్



**న్యూఢిల్లీ :** పతంజలి కంపెనీ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఫార్మసీ కంపెనీ హమ్‌దర్ద్‌కి చెందిన పాపులర్ డ్రింక్ రూహ్ అఫ్జాపై రాందేవ్ చేసిన వ్యాఖ్యలను కోర్టు తప్పుపట్టింది. రూహ్ అఫ్జాను షర్బత్ జిహాద్ అని రాందేవ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో హమ్‌దర్ద్ కంపెనీ రాందేవ్‌పై కేసు దాఖలు చేసింది. దానిపై మంగళవారం కేసు విచారణ జరిగింది. జస్టిస్ అమిత్ బన్సల్ తన ఆదేశాల్లో కఠినమైన వార్నింగ్ ఇచ్చారు. ఇది కోర్టు అంతరాత్మనే షాక్‌కు గురి చేస్తోందని, క్షమించరా నిది అని కోర్టు అభిప్రాయపడింది. ఏప్రిల్ 3వ తేదీన బాబా రాందేవ్.. రూహ్ అఫ్జాపై విమర్శలు చేశారు. తమ కంపెనీకి చెందిన గులాబ్ షర్బత్ ఉత్పత్తిని ప్రమోట్ చేసే క్రమంలో రూహ్ అఫ్జాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. హమ్‌దర్ద్ కంపెనీ తన సంపాదన అంతా మసీదులు, మదరసాలు కట్టేందుకు వినియోగిస్తున్నట్లు కూడా రాందేవ్ ఆరోపించారు. షర్బత్ జిహాద్ అన్న పదాన్ని కూడా ఆయన వాడారు. హమ్‌దర్ద్ కంపెనీపై రాందేవ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, కంపెనీ ఓనర్స్‌కు చెందిన మతాన్ని ఆయన అటాక్ చేస్తున్నారని సీనియర్ న్యాయవాది ముఖుల్ రోహత్గీ పేర్కొన్నారు.

మీ ఉద్యోగాలు, జీతాలు సేఫ్..

## విధుల్లోకి చేరండి



**కోల్‌కతా:** సుప్రీంకోర్టు తీర్పుతో ఉద్యోగ నియామకాలు రద్దయిన వేలాది మంది టీచర్లకు మరోసారి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భరోసా ఇచ్చారు. నిరసనలకు దిగిన టీచర్లు తిరిగి విధుల్లోకి చేరాలని కోరారు. వారి వేతనాలకు తమ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఉద్యోగాలు కోల్పోయిన వేలాది మంది టీచర్లు పశ్చిమ బెంగాల్‌లోని సాల్ట్ లేక్‌లో ఉన్న స్కూల్ సర్వీస్ కమిషన్ (డబ్ల్యుబిఎస్ఎస్‌సి) కార్యాలయం వెలుపల నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ మరోసారి వారికి ప్రభుత్వ హామీని గుర్తు చేశారు. 'ఎవరు కళంకితులు, ఎవరు కాదనే విషయంలో ఎవరూ ఆందోళన పడకండి. మీ ఉద్యోగం మీకు ఉందా? సకాలంలో జీతాలు వస్తున్నాయా అనేదే ఆలోచించండి. కళంకితులు, కళంకితులు కాని వారి జాబితా ప్రభుత్వం వద్ద, కోర్టుల వద్ద ఉంది'' అని ఆమె తెలిపారు. ప్రస్తుతానికి మీ ఉద్యోగాలకు ధోకా లేదు. మీకు జీతాలు అందుతాయి. దయచేసి మీమీ స్కూళ్లకు వెళ్లండి. క్లాసులు తీసుకోండి. గత రాత్రి నుంచి ఈ మాట నేను చాలా సార్లు చెప్పాను. మేము మీ వెంటే ఉంటాం అని సిఎం హామీ ఇచ్చారు. ఉద్యోగాలు కోల్పోయిన గ్రూప్ సి, గ్రూప్ డి సిబ్బందికి సంబంధించి రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేస్తామని, అప్పటి వరకూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆమె కోరారు. ఇటీవల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న ముర్షిదాబాద్‌లో మే మొదటివారంలో పర్యటిస్తానని కూడా సిఎం ప్రకటించారు.

## ఆందోళన ఉధృతం చేస్తాం



బెంగాల్‌లో ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ

డబ్ల్యుబిఎస్ఎస్‌సి ప్రధాన కార్యాలయం ముట్టడి

**కోల్‌కతా :** సుప్రీంకోర్టు తీర్పు మేరకు నియామకాలు రద్దయిన వేలాది మంది ఉపాధ్యాయులు సోమవారం రాత్రి నుంచి సాల్ట్ లేక్‌లోని పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ (డబ్ల్యుబిఎస్ఎస్‌సి) ప్రధాన కార్యాలయం వెలుపల నిరసనలు కొనసాగిస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ప్రతిజ్ఞబూనారు. 2016 నియామక ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, ఆ నియామకాలు చెల్లవని ఈనెల 3న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీంతో దాదాపు 26,000 మంది బోధనా, బోధనేతర సిబ్బంది పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కాగా, మండే ఎండను సైతం లెక్కచేయకుండా 2,000 మందికి పైగా నిరసనకారులు డబ్ల్యుబిఎస్ఎస్‌సి ప్రధాన కార్యాలయాన్ని చుట్టుముట్టారు. సోమవారం సాయంత్రం నుండి భవనం లోపల ఉన్న డబ్ల్యుబిఎస్ఎస్‌సి చైర్మన్ సిద్ధార్థ మజుందార్‌తో సహా అధికారులను లోనికి, బయటకు వెళ్లనీయడం లేదు. మెరిట్ ఆధారంగా నియమించబడిన అభ్యర్థుల జాబితాను, లంచాలు చెల్లించి నియామకాలు పొందిన వారి జాబితాను కమిషన్ ప్రచురించాలని ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. తాము కోల్పోయేదేమీ లేదని గ్రహించామని, ఈ ఆందోళన న్యాయం చేయడం వల్లే ముగుస్తుంది గానీ, మరొక వాగ్దానం కాదు, మరొక అబద్ధంతో కాదని నిరసనకారులు పేర్కొన్నారు. తాము ఎలాంటి ఆహార పదార్థాలను ఎస్ఎస్‌సి భవనంలోకి వెళ్లనీయమని, బహిరంగ ప్రదేశంలో వీధుల్లో ఆకలితో అలమటించవలసి వస్తే, ఎసి గదులలో కూర్చున్న వారు కూడా ఆ వేడిని అనుభవించాలన్నారు. ఈ నేపథ్యంలో కమిషన్ ప్రాంగణం చుట్టూ మరిన్ని బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. కమిషన్ తరుచూ అబద్ధాలు చెబుతోందని ఆరోపిస్తూ, రాష్ట్ర విద్యా మంత్రి బ్రాత్య బసు హామీలు 'చట్టపరమైన సలహా ముసుగులో ద్రోహం' అని అభివర్ణిస్తూ నిరసనకారులు ఖాళీ సీసాలు కొట్టి న్యాయం కోసం నినాదాలు చేశారు. చైర్మన్‌ను కలవడానికి వెళ్ళిన ఎనిమిది మంది ఉపాధ్యాయుల బృందం ఇప్పటికీ భవనం లోపలే ఉంది, ఆహారం లేకుండా తమ ధర్నాను కొనసాగిస్తామని ఒక నిరసనకారుడు పేర్కొన్నాడు. అయితే ఈ నిరసనలో ఒక మహిళ స్పృహ కోల్పోయారు. అయినా న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గనని పట్టుబడుతున్నారు. ఇదిలా ఉండగా ఉపాధ్యాయుల ప్రతినిధులతో మరో రౌండ్ సమావేశం తర్వాత కూడా, సోమవారం సాయంత్రం నాటికి కమిషన్ జాబితాను ప్రచురించకపోవడంతో ఎస్ఎస్‌సి భవనం వెలుపల నిరసనలు చెలరేగాయి. ఎస్ఎస్‌సి చైర్మన్ సిద్ధార్థ మజుందార్ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో కమిషన్ సుప్రీం కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉంటుందని, 'సేవలు అందించిన (ఉద్యోగం లేని) ఉపాధ్యాయులకు జీతం ఇవ్వబడుతుందని' చెప్పారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రెవిన్యూ (భూ సేకరణ) శాఖ
కలెక్టర్ జనగాం గారి ప్రకటన
ఫారం - VII
రూఢీ ప్రకటన
(చూడుము సబ్ రూల్ 1, రూల్-25, సెక్షన్ - 19(1) చట్టం-30/2013)

జిల్లా కలెక్టర్, జనగాం గెజిట్ నెం.LA/JN/16/2025 తేదీ: 09.04.2025
జిల్లా కలెక్టర్, జనగాం ఫైల్ నెం.G1/413/2024 తేదీ: 02.04.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జనగాం ఫైల్ నెం.B/334/2024-2 తేదీ: 20.03.2025

జనగాం జిల్లా, ఘన్పూర్ స్టేషన్ మండలములోని, తాటికొండ గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన ఎ.5-00 గుంటల భూమి ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా వ్యవసాయ భూములకు సాగునీరు అందించుటకు గాను జె.చొక్కారావ్ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద గండిరామారం ట్యాంక్ యొక్క, హై లెవెల్ కుడి ప్రధాన కాలువకు డిస్ట్రిబూటరి 6L కాలువ కి.మీ.0.000 నుండి 1.125 T.E వరకు నిర్మాణం నిమిత్తం తెలంగాణ ప్రభుత్వము, జిల్లా కలెక్టర్, జనగాం వారి ద్వారా భూసేకరణ చట్టం - 30/2013 ప్రకారము సేకరించుటకు నిర్ణయించినారు. కావున పైన తెలిపిన ప్రాజెక్టులోని D-6L/HRMC కాలువ నిర్మాణము కొరకు, జనగాం జిల్లా, ఘన్పూర్ స్టేషన్ మండలములోని, తాటికొండ గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన **ఎ.5-00 గుంటల** భూమిని సేకరించుటకు రూఢీ (Declaration) ప్రకటన జారీ చేయనైనది.

అనుబంధం

| కెనాల్ పేరు: D-6L/HRMC | | | | | కి.మీ. 0.000 నుండి 1.125 వరకు | |
|---|---|---|---|---|---|---|
| క్ర.సం. | సర్వే నెం. | పట్టా రకం | భూమి రకం తరి/మెట్ట | సేకరించిన భూమి ఎ.గుం. | పట్టాదారు / అనుభవదారు | వృక్షములు / నిర్మాణములు, ఇంకా ఏవైనా |
| తాటికొండ గ్రామం | | | | ఘన్పూర్ స్టేషన్ మండలం | కి.మీ. 0.000 నుండి 1.125 వరకు | |
| | | పట్టా | మెట్ట | | చిదురాళ్ళ వీరమ్మ భర్త. మొగిలి (0-19) | మామిడి చెట్లు (22) పైప్‌లైన్ |
| 1 | 302 | పట్టా | మెట్ట | 0-28 | చిదురాళ్ళ సత్తయ్య తండ్రి నరసయ్య, చిదురాళ్ళ యాదగిరి తండ్రి నరసయ్య, చిదురాళ్ళ అంజయ్య తండ్రి నరసయ్య, చిదురాళ్ళ శ్రీను తండ్రి నరసయ్య (0-09) | |
| 2 | 301 | పట్టా | మెట్ట | 0-12 | చిదురాళ్ళ సత్తయ్య తండ్రి నరసయ్య | |
| | | పట్టా | మెట్ట | | చిదురాళ్ళ యాదగిరి తండ్రి నరసయ్య | |
| | | పట్టా | మెట్ట | | చిదురాళ్ళ అంజయ్య తండ్రి నరసయ్య | |
| | | పట్టా | మెట్ట | | చిదురాళ్ళ శ్రీను తండ్రి నరసయ్య | |
| 3 | 300 | పట్టా | మెట్ట | 1-16 | చిదురాళ్ళ సత్తయ్య తండ్రి నరసయ్య, చిదురాళ్ళ యాదగిరి తండ్రి నరసయ్య, చిదురాళ్ళ అంజయ్య తండ్రి నరసయ్య, చిదురాళ్ళ శ్రీను తండ్రి నరసయ్య 0-11 | |
| | | బాట | మెట్ట | | బాట (0-02) | |
| | | పట్టా | మెట్ట | | ఎన్నపెల్లి కృష్ణవేణి భర్త. చెన్న కేశవ రెడ్డి (1-03) | మామిడి చెట్లు (50) పైప్‌లైన్ |
| 4 | 299 | పట్టా | మెట్ట | 2-00 | భూక్య సల్కి భర్త. బద్రు (1-20) | మామిడి చెట్లు (2) |
| | | పట్టా | మెట్ట | | భూక్య హేము తండ్రి. చంద్రు (0-06) | |
| | | పట్టా | మెట్ట | | రొయ్యల అంజయ్య తండ్రి. చేరాలు (0-14) | |
| 5 | 298 | పట్టా | మెట్ట | 0-24 | రొయ్యల ధూమయ్య తండ్రి. కొమురయ్య | |
| పూర్తి మొత్తం | | | | 5-00 | | |

భూసేకరణ చట్టం, 30/2013లోని సెక్షన్ - 15 క్రింద ఇచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప ఇట్టి రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్టు నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా పై గ్రామములో నిర్వాసితులు కావడం లేదు.

భూసేకరణ తలపెట్టిన బొగ్గు, ఇనుపరాయి, స్లేట్ ఖనిజములు మరియు ఇతరములు ఇట్టి భూములలో లేదా భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడదు.

భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, ఎల్.ఎ.-ఆర్ & ఆర్. యూనిట్ -1, ఇరిగేషన్ ప్రాజెక్టులు, జనగాం వారి కార్యాలయములో భూసేకరణ సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పనిచేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ ఎల్.ఎ.-ఆర్ & ఆర్, యూనిట్ -1 నీటిపారుదల ప్రాజెక్టులు, జనగాం
సం/- అదనపు కలెక్టర్ జనగాం
సం/- జిల్లా కలెక్టర్ జనగాం
DIPR RO NO. 40/LA/PP/Advt/Pub/2025-26


## బిజెపి ఎంపి నిషికాంత్ వీడియోల తొలగింపుపై వచ్చే వారం 'సుప్రీం' విచారణ


సోషల్ మీడియాలలో సుప్రీంకోర్టు, సిజెఐపై దూబే అవమానకర వ్యాఖ్యల వీడియోల వైరల్‌పై న్యాయవాది పిటిషన్

**న్యూఢిల్లీ :** అత్యున్నత న్యాయస్థానం, భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నాపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఇటీవల చేసిన విమర్శల వీడియోను సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు వచ్చేవారం చేపట్టేందుకు అంగీకరించింది. ఈ అంశాన్ని జస్టిస్ బిఆర్.గవాయ్, ఆగస్టిన్ జార్జి మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు అత్యవసర జాబితా కింద చేర్చారు. దేశంలో అంతర్యుద్ధాలకు భారత ప్రధాన న్యాయమూర్తి బాధ్యులు అని నిషికాంత్ దూబే చెప్పారని న్యాయవాది పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అత్యున్నత న్యాయస్థానంపై అవమానకర పదబంధాలతో చేసిన ఆయన వీడియో వ్యాఖ్యలు వైరల్ అయ్యాయని వివరించారు. ఇది చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం' అని న్యాయవాది తెలిపారు. మీరు ఏమి ఫైల్ చేయాలని అనుకుంటున్నారు?. మీరు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయాలని అనుకుంటున్నారా? అని జస్టిస్ గవాయ్ న్యాయవాదిని అడిగారు.


గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నార్త్ ట్యాంక్స్ డివిజన్, హైదరాబాద్.
GHMC
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

**1. NIT No.** 01/EE/NTD/2025-26,తేదీ: 24.04.2025, **పని పేరు:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం గ్రామం, కొత్తకుంట ఎఫ్‌టిఎల్ ఏరియాలో ఆక్రమణదారులు పడేసిన చెత్తను తొలగించడం, **ఇసివి మొత్తం:** రూ.17,30,496/-, **బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ:** 24.04.2025న ఉ.11.00గం.ల నుండి 02.05.2025న ఉ.11.00గం.ల వరకు. **2. NIT No.** 01/EE/NTD/2025-26,తేదీ: 24.04.2025, **పని పేరు:** రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, రాయ్‌దుర్గ్ గ్రామం, మల్కం చెరువులోని ఊర చెరువుల్లోని పూడిక తొలగింపు, **ఇసివి మొత్తం:** రూ.24,50,702/-, **బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ:** 24.04.2025న ఉ.11.00గం.ల నుండి 02.05.2025న ఉ.11.00గం.ల వరకు. సంప్రదించవలసిన అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నార్త్ ట్యాంక్స్ డివిజన్, బుద్ధ భవన్, 3వ అంతస్తు, ఎంజి రోడ్, హైదరాబాద్. మరిన్ని వివరాలకు www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నార్త్ ట్యాంక్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR R.O. No. : 676-PP/CL/ADVT/1/2025-26, Date: 22-04-2025



# ప్రపంచం
WORLD NEWS

## హార్వర్డ్ యూనివర్సిటీ దావా

**హార్వర్డ్ :** విద్యావ్యవస్థపై పెత్తనం చేసేందుకు, తన నియంత్రణలోకి తీసుకునేందుకు కొత్త కొత్త షరతులు విధిస్తున్న ట్రంప్ యంత్రాంగంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం కోర్టులో దావా వేసింది. చట్టవిరుద్ధంగా ట్రంప్ ప్రభుత్వం ప్రవర్తిస్తోందనీ, బిలియన్ డాలర్ల మేరకు తమ విశ్వవిద్యాలయానికి రావాల్సిన ఫెడరల్ గ్రాంట్లను స్తంభింపజేసిందని దావాలో యూనివర్సిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యారంగంపై ట్రంప్ తన ఇష్టానుసారంగా సొంత షరతులు విధిస్తున్నారనీ దావాలో నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. మొత్తం 2.2 బిలియన్ డాలర్లు గ్రాంట్లును హార్వర్డ్‌కు ట్రంప్ యంత్రాంగం విడుదల చేయకుండా ఆపేసింది.




# 26న పోప్ అంత్యక్రియలు

ట్రంప్ దంపతులు సహా ప్రముఖులు హాజరు
గుండెపోటే మరణానికి కారణం
నేడు బాసిలికాకు భౌతికదేహం తరలింపు

**వాటికన్‌సిటీ :** రోమన్ క్యాథలిక్స్ మతగురువు, రోమ్ బిషప్ పోప్ ఫ్రాన్సిస్ (88) అంత్యక్రియలు ఈనెల 26వ తేదీ శనివారంనాడు ఉదయం 8 గంటలకు (భారతకాలమానం ప్రకారం ఉదయం 11.30 గంటలు) జరుగుతాయి. సోమవారం ఉదయం గుండెపోటువల్లనే ఆయన మరణించారని వాటికన్‌సిటీ వర్గాలు మంగళవారంనాడు ప్రకటించాయి. ఇటలీ ప్రభుత్వం ఐదురోజులపాటు సంతాప దినాలు ప్రకటించింది. వాటికన్‌లో ఉన్న పోప్ నివాసంలోని శాంతా మార్తా గెస్ట్‌హౌస్ ఛాపెల్‌లో ఆయన వీడ్కోలు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రోమన్ క్యూరియా, వాటికన్ సిబ్బంది ఆయనకు అంతిమనివాళులు అర్పించారు. పెద్దసంఖ్యలో ప్రజలు, ప్రముఖులు ఆయనకు తుదివీడ్కోలు పలికేందుకు వాటికన్‌సిటీకి చేరుకుంటున్నారు. మూడు రోజులపాటు ప్రజల సందర్శనార్థం ఆయన భౌతిక కాయాన్ని బుధవారం ఉదయం సెయింట్ పీటర్స్ బాసిలికాకు తరలిస్తారు. పోప్ ముందుగా వీలునామా రాసినవిధంగానే ఆయన అంత్యక్రియలు నిరాడంబరంగా జరుగుతాయి. పోప్ ఆదేశం ప్రకారం క్యాథలిక్ భక్తుల సందర్శనార్థం ఆయన కాఫిన్ మూతను తెరచే ఉంచుతారు. పేదలుకోసం వాదించే మానవతావాది, వలస ప్రజలపట్ల కరుణ,జాలి చూపించే పక్షపాతి, పర్యావరణ పరిరక్షణకోరే మానవతామూర్తిగా, సంస్కరణవాదిగా పోప్



ఫ్రాన్సిస్ ప్రపంచ ప్రజల జేజేలు అందుకుంటున్నారు. బెనెడిక్ట్–16 పోప్ పదవికి రాజీనామా చేయడంతో 2013లో ఫ్రాన్సిస్ క్యాథలిక్స్ 266వ మత గురువుగా బాధ్యతలు చేపట్టారు. శనివారంనాడు ఆయన అంత్యక్రియలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దంపతులు హాజరవుతారు. పోఫ్ మాతృదేశం అర్జెంటైనా దేశాధ్యక్షుడు జేవియర్ మిలేయ్, జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షుల్జ్, అధ్యక్షుడు ఫ్రాంక్–వాల్టర్ స్టెయిన్ మీర్, ఉక్రేన్ అధ్యక్షుడు వి.జెలెన్స్కీతోపాటు అనేక మంది ప్రపంచ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. డోనాల్డ్ ట్రంప్ అనుసరించిన వలస విధానాన్ని పోప్ ఫ్రాన్సిస్ వ్యతిరేకించారు. వలస ప్రజలపట్ల ఆయన తీవ్ర సానుభూతి చూపించారు.

**మూడువారాలపాటు కొత్త పోప్ ఎంపిక ప్రక్రియ:** ఫ్రాన్సిస్ స్థానంలో కొత్త పోప్ ఎంపిక ప్రక్రియ మూడువారాలపాటు కొనసాగుతుంది. కార్డినల్స్ అందరూ రోమ్‌కు చేరుకున్నారు. వారంతా సమావేశమై అత్యక్రియల నిర్వహణను నిర్ణయించారు. పోప్‌ను ప్రార్థనలు చేయడం ద్వారా సాగనంపిన తర్వాత మే నెల ఆరో తేదీనగానీ కార్డినల్స్ సమావేశం ప్రారంభమయ్యే అవకాశం లేదు. ఇక అప్పటినుండి మూడువారాలలో కొత్త పోప్ ఎంపిక జరుగుతుంది. ఈ కాంక్లేవ్‌లో జరిగే ఓటింగ్‌లో 135 మంది అర్హులైన కార్డినల్ ఓటర్లు ఉన్నారు. 80 ఏళ్ళు వయసు దాటిన కార్డినల్స్‌కు ఓటింగ్ అర్హత లేకపోయినప్పటికీ వారు ఎంపిక ప్రక్రియ చర్చల్లో పాల్గొంటారు. పోప్ ఫ్రాన్సిస్ పదవిలోకి వచ్చిన తర్వాత వాటికన్ సిటీ యంత్రాంగంలో అవినీతిని నిర్మూలించారు. బాలల లైంగిక దోపిడీ ఆరోపణలపై పోరాటం చేశారు. అనేక సంస్కరణలు తీసుకువచ్చారు.

# అమెరికాలో ట్రంప్‌కు తగ్గిన ప్రజాదరణ

42 శాతానికి పడిపోయిన రేటింగ్

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు చేపట్టి ఇంకా 100 రోజులు కూడా పూర్తికాకుండానే డోనాల్డ్ ట్రంప్ దేశ ప్రజల్లో గణనీయంగా తన ఆదరణ కోల్పోయారు. రాయిటర్స్ వార్తాసంస్థ తరపున ఇప్సోస్ సంస్థ నిర్వహించిన సర్వేలో ట్రంప్ 58 శాతం మేరకు ప్రజాదరణ కోల్పోయినట్లు తేటతెల్లమైందని టాస్ వార్తాసంస్థ పేర్కొంది. ఇప్పుడు ఆయనకు అనుకూలంగా 42 శాతం రేటింగ్ మాత్రమే ఉంది. మార్చి 15వ తేదీ నాటికి ట్రంప్‌కు 45 శాతం ప్రజాదరణ ఉండగా ఇది మరింత తగ్గి 43 శాతానికి చేరింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా కూడా ట్రంప్‌పట్ల, అమెరికాపట్ల 59 శాతం మేరకు విశ్వసనీయత సన్నగిల్లింది. ఏప్రిల్ 16 నుండి ఆరు రోజులపాటు అమెరికాలో వయోజనులను ప్రాతిపదికగా తీసుకుని ఈ సర్వే నిర్వహించారు. ఏప్రిల్ 22వ తేదీనిటికి ట్రంప్ 91 రోజులు పరిపాలన పూర్తిచేశారు. మే ఒకటో తేదీ నాటికి ఆయన పరిపాలనకు 100 రోజులు పూర్తవుతాయి. కానీ ఎన్నికల ఫలితాలనాడు ఆయనక్ను ప్రజాదరణతో పోల్చిచూస్తే ఈనాడు గణనీయమైన మార్పు కనిపించింది. రిపబ్లికన్‌పార్టీకి చెందిన ట్రంప్ ఎన్నికల ప్రచారంలో రెండుసార్లు హత్యాప్రయత్నాల నుండి తప్పించుకున్నారు. ప్రచార సమయంలో ఆయన చేసిన వాగ్దానాలు ప్రజలను మైమరపించాయి. సర్వేలో 42 శాతం ప్రజలు ఆయనకు మద్దతు ఇవ్వగా 53 శాతం మంది తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. మిగిలినవారు తటస్థ వైఖరి అనుసరించారు. హార్వర్డ్



యూనివర్సిటీకి 2.2 బిలియన్ డాలర్లు గ్రాంటును స్తంభింపజేయడం, 60 మిలియన్ డాలర్లు లాంగ్ టెర్మ్ కాంట్రాక్టులను స్తంభింపజేయడాన్ని, ఆయన విద్యావిధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.

ఉద్యోగాలకోత, పొదుపు చర్యలు, వలస ప్రజల బలవంతపు తరలింపు, పొరుగుదేశాలతో కయ్యానికి కాలుదువ్వే వైఖరి వంటి ఆయన అనుసరిస్తున్న విధానాలపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఇప్పటికే అమెరికావ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో లక్షలాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చిన నిరసన ప్రదర్శనలు చేశారు. రెండు రోజుల క్రితం కూడా వేలాదిమందితో నిరసన ప్రదర్శనలు జరిగాయి. వలసప్రజలకు అమెరికన్లు సంఘీభావం ప్రకటిస్తూ ట్రంప్‌ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.

# గాజాలో ఐదు లేదా ఏడేళ్ళు యుద్ధ విరమణ

మధ్యవర్తుల కొత్త ప్రతిపాదన

**కైరో :** గాజాలో యుద్ధ నివారణకు మధ్యవర్తి దేశాలైన ఈజిప్టు, ఖతారీ ప్రతినిధులు కొత్త ప్రతిపాదనలు ముందుకు తీసుకువచ్చినట్లు హమాస్ ప్రతినిధి ఒకరు బ్రిటన్ మీడియాకు చెప్పారు. కైరోలో చరచలు జరుపుతున్న మధ్యవర్తులు చేసిన ప్రతిపాదన ప్రకారం, గాజాలో యుద్ధాన్ని ఐదు లేదా ఏడు సంవత్సరాలపాటు ఆపేయాలి. ఈ ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్‌కు చెందిన బందీలను పూర్తిగా ఆ దేశానికి అప్పగించారు. అదేవిధంగా ఇజ్రాయెల్ కూడా తమ జైళ్ళల్లో మగ్గుతున్న వందలమంది ఖైదీలను విడుదల చేసి పాలస్తినాకు స్వాధీనం చేయాలి. పాలస్తినా భూభాగాల నుండి ఇజ్రాయెలీ సైన్యాలు పూర్తిగా తొలగిపోవాలి. ఈ ప్రతిపాదనలపై చర్చలు జరిపేందుకు హ మాస్‌కు చెందిన సీనియర్ అధికారుల బృందం ఒకటి కైరోకు చేరుకుంది. ఐతే ఈ కొత్త ప్రతిపాదనపై ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు లేదా ప్రకటన చేయలేదు. మధ్యవర్తులు ఎన్నో నెలలపాటు చేసిన కృషి ఫలితంగా 45 రోజులపాటు గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమలు జరిగింది. ఐతే ''మీరం టే మీరే ఉల్లంఘనలకు పాల్పడుతున్నా రు'' అంటూ ఈ అమలు కాలంలో కూడా హమాస్–ఇజ్రాయెల్ మధ్య ఆరోపణల యుద్ధం కొనసాగింది. నిర్ణీత ప్రకారం మార్చి రెండో తేదీతో కాల్పుల విరమణ ఒప్పందం పూర్తయింది. దీనిని యథాతథంగా కొనసాగించాలని ఇజ్రాయెల్ కోరగా, తాజాగా మళ్ళీ చర్చలు జరపాలని హమాస్ కోరింది. దీంతో మార్చి రెండో తేదీ నుండీ గాజాలోకి ఆహారం, ఔషధాలు, అత్యవసర మందులు సహా ఎలాంటి మానవతా సహాయాన్ని రానీయకుండా ఈనాటి వరకూ ఇజ్రాయెల్ సేనలు అడ్డుకుంటున్నాయి. మార్చి 18వ తేదీన కాల్పుల విమరణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయెల్ గాజాలో తిరిగి యుద్ధం ప్రారంభించింది. ఇప్పటివరకూ సుమారు 2000 మంది పాలస్తీనియన్ల ప్రాణాలు బలితీసుకుంది. పాలస్తినాకు చెందిన 14 మంది రెడ్ క్రిసెంట్ వైద్య సహాయ బృందాన్ని కాల్చి చంపింది. ఈ చర్యను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇదిలా ఉండగా, గాజాలో కొనసాగుతున్న వరుస దాడుదు సోమవారంనాడు 562వ రోజు కూడా కొనసాగాయి. గడచిన 24 గంటల్లో 22 మంది పాలస్తినా ప్రజలు మరణించారు. ఖాన్ యూనిస్,జబాలియా, బెయిట్ లహియా, గాజాసిటీ ప్రాంతాలలో ఈ భీకర దాడులుజరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. దాడుల్లో మరో 45 మంది గాయపడ్డారు. హమాస్ సారథ్యంలోని మున్సిపల్ ప్రభుత్వం రోడ్లు క్లియర్ చేసి రాకపోకలను ఏర్పాటు చేయడానికి సిద్ధం చేసిన అనేక పెద్ద పెద్ద బుల్‌డోజర్లతో సహా భారీ యంత్రాలన్నీ ఇజ్రాయెల్ గగనతలదాడుల్లో ధ్వంసమయ్యాయి.





## సాయి శివానీకి 11వ ర్యాంకు

(3వ పేజీ తరువాయి)

రాజ్‌కృష్ణ ఝా –8, ఆదిత్య విక్రమ్ అగర్వాల్ –9, మయాంక్ త్రిపాఠి –10 ర్యాంకులతో మెరిశారు. మొదటి ఐదు ర్యాంకుల సాధించిన వారిలో ముగ్గురు మహిళలు ఉండగా, ఇద్దరు పురుషులు ఉన్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో నుంచి ఇ. సాయి శివానీ –11వ ర్యాంకు (తెలంగాణ–వరంగల్), బన్నా వెంకటేశ్ –15, అభిషేక్ శర్మ –38, రావుల జయసింహారెడ్డి –46, శ్రవణ్‌కుమార్ రెడ్డి –62, సాయి చైతన్య జాదవ్ –68, ఎన్. చేతన్‌రెడ్డి –110, చెన్నంరెడ్డి శివగణేశ్ రెడ్డి –119, చల్లా పవన్ కల్యాణ్ –146, ఎన్. శ్రీకాంత్ రెడ్డి –151, నెల్లూరు సాయితేజ – 154, కొలిపాక శ్రీకృష్ణ సాయి – 190వ ర్యాంకులతో అదరగొట్టారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలను ఏడాదికి మూడుసార్లు ప్రిలిమినరీ, మెయిన్, ఇంటర్వ్యూ రూపంలో నిర్వహిస్తారు. వీటి ద్వారానే యుపిఎస్‌సి ఎఐఎస్, ఐపిఎస్, ఐఎఫ్‌ఎస్, ఇతర అధికారులను ఎంపిక చేస్తుంది. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష 2024ను గత ఏడాది జూన్ 16న నిర్వహించారు. మొత్తం 9,92,599 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 5,83,213 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 14,627 మంది అభ్యర్థులు మెయిన్ రాసేందుకు క్వాలిఫై అయ్యారు. సెప్టెంబరులో పరీక్ష నిర్వహించగా 2,845 మంది ఇంటర్వ్యూకు ఎంపి అయ్యారు. వారికి ఈ ఏడాది జనవరి 7వ తేదీ నుంచి ఏప్రిల్ 17వ తేదీ వరకు దశల వారీగా యుపిఎస్‌సి పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో 1,009 మంది వివిధ సర్వీసులకు ఎంపిక కాగా, వీరిలో 725 మంది పురుషులు, 284 మంది మహిళలు ఉన్నారు. అందులో జనవరల్ కేటగిరీలో 335 మంది, ఇడబ్ల్యుఎస్ నుంచి 109, ఒబిసి నుంచి 318, ఎస్‌సి కేటగిరీ నుంచి 160 మంది, ఎస్‌టి కేటగిరీ నుంచి 87 మంది ఉన్నారు. సిఫార్సు చేసిన 241 మంది అభ్యర్థుల అభ్యర్థిత్వాన్ని తాత్కాలికంగా ఉంచినట్లు యుపిఎస్‌సి తెలిపింది. ఒక అభ్యర్థి ఫలితాన్ని నిలిపివేసినట్లు కూడా తెలిపింది. అలాగే సివిల్ సర్వీసెస్ నిబంధనలను అనుసరించి 230 మందిని రిజర్వు జాబితాలో ఉంచింది. ఈ ఫలితాలకు సంబంధించి ఏదైనా సమాచారం కావాలనుకునే వారి కోస్ యుపిఎస్‌సి క్యాంపస్‌లోని పరీక్షా హాల్ వద్ద కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు యుపిఎస్‌సి తెలిపింది. 2024 సివిల్స్ పరీక్ష రాసిన అభ్యర్థులు, తమ పరీక్షలు, నియామకాలకు సంబంధించి ఏదైనా సమాచారం లేదా క్లారిటీ కావాలంటే పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ స్వయంగా వచ్చి గానీ, 23385271, 23381125, 23098543 ఫోన్ నంబర్ల ద్వారా గానీ సంప్రదించవచ్చని సూచించింది. సివిల్స్‌లో అభ్యర్థులు సాధించిన మార్కుల జాబితాను 15 రోజుల్లోగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు యుపిఎస్‌సి పేర్కొంది. కాగా, 1,129 ఖాళీల్లో 180 ఐఎఎస్ ఉద్యోగాలు, 55 ఐఎఫ్‌ఎస్, 147 ఐపిఎస్, 605 పోస్టులు వివిధ కేంద్ర గ్రూపు ఎలో, 142 గ్రూపు బి సర్వీసెస్‌లో ఉన్నాయి. వీటిని సివిల్ సర్వీసెస్ పరీక్షల ద్వారా భర్తీ చేయనున్నారు.

## మహేష్‌బాబుకు ఇడి నోటీసులు

(3వ పేజీ తరువాయి)

నోటీసులు జారీ అయ్యాయి. మహేష్ బాబు ఆ రెండు కంపెనీలకు ప్రమోషన్స్ చేసేందుకు గాను చెక్కు రూపంలో రూ.3.4 కోట్లు, లిక్విడ్ క్యాష్ రూ.2.5 కోట్లు మొత్తం రూ.5.90 కోట్ల పారితోషికం తీసుకున్నట్లుగా ఇడి అధికారులు గుర్తించారు. మనీ ల్యాండరింగ్‌కు పాల్పడిన కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేందుకు మహేష్‌బాబు ప్రజలను ప్రభావితం చేశారనే అభియోగంపై ఆయనకు ఇడి నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది.

## బయటకు రావొద్దు (3వ పేజీ తరువాయి)

మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు మంగళవారం, బుధవారం రెడ్ అలర్ట్ జారీ చేసింది. 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం, బుధవారం ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మధ్యాహ్నం వేళ ప్రజలు బయటకు రావొద్దని సూచించింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. వచ్చే 3 రోజులు పొడిబారిన వాతావరణం ఉంటుందని, . ఉత్తర తెలంగాణ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని, ఉమ్మడి ఆదిలాబాద్‌కు వడగాల్పుల తీవ్రత, ఉక్కబోత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో ఎవరూ బయటకు రాకూడదన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందన్నారు. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వడగాలులు వీయనున్నట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండి) హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య భారతదేశంలో వీటి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో దక్షిణ ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా, విదర్భ ప్రాంతాలు ఉన్నాయి. వీటికి ఏప్రిల్ 25 వరకు ఎల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది.

## ఉద్యమాలు ఉధృతం (3వ పేజీ తరువాయి)

రోజుకు 10,12 గంటలు పని చేస్తూ అందమైన మేడలను నిర్మిస్తున్న వీరికి ఉండడానికి ఇల్లు కూడా లేని దుస్థితిలో కాలం వెళ్లబుచ్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో మంచి నిర్ణయాలు, తీర్మానాలు చేసి వచ్చే కాలంలో ప్రభుత్వాలపైన తిరుగుబాటు చేయాలని, పోరాటం ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు.

**– మే 28న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి**

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని, అందులో భాగంగా మే 28న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పోరాట కార్యక్రమాలను రూపొందించుకొని బలమైన పోరాటాలు నిర్వహించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు లేక కార్మికులు అవస్థలు పడుతున్న,కార్మిక వర్గం ఆ సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టాలని ఆయన తెలిపారు. మహాసభల అధ్యక్ష వర్గం సభ్యులు పల్లా దేవేందర్ రెడ్డి,గన్నారపు రమేష్, లక్ష్మీనారాయణ ల అధ్యక్షతన సమావేశాలు జరిగాయి.ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్, కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సభలో ఏఐపియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కె. రామస్వామి,జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు సామిడి శేఖర్ రెడ్డి,దత్తు నాయక్,జిల్లా కార్యదర్శి కె. చందు యాదవ్,ఎస్ మల్లేష్,వడ్ల సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు హరిషిన్ నాయక్, కన్య గారి నరసింహారెడ్డి,దాసరి ప్రసాద్,నర్రగిరి,అన్యపు ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

## రూ.12,062 కోట్ల పెట్టుబడులు

(3వ పేజీ తరువాయి)

ఉద్యోగాలను సాధించింది. మారుబెని కంపెనీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుని రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మొత్తం రూ.5,000 కోట్ల పెట్టుబడుల అంచనాతో పాటు 30 వేల ఉద్యోగాలు రానున్నాయి. ఎన్‌టిటి డేటా, నెయిసా హైదరాబాద్‌లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుని రూ.10,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. తోషిబా ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టిటిడిఐ) సంగారెడ్డి జిల్లా రుద్రారంలో విద్యుత్ పరికరాలు, సామాగ్రి తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రూ.562 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. టామ్ కామ్‌తో టెర్న్, రాజ్ గ్రూప్ జపాన్‌లో 500 ఉద్యోగ నియామకాలకు ఒప్పందం కుదిరింది. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం' ఎనిమిది రోజుల పర్యటన మంగళవారం ముగిసింది. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డి బృందం హిరోషిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీని సందర్శించింది. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటన ముగించుకుని రేపు హైదరాబాద్‌కు తిరిగి రానుంది.

## ఏదైనా సాధ్యమే (3వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అధికారులు వి.శేషాద్రి, అజిత్‌రెడ్డి, జయేష్ రంజన్, విష్ణువర్ధన్‌రెడ్డి బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, ఆ రాష్ట్ర శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతం పలికింది. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెట్టుబడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. 'తెలంగాణ దేశానికి గేట్ వే'గా ప్రపంచానికి విస్తరించే వేదికగా ఉంటుందని అన్నారు. హిరోషిమాహైదరాబాద్, జపాన్‌తెలంగాణ మధ్య బలమైన సంబంధాల వారధిని నిర్మిద్దామన్నారు. అసెంబ్లీ సందర్శన తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం, శాసనసభ్యుల బృందం రేవంత్ రెడ్డి బృందాన్ని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లింది.

హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో రేవంత్‌రెడ్డి బృందం భేటీ

అంతకుముందు హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో రేవంత్‌రెడ్డి బృందం సమావేశమైంది. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్‌లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమాతెలంగాణ ఆటోమో టివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన లను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని, తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.

## బాలికలదే హవా

(3వ పేజీ తరువాయి)

వార్షిక పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9.97,012 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 4,88,430 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, కాగా.. 5,08,582 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. సుమారు పరీక్షలు పూర్తయి నెల రోజుల్లోనే ఇంటర ఫలితాలను వెల్లడించడం విశేషం. గత ఏడాదితో పోలిస్తే మొదటి సంవత్సరంలో 5.83 శాతం, ద్వితీయ సంవత్సరంలో 1.91 శాతం ఉత్తీర్ణత సంఖ్య పెరిగింది. 2021 సంవత్సరం నుంచి ప్రస్తుత ఏడాది వరకు ఉత్తీర్ణత శాతం పెరుగుతోంది. కాగా ఇంటర్ మొదటి సంవత్సరంలోని హెచ్‌ఇసి 34.51 శాతం ఉత్తీర్ణత సాధించారు. 8959 మంది విద్యార్థులలో కేవలం 3092 మంది పాస్ అయ్యారు. ద్వితీయ సంవత్సరంలో హెచ్‌ఇసిలో 46.26 శాతం, సిఇసి 46.92 శాతం అత్యంత తక్కువ శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**నేటి నుంచి రీ కౌంటింగ్..రీ వెరిఫికేషన్**

ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ ప్రక్రియను బుధవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు నిర్వహిస్తామని ఇంటర్‌బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రీకౌంటింగ్ నిమ్మితం ఒక్కసబ్జెక్ట్‌కు రూ.100లు, రీ వెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ. 600ల ఫీజును చెల్లించాల్సి ఉంటుంది.

**మే 22 నుంచి అడ్వాన్డ్స్ పరీక్షలు**

ఇంటర్ మొదటి, ద్వితీయ అడ్వాన్డ్స్ పరీక్షలను మే 22 నుంచి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. జూన్ 3 నుంచి 6 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. అడ్వాన్డ్స్ పరీక్షల ఫీజును బుధవారం నుంచి ఈనెల 30 వరకు చెల్లించాలని సూచించింది.

**ఎటువంటి పొరపాట్లు లేకుండా ఇంటర్ ఫలితాలు : భట్టి విక్రమార్క**

విద్యారంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి పొరపాటు లేకుండా పారదర్శకంగా, విజయవంతంగా ఇంటర్ పరీక్షా ఫలితాల వెల్లడించామని, ఇందుకు అధికారులను ఆయన అభినందించారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఉత్తీర్ణులైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగ్రపంజా

(3వ పేజీ తరువాయి)

కుటుంబ సమేతంగా ఆగ్రా, జైపూర్ పర్యటన ఒకవైపు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సౌదీ అరేబియాలో రెండు రోజుల పర్యటనలో నిమగ్నమై ఉన్న తరుణంలో ఈ దాడులు జరిగాయి. బైసారన్‌లో ఉగ్రవాదుల దాడి ఘటనలో మృతులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

**నా భర్తను తలపై కాల్చారు**

పహల్గామ్ సమీపం బైసారన్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు దాడిచేసిన ప్రదేశంలో బీభత్సదృశ్యాలు నమోదయ్యాయి. తన భర్తను తలపై కాల్చి చంపారనీ, ఈ కాల్పుల్లో మరో ఏడుగురు కూడా గాయపడ్డారని మృతుడి భార్య ఫోన్‌ద్వారా పిటిఐ వార్తాసంస్థకు చెప్పారు. ఆమె ఎవరనే వివరాలు చెప్పకపోయినప్పటికీ, గాయపడినవారిని ఆసుపత్రికి తరలించేందుకు వెంటనే ఏదో ఒక సహాయం చేయాలని ఆమె వేడుకున్నది. ఉగ్రవాదుల కాల్పుల శబ్దాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయిందని సాక్షులు చెప్పారు. ఇక్కడ ఉన్నదంతా చాలా విశాలమైన ప్రకృతి దృశ్యాల ప్రదేశం, భయపడి ప్రాణాలు దక్కించుకోవడానికి దాక్కోవాలన్నా కూడా ఎక్కడా అలాంటి చోటే లేదు అని సజీవంగా బయటపడిన ఒక మహిళా పర్యాటకురాలు చెప్పారు. కాల్పులు జరిపేముందుగా ఉగ్రవాదులు పర్యాటకుల పేర్లు కూడా అడిగి తెలుసుకున్నారని ఒక మహిళ చెప్పారు.

**మోదీ ఆదేశంతో ఆగమేగాలపై శ్రీనగర్ చేరిన హోంమంత్రి అమిత్ షా**

సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ ద్వారా బైసారన్‌లో ఉగ్రవాదుల రక్తపాత ఘటనను వివరించారు. ఆ కేంద్రపాలిత ప్రాంతానికి వెళ్ళాలని మోదీ ఇచ్చిన ఆదేశం మేరకు అక్కడి తక్షణ పరిస్థితులను సమీక్షించేందుకు అమిత్ షా ఆగమేగాలపై శ్రీనగర్ బయలుదేరి వెళ్ళారు. శ్రీనగర్‌లో భద్రతా పరిస్థితులపై సంబంధిత దేశ అత్యున్నతస్థాయీ ఏజన్సీలతో సమావేశం జరిపారు. పరిస్థితిని సమీక్షించారని అధికార వర్గాలు తెలియజేశాయి. ఢిల్లీ పర్యటనలో ఉన్న జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర హోంశాఖా కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటిలిజన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ దేకాలతోపాటు మరికొంతమంది సీనియర్ అధికారులు కూడా అమిత్ షా వెంట శ్రీనగర్ బయలుదేరి వెళ్ళారు. పర్యటనకు ముందుగానే అమిత్ షా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అక్కడి అధికారులతో పరిస్థితులను సమీక్షించారు. అక్కడికి వెళ్ళాక భద్రతా పరిస్థితిపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆయన బుధవారం నాడు పహల్గామ్‌లో పర్యటించే అవకాశం ఉంది. ''జమ్మూ కశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి బాధాకరం. నా ఆలోచనలన్నీ మరణించిన పర్యాటకుల కుటుంబాల గురించే. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను విడిచిపెట్టేది లేదు. ఈ దాడికి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తాం, వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారు'' అని అమిత్ షా ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెట్టారు. పహల్గామ్‌లో ఏర్పాటు చేసిన అమర్‌నాథ్ యాత్రికుల బేస్ క్యాంప్‌పై 2000 సంవత్సరంలో ఉగ్రవాదులు దాడి చేయడంతో ఆనాడు 30 మంది యాత్రికులు మరణించారు. మరో 60 మంది గాయపడ్డారు. ఒక సంవత్సరం తర్వాత మళ్ళీ షేశ్‌నాగ్‌లో ఏర్పాటు చేసిన అమర్‌నాథ్ యాత్రికుల శిబిరంపై కూడా ఉగ్రవాదులు దాడిచేసి 13 మందిని కాల్చి చంపారు. ఈ కాల్పుల్లో 15 మంది గాయపడ్డారు. 2002లో పహల్గామ్ ప్రాంతంలో మరోసారి ఉగ్రవాదులు చేసిన దాడిలో 11 మంది మరణించారు. అదేవిధంగా 2017లో అమర్‌నాథ్ పవిత్ర ఆలయం నుండి ఇళ్ళకు తిరిగి వెళుతున్న యాత్రికులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఎనిమిదిమంది మరణించారు. గత ఏడాది మే నెలలో పహల్గామ్ యన్నార్ వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రాజస్థాన్ నుండి పర్యాటకులుగా ఆ ప్రాంతానికి వెళ్ళిన భార్యాభర్త తీవ్రంగా గాయపడ్డారు.

**బైసారన్ అంటే మినీ స్విట్జర్లాండ్**

పర్యాటక విహారయాత్రా పట్టణం పహల్గామ్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న బైసారన్ అత్యంత విశాలమైన దట్టమైన అటవీ ప్రాంతం. ఈ ప్రాంతంలో పర్వతాలుంటాయి. విస్తారంగా అడవులు వ్యాపించి ఉంటాయి. ''మినీ స్విట్జర్లాండ్''గా పేరుపొందిన పర్వతాలతో కనువిందు చేసే విశాలమైన అటవీప్రాంత ప్రదేశాన్ని పర్వతారోహకులు, పర్యాటకులు ఎంతగానో ఇష్టపడతారు. ముస్లింలు అత్యధికంగా ఉండే పర్యాటక ప్రాంతం పహల్గామ్‌లో ప్రతి ఏడాదీ వేసవికాలంలో ప్రకృతి సుందర దృశ్యాలను ఆస్వాదించేందుకు వేలాదిమంది యాత్రికులు వస్తూ ఉంటారు. ఇటీవలి సంవత్సరాలలో పహల్గామ్‌లో ఉగ్రవాదుల హింసాకాండ చల్లారిపోవడంతో ఇక్కడ ప్రశాంత వాతావరణం నెలకుని ఉంది. పర్యాటకులసంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. గడ్డిభూములతో ఎంతో అందాలు విరజిమ్మే ఈ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు ఆకస్మికంగా కాల్పుల దాడులు ప్రారంభించారు. ఆ సమయంలో పర్యాటకులు హాయిగా కబుర్లు చెప్పుకుంటూ, ఆహార పదార్థాలు, చిరుతిళ్ళూ తింటూ, ప్రకృతి దృశ్యాలను ఆస్వాదిస్తున్న సమయంలో కాల్పులు ప్రారంభం కావడంతో ఒక్కసారిగా ప్రాంతంలో హాహాకారాలు మిన్నుముట్టాయని అధికారులు చెప్పారు.

## ఇంటర్ ఫలితాలలో శివాని విశ్వరూపం

**ప్రజాపక్షం/హనుమకొండ :** మంగళవారం ప్రకటించిన జూనియర్, సీనియర్ ఐపిఇ 2025 ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరో సారి విజయ దుందుభి మోగించారు. ఎంపిసిలో ఫస్ట్ ఇయర్‌లో నీరెళ్ల రిషిత 468/470, నాగుల నవదీప్ 468/470, లకుంట్ల చక్రిక 468/470, నూటెక్కి జశ్వంత్ 467/470, బోయిని వరుణ్‌తేజ్ 467/470, తొడేటి శివకుమార్ 467/470, నల్లపు తేజశ్రీ 467/1000, బండి పూజిత 467/1000, బక్క సంధ్య 467/1000, బైపీసీ ఫస్ట్ ఇయర్‌లో బానోతు స్వాతి 435/440, మేకల ఇంద్రజ 434/440, సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో మేకల కార్తీక్ 484/500, ఎంపిసి సెకండ్ ఇయర్‌లో చీర్ల సాయిజ 995/1000, కంచనకుంట్ల మాధవి 995/1000, బోనగిరి మనీష 993/1000, రాసురి నక్షత్ర 993/1000, కంకల షరోణి రోజ 992/1000, పోరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి 991/1000, పూజారి జెమిని 990/1000, బైపీసీ సెకండ్ ఇయర్‌లో ఆరె హాసిని 993/1000, గుండ హన్సిక 992/1000, మోడు సుస్మిత 992/1000 సాధించారు. ఎంపిసి, బైపిసి విభాగాల్లో మంచి మార్కులు సాధించిన శివాని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ స్వామి, ప్రిన్సిపాల్స్ సురేందర్‌రెడ్డి, అభినందనలు తెలిపారు.

## బాల పురస్కార్ అవార్డులకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2025...26 సంవత్సరలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు 2025ల కోసం అర్హులైన 5...18 సంవత్సలలోపు బాల బాలికలు వివిధ రంగాలలో అనగా ఆవిష్కరణ, సృజనాత్మక, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక, కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర, సాంకేతిక, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాల బాలికలు జులై 31వ తేదీ లోగా https://awards.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి కె శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు పూర్తి వివరాల కొరకు పై ఆన్‌లైన్ వెబ్‌సైట్ లేదా బాల రక్షా భవన్ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రోడ్డు, సఖి ప్రక్కన, ఎన్‌ఆర్‌సి బిల్డింగ్, డిసిపియూ విభాగా 8639601782ను సంప్రదించాలని జిల్లా సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంటర్మీడియట్‌లో జనగామ 64.61శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో జనగామ జిల్లా 64.61శాతం ఉత్తీర్ణత సాధించింది. ఇంటర్మిడియట్ మొదటి సంవత్సరంలో 4251 మందికిగాను 2286 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండవ సంవత్సరంలో 4077 మంది పరీక్షలు రాయగా 2634 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో 64.61శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్మిడియట్ అధికారి తెలిపారు. కాగా కేజీబీవీలలో మంచి ఫలితాలు వచ్చాయి. పాలకుర్తిలోని కేజీబీవీకి చెందిన లక్ష్మి ప్రసన్న బైపీసీలో 1000 మార్కులకు గాను 958 మార్కులు సాధించింది. అదేవిధంగా సీఈసీలో షాలిని 1000 మార్కులకు గాను 951 మార్కులు సాధించింది. ఇలా పలు కేజీబీవీల విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. జనగామలోని ఏబీవీ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్‌లో ప్రభంజనం కొనసాగించింది. ఆ కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు.

## అత్యధిక మార్కులతో మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రవి తెలిపారు. మంగళవారం ఇంటర్ పరీక్షల ఫలితాల్లో మైనార్టీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి నుండి మచ్చిక సాయి తేజ 984, మొహమ్మద్ సాబీర్ పాషా 963, ఎంపీసీ నుండి ఎస్.వివేక్ 948, ఎండి.వసీం అహ్మద్ 945 ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుండి ఎండి.రియాన్ 416, జి.రాజ్ కుమార్ 405, బైపిసి నుండి ఎండి.అత్తఉర్రహ్మాన్ 356 సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజ్ కుమార్, శేఖర్, సుధాకర్, కృష్ణ, ముస్తఫా గీతారాణి, వార్డెన్ షేక్ వలి పాషా పాల్గొన్నారు.

## ఎస్‌ఆర్ విద్యా సంస్థల విజయభేరీ



**ప్రజాపక్షం/ హనుమకొండ :** ఇంటర్మీడియేట్ బోర్డ్ మంగళవారం ప్రకటించిన ఇంటర్ రెండవ సంవత్సర ఫలితాలలో ఎస్‌ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. ఎం. పి.సి. విభాగంలో ఇందూరి రష్మిత 996/ 1000, కందుకూరి అనూ హ్య 995,ఆర్.రామ్ చరణ్ 995,వి.వెంకట లక్ష్మి 995 మార్కులు సాధించారు.అలాగే ఎం.పి.సి విభాగంలో 990/1000 పైగా మార్కులు 14 మంది విద్యార్థులు సాధించారు.బై.పి.సి. విభాగంలో ఎ.వై శాలి 994/1000,టి.కార్తీక 994 మార్కులు సాధించారు.యం.ఇ.సి. విభాగంలో డి.సుమతి 988 / 1000 మార్కులు సాధించారు.సి.ఇ.సి. విభాగం లో టి.స్పందన 986 / 1000 మార్కులు సాధించారు.అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో బండి ప్రతిష్ట 468/470, వైశాలిని 468, హాసిని, 468, రమ్య 468, బైపిసి విభాగంలో శివ ప్రియ 438/ 440, ఎ.శ్రీవనిత 438, ఎంఈసి ఉమా మహేశ్వర్ 495/500 మార్కులు, ఆయస్మతి నైన 495 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్‌ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి భవిష్యత్లో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తము ర్యాంకులు సాధిస్తున్న మా విద్యార్థులు ఈ సంవత్సరం ఐపిఈ లో కూడా విశిష్టమైన మార్కులు సాధించారని తెలిపారు. ఈ ఫలితాలు విద్యార్థులందరికి స్ఫూర్తి దాయకం కావాలని వారు ఆకాంక్షించారు.

## ఇంటర్‌లో ఆత్మకూరు కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం వెల్లడించిన ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూరు మండలం ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 30 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు , ద్వితీయ సంవత్సరంలో 42 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తెలిపారు. ఇందులో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో భయ్యాగాని వర్షిత సిఇసి లో 859/ 1000, గోల్కొండ వెంకటేష్ సిఇసి లో 752/1000, మార్త సిద్ధార్థ సీఈసీ లో 750/1000 లు మార్కులు సాధించి టాపర్ గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తెలిపారు. కళాశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు విద్యార్థులను అభినందించారు .

## యువకుడి దారుణ హత్య



**ప్రజాపక్షం/నూగురు వెంకటాపురం :** వెంకటాపురం మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న చిడెం సాయి ప్రకాష్ 29 దారుణ హత్యకు గురయ్యాడు. ఈ నెల 15వ తేదీన బంధువులను హనుమకొండ ఆసుపత్రికి తీసుకెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులకు విస్తూకొలిపే విషయాలు తెలిశాయి. కొంతమంది వ్యక్తులు కిడ్నాప్ చేసి హత్య చేసిన అనంతరం బావిలో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. సాయి ప్రకాష్ స్వచ్ఛంద సేవా సంస్థను నిర్వహిస్తూనే జీవనోపాధి కొరకు తన కారును అద్దెకు తిప్పుతూ ఉంటాడు. గతంలో వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన ఒక కానిస్టేబుల్, తన పిన్ని వరుసైన మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న విషయాన్ని తెలుసుకున్న సాయి పోలీసు అధికారులకు విషయాన్ని తెలియజేయడంతో ఆ కానిస్టేబుల్ సస్పెండ్ అయ్యాడు. తమ అక్రమ సంబంధానికి అడ్డు తగలడంతో పాటు, తన సస్పెన్షన్కు కారణమయ్యాడనే కోపంతో సాయి ప్రకాష్ ను చంపేశారని బంధువులు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎన్నో రక్తదాన శిబిరాలు నిర్వహించి, అనేక ప్రాణాలు నిలబెట్టిన సాయి గొప్ప మనసున్న వ్యక్తిని, అలాంటి వ్యక్తి ఇక లేడు అని తెలిసినప్పటి నుంచి బంధువులు మిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ వెంకటాపురం మండల కేంద్రంలో సంపూర్తి బంద్ నిర్వహించారు.

# భూభారతి చట్టంపై రైతుకు అవగాహన

**స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




**ప్రజాపక్షం/వేలేరు :** రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ రికార్డుల్లోని తప్పులను సవరించుకునే అవకాశం లభించిందని, ఈ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి బాట భూభారతి చట్టం రైతుల చుట్టంపై మండలంలోని రైతులకు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను హనుమకొండ ఆర్‌డిఒ రాథోడ్ రమేష్ సదస్సులో పాల్గొన్న రైతులు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రైతులు భూ సమస్యల సంబంధించిన పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకురాగా భూభారతి చట్టం ద్వారా వివిధ అంశాలను పరిష్కరించుకోవచ్చునని ఆర్‌డిఒ వివరించారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించిన కరపత్రాలను రైతులు ప్రజలకు అందజేశారు. ఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భూభారతి చట్టం భూ హక్కుల రికార్డులకు సంబంధించిన చట్టం అని పేర్కొన్నారు. గతంలో ఆర్‌ఒఆర్, కాస్రా పహానీ, వన్‌బి, ధరణి ఉండేవని, ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇవన్నీ కూడా రైతుల వ్యవసాయ భూములకు సంబంధించిన చట్టాలు అని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర, ఆబాది భూములు కూడా రికార్డ్స్ తీసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. పాసుబుక్కులలో పేరు, భూ వి సీర్ణం, సర్వే నెంబర్, ఇలా ఏవైనా తప్పులు దొర్లితే ధరణిలో సవరించుకునే వీలులేదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం ద్వారా రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం ద్వారా లభిస్తుందన్నారు. కొత్త వాటి విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30రోజుల్లో తహసిల్దార్‌లు పరిష్కరించాలని ఈ చట్టం తెలియజేస్తుందన్నారు. భూభారతి చట్టంలో పట్టాదారు పాస్ పుస్తకాలలో సర్వే నంబర్, విస్తీర్ణంతో పాటు నాలుగు వైపులా ఉన్న రైతులు, సర్వే నంబర్ల వివరాలు, మ్యాపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏ వైనా తగాదాలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ భూభారతి చట్టంలో అప్పీలు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసీల్దార్, ఆర్డిఒ, కలెక్టర్లకు అప్పీలు చేసుకోవచ్చని ఆ పైన సిసిఎల్ఎకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఈ చట్టం కల్పించిందన్నారు. అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా మ్యుటేషన్, విరాసత్, భూములు అమ్మడం కొనుగోలు చేయడం లాంటివి చేసేందుకు సర్వే స్కెచ్ అనేది తప్పనిసరి అని, దీనిపై ప్రభుత్వం స్పష్టత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ కోమి, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

**సిపిఐ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకళ గుండె బద్రి**



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకళ, గుండె భద్రిలు అన్నారు. మంగళవారం వరంగల్ సమితి గొర్రె కుంట క్రాస్‌రోడ్ వద్ద పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకళ, గుండె భద్రిలు హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం పేదల పట్ల ద్వంద్వ నీతిని అవలంభిస్తూ ఉందని పేదల సంక్షేమాన్ని మరిచి, పేద, మధ్యతరగతి కుటుంబాలను చిన్నాభిన్నం చేసే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ఇబ్బంది పాలు చేస్తున్నాయన్నారు. వంద రూపాయలతో కొన్న కూరగాయలను ఒక పేద కుటుంబం ఒక పూట కూడా తినలేక పోతున్నారని, పప్పులు, బియ్యం, కూరగాయల రేట్లు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య,మధ్యతరగతి, పేద ప్రజలు ఇబ్బంది పాలు అవుతున్నారన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు నడ్డివిరిచే విధంగా ఉందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, పేద కుటుంబాలకు 14 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ కార్డు ద్వారా అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని లేనియెడల భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వాలపై ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాణాల మహేష్, సాంబయ్య, శ్రీలత, రమేష్, భిక్షపతి, రాజు, శ్వేతా, రాజేష్, కుమారుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో షైన్ ప్రభంజనం




**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎమ్‌పిసి, జైపిసిలో స్టేట్ ర్యాంకులు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పి. రాజేంద్రకుమార్, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జె. శ్రీనివాస్, ఐఐటి కోఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్ సంయుక్తంగా తెలియజేశారు. మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో షైన్ జూనియర్ కాలేజి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్రస్థాయిలో ఎమ్‌పిసి మొదటి సంవత్సరంలో ఎమ్. దీక్షిత468 (2538105180), కె. యశస్విని కుమారి 467 (2538104933), కె.నిశాంత్ 467 (2538104897), 11 మంది విద్యార్థులకు 466 మార్కులు , 23 విద్యార్థులకు 465 మార్కులు, బై.పి.సి. మొదటి సంవత్సరములో అకిబ్ అలి437 (2538101469), సిహెచ్ కీర్తన 436 (2538105429), సిహెచ్ అజిత్ రెడ్డి 435 (2538105661), ఎండి సాదుద్దీన్ 435 (2538101444), రెండవ సంవత్సరం ఎంపిసిలో డి. అనువర్షిణి 992 (2538201497), జి.వికాష్991 (2538203273), భార్గవి వీరారెడ్డి 991 (2538202572), ఎం.వరుణ్ సందేశ్ 991 (2538206048), ఎం.రక్షిత్ 990 (2538202583), బైపిసిలో డి. ఇందు991 (2538202765), కె.సహస్ర 991 (2538202647), వెంకట శివాణి989 (2538202731), ఎం.రమ్య 989 (2538205230), కె.హాసిని 987 (2538205207) సాధించిన విద్యార్థులను అభినందిచారు. వీరితోపాటుగా రెండవ సంరం ఎమ్‌పిసి.లో 970 మార్కులకు పైగా 66 మంది విద్యార్థులు, బైపిసి.లో 960 కి పైగా 31 మంది విద్యార్థులు, అలాగే మొదటి సంవత్సరం ఎమ్.పి.సి.లో 460కి పైగా మార్కులు 67 మందికి,బై.పి.సి.లో 10 మంది విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారు. ఈ కార్యక్రమములలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్, ఐఐటి కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపల్స్ మారబోయిన రాజు గౌడ్, కె. శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్, రఘునాథపల్లి, జనగామలో గాలివాన భీభత్సాన్ని సృష్టించింది. స్టేషన్‌ఘనపూర్‌లోని మీదికొండ, కొత్తపల్లి, తాటికొండ గ్రామాల్లో పలు చోట్ల రాళ్లు పడ్డాయి. ఈదురు గాలులకు మామిడి తోటలు ధ్వంసమయ్యాయి. మీదికొండలో జోగు థామస్‌కు చెందిన రెండెకరాల మామిడి తోటలో కాయలు పూర్తిగా రాలిపోయి కొమ్మలతో సహా విరిగాయి. రఘునాథపల్లి మండలంలోని గోవర్థనగిరి, కోమల్ల, గబ్బెట గ్రామాలలో వర్షం మూలంగా కల్లాలలోని ధాన్యం తడిసి ముద్దయింది. జనగామ పట్టణంలో ఈదురు గాలులతో చెట్లు విరిగిపోగా, విద్యుత్ వైర్లు తెగిపోయాయి. ధర్మకంచలో బీమెల్లి రాజు ఇంటి ముందు విద్యుత్ వైర్ తెగిపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. గాలి దుమారం మూలంగా విద్యుత్‌కు అంతరాయం కలగడంతో గంటల పాటు సరఫరాను నిలిపివేశారు.

## ఇంటర్ ఫలితాలలో దుర్గాభవాని..

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఇంటర్ ఫలితాలలో దుర్గాభవాని ప్రభంజనం సృష్టించింది. మండలంలోని ఏడునూతుల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నూతనగంటి దుర్గాభవాని 2023లో ఏడునూతుల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ సిగ్మాలో పూర్తి చేయడం జరిగింది. మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించింది. దీంతో ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆమెను అభినందించారు.

# సస్పెండ్ చేయించాడనే ఆక్రోషంతో యువకుడి హత్య


**కానిస్టేబుల్‌తో సహ ఐదుగురిని అరెస్టు చేసిన హన్మకొండ పోలీసులు**



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** తన బంధువుతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి కానిస్టేబుల్ సస్పెండ్‌కు కారణమైన సాయి ప్రకాశ్ అనే యువకుడుని దారుణంగా హత్య చేసిన కానిస్టేబుల్‌తో సహ ఐదుగురిని అరెస్టు చేసిన హన్మకొండ పోలీసులు, వీరి నుండి పోలీసులు నిందితులు వినియోగించిన ఒక కారు, రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఎయిర్ పిస్తోల్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు, హన్మకొండ జిల్లా,2. దేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర, 3. ఆలోత్ అరుణ్‌కుమార్ ఆలియాస్ పండు, హన్మకొండ, 4.సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, 5. రాజు, హన్మకొండ, 6.చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్‌కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 15వ తారీకున రాత్రి 11 గంటల నుండి ములుగు జిల్లా, వెంటాపురం(వాజేడు) ప్రాంతానికి చెందిన చిడెం సాయి ప్రకాశ్ (మృతుడు) హన్మకొండ అదృష్యమైనట్లుగా వచ్చిన ఫిర్యాదుపై హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా అదృష్యమైన యువకుడి బంధువులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు గతంలో మృతుడితో మనస్పర్థలు వున్న ములుగు వెంకటాపురం కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై అనుమానం వ్యక్తం చేసుడంతో, పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని పోలీసులు నిందితుల్లో ఒకడెన దేవిలీ సాయిని హన్మకొండ బస్టాండ్‌లో అదుపులో తీసుకోని విచారించగా, మిగితా నిందితులు అందరు వరంగల్ కోర్టు వెనుక భాగంలో అటోలో వున్నట్లుగా ఇచ్చిన సమాచారంతో మరో నలుగురు నిందితులను అరెస్టు చేయగా, మహిళా నిందితురాలు నిర్మలను హన్మకొండ బస్టాండ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా. ప్రధాన నిందితుడెన కానిస్టేబుల్ శ్రీనివాస్ 2009హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికై పరస్పేర బదిలీల్లో నిందితుడు హన్మకొండ బదిలీ అయినాడు. మరికొద్ది రోజులకు 317 జి.ఓ ప్రకారం మరోమారు శ్రీనివాస్ ములుగు జిల్లాకు వాజేడ్ వెంకటాపురం పోలీస్‌స్టేషన్ బదిలీ అయినాడు. నిందితుడు ఈ పోలీస్‌స్టేషన్ విధులు నిర్వహించే సమయంలో ఇదే ప్రాంతంలో నివసించే మరో నిందితురాలు నిర్మలతో పరిచయం ఏర్పడిరది. ఈ పరిచయం కాస్తా ఆక్రమ సంబంధంగా మారటంతో నిందితురాలి బంధువు వరసకు కొడుకైన మృతుడు సాయి ప్రకాశ్‌తో పాటు నిందితురాని భర్త మరియు అమె బంధువులు కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసారు. కొద్ది కాలం అనంతరం ప్రధాన నిందితుడు శ్రీనివాస్ తిరిగి గత ఏడాది డిసెంబర్ మాసంలో విధుల్లో చేరాడు. తనపై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ కారణమైన మృతుడి సాయి ప్రకాశ్‌పై కక్ష్య పెంచుకున్నా నిందితుడు శ్రీనివాస్ తగిన సమయం కోసం ఎదురు చూసాడు. ఈ నెల 15వ తేదిన నిందితురాలు నిర్మల తన మామాగారికి ఆరోగ్య పరీక్షలకై కొసం తన భర్తతో పాటు, సాయి ప్రకాశ్‌తో కలిసి హన్మకొండకు కారులో వచ్చినట్లుగా నిందితుడు శ్రీనివాస్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, వెంటనే నిందితుడు శ్రీనివాస్ మిగితా నిందితులతో కల్సి అదే రోజు రాత్రి మృతుడు సాయి ప్రకాశ్ ఒంటరీగా ప్రయానిస్తున్న కారును ఆటో వెంబడిస్తూ సుమారు రాత్రి 11.30 సమయంలో నిందితులు గోపాల్‌పూర్ క్రాస్ రోడ్ వద్ద వున్న బేబి సైనిక్ స్కూల్ వద్ద నిందితులు కారు అడ్డగించి నిందితులు కారులో ఎక్కి కారును నడుపుతూ మృతుడు సాయి ప్రకాశ్ తీవ్రం కొట్టుకుంటూ హసన్‌పర్తి శివారు ప్రాంతంలో కారు అపి మృతుడు సాయి ప్రకాశ్‌ను నిందితులు శాలువతో గొంతుని బిగించి దారుణంగా హత్య చేసారు.హత్య అనంతరం నిందితులు మృతుడి కారులోనే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెడు గడ్డ తండా గ్రామ శివారులోని ఓ బావిలో మృతుడి మృతదేహాన్ని పడవేసి నిందితులు తిరిగి వేలేరు మీదుగా హన్మకొండ ఏషియన్ మాల్ ప్రాంతంలో కార్‌ను పార్క్ చేసినట్లుగా నిందితులు పోలీసుల విచారణలో వెల్లడిరచారు. మరుసటి రోజున మృతుడి మృతదేహాన్ని గుర్తించి జిల్లెడు గడ్డ తండా గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో అనుమాన్పదంగా మరణించిన వ్యక్తిగా హుస్నాబాద్ పోలీసులు కేసును నమోదు చేసుకున్నారు.ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సతీస్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ ప్రెస్ మీట్ లో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఎఎస్‌పి మనన్ భట్ పాల్గొన్నారు

# భూభారతి చట్టంతో సామాన్యులకు న్యాయం

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**ప్రజాపక్షం/గూడూరు:** భూభారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టం 2025 ద్వారా సామాన్యులకు ప్రజలకు న్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళ వారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతి పేట గ్రామ రైతు వేదికలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని భూభారతి ఆర్‌ఓఆర్ చట్టం రూపోందించిందని దాని ప్రకారం దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యటు తీసుకుంటామని అన్నారు. గతంలో భూమి విషమంలో సమస్యలు పరిష్కారం తమ పరిదిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవని ఇప్పుడు సామాన్య ప్రజలకు రైతులకు అందుబాటులో భూసమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కకి గ్రామ అధికారి నుండి కలెక్టర్ స్థాయి వరకు వివిధ సమయాల్లో దరఖాస్తు చేసుకున్న రైతుల వారి సమస్యలనుఎ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు న్యాయం చేయాడానికి ఈ చట్టం చాలా ఉపయోగపడుందని అన్నారు.

**ధరణి హూటల్ ద్వారా నేను మోసపోయా : ఎమ్మెల్యే మురళినాయక్**

గత ప్రభుత్వం ప్రవేశ పెట్టినధరణి పోర్టల్‌లో అనేక లోపాలు ఉన్నాయని దాని ద్వారా తాను సైతం వ్యక్తిగతంగా మోసపోవడం జరిగిందని మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సా మాన్య రైతులకు ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉండేందుకు ముఖ్యమంత్రి భూభారతి నూతన రెవిన్యూ అదికారులు సామాన్య ప్రజలకు రైతులకు న్యాయం చేయలేకపోయారని ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా అప్పిళ్లు దరఖాస్తుల స్థితిగతులు వేగంగా పేవలు అందుతాయి అని తెలిపారు. రైతు రమైష్ అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ సామాధానం చెప్పి భూభారతి చట్టం ద్వారా సమస్య పిరిష్కారం అవుస్తాయని తెలిపారు. అకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల తహసిల్థార్ చంద్రశేఖర్ ఎంపిడివో వీరస్వామి గూడూరు మండల వ్యవసాయ శాఖ అధాకారి అబ్దుల్ మాలిక్ అధికారులు రైతులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రతిభ కనబరిచిన శ్రీవికాస్ విద్యార్థులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్రం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రకటించిన ఫలితాల్లో పరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని శ్రీ వికాస్ ఒకేషనల్ (వృత్తి విద్య) జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ తాటి పర్తి అంజన్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెండోవ సంవత్సరం విద్యార్థుల లో ఎంపిహెచ్‌డబ్ల్యు గ్రూప్ నుండి బానోతు సంధ్య 903/1000 మార్కులు సాధించారని, అలాగే మొదటి సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ నుండి బానోతు అరుణ 463/500, ముత్యాల ఐశ్వర్య 462/500, భట్టు సంజన 429/500 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం ఎంఎల్‌టి గ్రూప్ నుండి నేరెళ్లి ప్రశాంత్ 406/500 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ అంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అంజన్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ (డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్) డాక్టర్ రెం టాల ఆనందరావు, కొత్త మధుకర్ రెడ్డి, బాణాల నా గరాజు, మదూరి రవీందర్ అధ్యాపకులు బానోతు రాము, ఎండిన జీమా, వెంకన్న, అశోక్ తదితర అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## వడదెబ్బతో పశువుల కాపరి మృతి

**ప్రజాపక్షం/గణపురం:** వడదెబ్బతో పశువుల కాపరి మృతి చెందిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణగిరి పల్లెకు చెందిన తాళ్ల సాంబయ్య (55) అనే పశువుల కాపరి రోజు పనిలో భాగంగా గణపురం శివారులో గొలుసు తోట వద్ద పశువులను మేతకు తోలుకెళ్ళాడు. మంగళవారం మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య గతంలోనే మరణించగా మృతునికి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సాంబయ్య మృతితో నారాయణగిరిపల్లి గ్రామంలో విషాధ ఛాయాలు అలుముకున్నాయి. మృతుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే గారు...ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయరా...



**ప్రజాపక్షం/చండ్రుగొండ:**మేము కూలినాలి చేసుకొని పూరి గుడిసెల్లో జీవన ం కొనసాగిస్తున్నామని మా యందు దయ వుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మద్దుకూరు గ్రామస్తులు కోరుతున్నారు. మంగళవారం వారి పూడి గుడిసెల ముందు నిలుచుని ఎమ్మెల్యేని వేడుకొన్నారు. మద్దుకూరు పంచాయితీకి 42 ఇందిరమ్మ ఇల్లు మ ంజూరయ్యాయని, వాటిల్లో మాకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యేజారేఆదినారాయణమాకు ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇ చ్చారని,

# స్టెమ్‌స్పార్క్ ప్రభంజనం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్ ఫలితాల్లో స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ లో గల స్టెమ్ స్పార్క్ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి లు తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎ. హర్షిత 4 67, సిహెచ్ హిమజ, పి. నాగసాయి అనిరుద్ వర్మ 466 మార్కులు, జి. గా యత్రి, ఎన్‌సిహెచ్ సుషాంక్, వై. శ్రీరామ్ 465, బి. బ్రాహ్మణి 464 మా ర్కులు సాధించినట్లు వారు తెలిపారు. 75 మంది విద్యార్థులకు గాను 45 0కు పైగామార్కులు 30మందివిద్యార్థులు,425కుపైగామార్కులు47 మంది, 400లకు పైగా మార్కులు 57 మంది విద్యార్థులు సాధించినట్లు వారు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో కెజిబివి ప్రభంజనం



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో రఘునాథపాలెం కెజిబివి ప్రభంజనం సృష్టించినట్లు స్పెషల్ ఆఫీసర్ లత తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కెజిబివి రఘునాథపాలెంకు చెందిన జే. అను 1000 మార్కులకు గాను 980, శ్రీజ 975, సాహితి 974, శ్రీత 973 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. 95 శాతం మంది విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను ఆమె అభినందించారు.

## ఆర్‌జెసి కళాశాల ఉత్తమ ఫలితాలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని ఆర్‌జెసి కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో బైపిసి ప్రథమ సంవత్స రం ఫలితాల్లో ఎస్. భానుమతి 440 మార్కులకు 429 మార్కులు సాధించింది. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో కె. రాకేష్ 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించారు. సిఇసి ద్వితీయ సంవత్సరం విభాగంలో పి. కార్తీక్ 1000 మార్కులకు 938 మార్కులు సాధించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎం. సతీష్‌కుమార్ 1000 మార్కులకు గాను 943 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ , ప్రిన్సిపాల్ , ఇంచార్జ్‌అభినందించారు.

## న్యూవిజన్ విజయ దుందుభి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభిని మ్రోగించింది. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు కె. నేహాశ్రీ 468 మార్కులు, ఎస్. సిరి సంజన, జయదీప్ కుమార్, సిహెచ్ ఆదిత్య శ్రీవత్సవ, కె.రూపిత, జి.రిషిక్ తేజ్, బి. శ్రీకరణ్, ఎండి అస్లామ్‌హంజా, టి. మన్విత తేజ్, ఆర్. సిరిచందన, ఎం. గీతికశ్రీ 467 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 440 మార్కులకు ఎండి ఇనాస్ 436, టి. గోమతి 435, కె. గుణశేషు, బి. శశాంక్ 434 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను జి. లలనిక చౌదరి, జి. రిషిత, సిహెచ్ నిషితీ, ఈ. వేదసంహిత 993 మార్కులు, సీనియర్ బైపిసి విభాగంలో ఆర్. రూపశ్రీ 993, ఆర్. శీతల్ 992, పి. సంహిత 991 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి మొదటి 10 టాప్ మార్కుల్లో జూనియర్ ఎంపిసి విభాగం నుండి 63 మంది, జూనియర్ బైపిసి విభాగం నుండి 16 మంది విద్యార్థులు, సీనియర ఎంపిసి విభాగం నుండి 49 మంది విద్యార్థులు, సీనియర్ బైపిసి విభాగం నుండి 20 మంది విద్యార్థులు ఉన్నట్లు న్యూవిజన్ విద్యా సంస్థల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, డైరెక్టర్లు , ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన రెజొనెన్స్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటినట్లు కళాశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు లు తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను డి. హారిక, ఇ. తిరుపతమ్మ, వి. తన్మయి, టి. సరిగమ, బివిఎస్ వర్షిత, ఎ. వర్షిణి, ఎం. విష్ణేష్ 466 మార్కులు, షేక్ అనీఫా, ఎల్. రాంమోహన్‌రెడ్డి, ఎం. మన్వితశ్రీ, ఎం. భవ్యశ్రీ, ఎన్. వివేక్, బి. చరిష్మా 465 మార్కులు సాధించారు. 465కు పైగా 102 మంది విద్యార్థులు, 400లకు పైగా 406 మంది విద్యార్థులు ఉండటం విశేషం. ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో కె. హరిక 436, జి. నిస్సిడెనీల, కె. అదితి 434, బి. దివ్యశ్రీ 432, సిహెచ్ ధన్యత 430, ఎం. ధరణి 428, షేక్ ఫర్హీన్ 427, కె. శ్రీకళ 425, కె. వర్షిత 422 మార్కులు సాధించారు. 400లకు పైగా మార్కులు 31మంది సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో బి.నిహారిక, ఎం. ప్రేమ్‌సాయి 992, ఎ. లహరి, రోహిణి 991, చరిష్మా, స్వామి సాయి కీర్తన్ 990 మార్కులు సాధించారు. వీరితో పాటు 950కు పైగా మార్కులు 169 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో ఎన్. జాహ్నవి 989,ఎ.జాహ్నవి 981, డి. ఉషశ్రీ 980,టి.హాసిని 973,సిహెచ్ మణికంఠ 972మార్కులుసాధించారు. 950కు పైగా మార్కులు 22 మంది సాధించారు. ఉత్తమ ఫలితాలు సా ధించిన విద్యార్థులను డైరెక్టర్లు , ప్రిన్సిపాల్స్ , అధ్యాపకులు అభినందించా రు.

## రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన ఎస్‌ఆర్ కళాశాల



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియ ట్ పరీక్షా ఫలితాల్లో ఖమ్మం లోనిఎస్‌ఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల విద్యా సంస్థల ఛైర్మన్ వరద రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లోద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఇందూరి రష్మిత 1000 మార్కులకు గాను 996 మార్కులు సాధించి స్టేట్ మొదటి ర్యాంకు సాధించిందన్నారు. ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు కె. హాసిని, పశాంతిక రమ్య 468, సాత్విక్, తేజస్విని, రోహిణి, టి. తేజస్విని, ఉజ్వల, ప్రసన్నకుమారి, యామిని, వినీషా, అంకిత, సాయితేజ 467 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు సాయిలక్ష్మి 435, శ్రావ్య, సుమేరా ముస్కాన్ 434, మేనక, శరణ్య, మేధా 433 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో రష్మిత 996, వెంకటలక్ష్మి తేజస్విని 995, కావ్య 994, శ్రీవర్షిత, అమూల్య, జశ్విత 993 మార్కులు సాధించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో కార్తీక్ 994మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఆర్‌డిఓ,తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు

అవగాహన సదస్సులో కలెక్టర్




**ప్రజాపక్షం/రఘునాథపాలెం:** ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాథపాలెం రైతు వేదికలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు, అధునాతన జిపిఎస్ ప్రక్రియతో మరోసారి సర్వే చేపట్టి కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు, రిజిస్ట్రేషన్ ద్వారా అయితే తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. సాదాబైనామా దరఖాస్తులకు విచారణ చేసి సంబంధిత అందరికీ నోటీసులు జారీ చేసి ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే కుటుంబ సభ్యులంతా ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 ఏళ్లుగా పోజిషన్‌లో ఉండి సమగ్ర విచారణ చేపట్టి నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు . కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేటప్పుడు తప్పులు చేస్తున్నట్లు వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్‌లో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్‌డిఓ , మండల తహసీల్దార్ కార్యాలయంలో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రమంతా ఒకేలా కాకుండా విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి కొత్త ఆర్‌వోఆర్ చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చునన్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డును మార్పులకు అనుగుణంగా అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో ఉన్న తప్పులకు, సమస్యల సవరణకై చట్టం వచ్చిన ఏడాది లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని ఆయన తెలిపారు. ఆర్‌డిఓ. నర్సింహారావు భూ భారతి కొత్త ఆర్‌వోఆర్ చట్టం గురించి చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదాబైనామా, క్రమబద్దీకరణ, మ్యూటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు, ఖాతాలు, సమర్థ అధికారి అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ ఏర్పాటుకు ముగిసిన తుదిఅంకం

గెజిట్ జారీ చేసిన గవర్నర్

హర్షం వ్యక్తం చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు

ఎమ్మెల్యే కూనంనేనికి అభినందనల వెల్లువ



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం:**కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటు తుది అంకం ముగిసింది. దీనికి సంబంధించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గెజిట్ జారీ చేశారు. నియోజకర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుండటంతో పాటు ఇందుకు కృషి చేసిన ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుపై అభినందనల వెల్లువ కురుస్తోంది. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమంటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీ దేవిపల్లి గ్రామ పంచాయితీలను కలుపుతు కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటు అవుతోంది. ఇందుకు ఎంఎల్ఏ కూనంనేని చేసిన కృషి దశ పూర్తి కాగా ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ఆమోద తీర్మాణం జరిగింది. ఈ తీర్మాణంపై రాష్ట్ర గవర్నర్ మంగళవారం గెజిట్ జారీ చేశారు. దీంతో కార్పోరేషన్ ఏర్పాటు ప్రక్రియ దాదాపుగా పూర్తయినట్లే. త్వరలో ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుండి జీఓ జారీ కానుంది. కార్పోరేషన్ ఏర్పాటుపై పట్టుపట్టి సాధించిన కూనంనేనిపై ప్రజల నుండి పెద్ద ఎత్తున అభినందనలు అందుతున్నాయి. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కార్పోరేషన్ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రులు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఇతర అధికారులకు ఆయనతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

## ‘మేడే’ను ఘనంగా జరపాలి: సాబీర్ పాషా



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:** ప్రపంచ కార్మికుల పర్వదినం మేడేనుచిరువ్యాపారులు ఘనంగా నిర్వహించాలని సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్‌కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కూరగాయల మార్కెట్ సెంటర్లో మంగళవారం జరిగిన కూరగాయలు, పండ్ల వ్యాపారాలు, పూల వ్యాపారాలు, ఇతర చిరు వ్యాపారుల సమావేశం ఎఐటియుసిజిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ చిరు వ్యాపారులకు నాటి నుంచి నేటి వరకు సిపిఐ, ఎఐటి యుసిఅండగా ఉందని, పేద వ్యాపారుల సంక్షేమం, వ్యాపార సముదాయాలకు కావాల్సిన సౌకర్యాలు, సౌకర్యాలకోసం సిపిఐ, ఎఐటియుసి అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించుకున్నామని, మరింత అభివృద్ధికోసం స్థానిక ఎమ్మె ల్యే కూనంనేని సాంబశివరావు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. వ్యాపారులు సమిష్టిగా ఉం డి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో వ్యాపారుల సంఘం నాయకులు టి లక్ష్మీనారాయణ, అంజాద్, రహమాన్, ముక్రం, తదిరులు పాల్గొన్నారు.

## మతతత్వ ఎజెండా దేశానికి ప్రమాదం : పోతినేని



**ప్రజాపక్షం/ఖమ్మం :** మతతత్వ ఎజెండా భారత దేశానికి ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో లెనిన్ 155వ జయంతిని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి సుదర్శన్‌రావు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ప్రపంచంలో ఒక మనిషిని మరోక మనిషి, ఒక జాతిని మరో జాతి దోపిడీ చేయనటువంటి ఒక వ్యవస్థను రూపొందించిన మహానీయుడు లెనిన్ అన్నారు. మార్క్స్ ఎంగిల్స్ రూపొందించిన ప్రణాళికను, ఆర్థికతత్వ శాస్త్రాన్ని ఆచరణలో చూపిన మహానీయుడు లెనిన్ అన్నారు. భారతదేశంలో పెరుగుతున్న మతతత్వ ప్రమాదాన్ని గ్రహించి లౌకికశక్తులు ఐక్యతగా ముందుకు సాగాలన్నారు. ఒకపక్క ఆదివాసీలపై మారణకాండ, మరోపక్క మత ఉన్మాదంతో బిజెపి దేశాన్ని విచ్చిన్నం చేసే దిశగా ప్రయత్నిస్తుందని సుదర్శన్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బొంతు రాంబాబు, మనోహర్, పారుపల్లి ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్: డా.మట్టా దయానంద్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:**చదువుతోనే బంగారు భవిష్యత్ ఉం టుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని పాత సెంటర్ లో గల యూపిఎస్ స్కూల్ నందు వార్షిక దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు.ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ యూపిఎస్ అభివృద్ధికి నిధులు కేటాయించామని, ఆ నిధులు ద్వారా విద్యార్థినీ, విద్యార్థుల కు ఉపయోగకరమైన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్ర ధానోపాధ్యాయులకు సూచించారు. చిన్నారులు మంచిగా చదుకోవాలని, రేపటి మీ బంగారు భవిష్యత్ ఈనాటి చదువుతోనే ఆధారపడి ఉందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ క మిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుళ్ళ నర్సింహారా వు, కమల్ పాషా, పింగుల సామేల్, ఐ.శ్రీను, షరీఫ్, రామారావు, మండల విద్యాశాఖాధికారి నక్కా రాజేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ స్ఫూర్తితో పోరాడుదాం :సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రపంచ గమనాన్ని మార్చిన విఐ లెనిన్ స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ నాయకులు సివై పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో లెనిన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ లెనిన్ అధ్యయనశీలిగా, ఉద్యమ నిర్మాతగా, విప్లవ కారునిగా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించి శ్రామిక రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. మార్క్స్ ఎంగిల్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మేధావి లెనిన్ అని పుల్లయ్య తెలిపారు. లెనిన్ చూపిన బాటలో పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా కార్పొరేట్ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, జిల్లా నాయకులు అర్జున్‌రావు, ఎ. వెంకన్న, ఎ. శ్రీనివాస్, డి. శ్రీనివాసరావు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి చెరువుల్లో యథేచ్ఛగా తవ్వకాలు







**ప్రజాపక్షం/సత్తుపల్లి:**మండలంలోని సాగునీటి చెరువుల్లో మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. జలవనరుల శాఖకు చెందిన చెరువుల్లో మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకుంటున్న వ్యాపారులు అనుమతులకు మించి గుంతలు పెట్టి గ్రావెల్ ను తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. లోతట్టు పంట భూములను ఎత్తు చేయడానికి అంటూ ఇరిగేషన్ అధికారుల నుంచి మొక్కుబడిగా అనుమతులు తీసుకుంటున్న ఈ అక్రమ వ్యాపారులు అధిక ధరలకు మండల పరిధిలోని ఖాళీ స్థలాలకు, వెంచర్ల, నిర్మాణంలో ఉన్న గృహాలు తదితరాలకు మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. 200 లాంటి భారీ మిషన్లను ఉపయోగించటంతో చెరువులలో భారీ గుంతలు సుమారు 12 నుండి 13 అడుగుల లోతున తవ్వి, టిప్పర్ల సాయంతో బయటకు తరలిస్తున్నారు.అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు చేసినా అధికారులకు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సత్తుపల్లి మండల కేంద్రంలోని రేజర్ల, సధాశివునిపాలెం, రామానగరం, సిద్ధారం, తుమ్మూరు తదితర చెరువులలో గత 5 రోజుల నుండి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ మట్టి తోలకాలు సాగుతున్నాయి. ఒక్క పూటకు సుమారు 30 నుండి 40 ట్రిప్పుల మట్టి తోలకాలు జరిగితే అందులో రైతుల అవసరాలకు 10 నుండి 20 ట్రిప్పుల మాత్రమే అందించి మిగిలిన మట్టిని అక్రమంగా బయటకు అమ్ముకుంటున్నారని రైతులు బహిరంగంగానే చెప్తుండటం విశేషం. సత్తుపల్లి మండలంలో విచ్చలవిడిగా వెంచర్లు వెలుస్తుండటంతో మట్టి అక్రమ రవాణాదారులకు వరంగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఇళ్ల స్థలాల లేఅవుట్లు వేస్తుండటం, జాతీయ రహదారి పక్కనున్న మండలాల్లో ఇటువంటివి అధికంగా వెలుస్తుండటంతో, లే అవుట్లలో రోడ్ల నిర్మాణం, ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి గ్రావెల్, మట్టి పెద్ద మొత్తంలో అవసరం అవుతుంది. లోతట్టుగా వున్న పంట పొలాలను ఎత్తు చేయడానికి చెరువుల్లో నుంచి మట్టి తవ్వుకుంటామని, అనుమతులు ఇవ్వాలని రైతుల పేర్లతో ఇరిగేషన్ అధికారులకు దరఖాస్తు చేపించి, కథంతా వేరే విధంగా నడిపిస్తూ శరవేగంగా అనుమతులు తెచ్చుకుంటున్నారు. వాస్తవంగా సాగునీటి చెరువుల్లో మట్టి తవ్వాలంటే జలవనరుల శాఖతోపాటు రెవెన్యూ, మైనింగ్, స్థానిక పంచాయతీ నుంచి అనుమతి తీసుకోవాలి. చెరువుల్లో నుంచి తీసుకెళ్లే మట్టిని కేవలం పంటపొలాలకు మాత్రమే వినియోగించాలి. కానీ అక్రమార్కులు ఎక్స్‌కవేటర్లతో చెరువుల్లో మట్టి తవ్వి, చుట్టుపక్కల గ్రామాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఇటుక బట్టీలకు, ఇతర అవసరాలకు తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ లోడు అయితే రూ.1,000 నుంచి రూ.3 వేలు, టిప్పర్ లారీ అయితే రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు. గత పది రోజుల నుండి అక్రమ మట్టి రవాణాపై కథనాలు వస్తున్నా ఏ శాఖ అధికారి కూడా అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. పరిస్థితి ఇదే మాదిరి ఉంటే సత్తుపల్లి మండలంలో ప్రకృతి కనుమరుగ య్యే అవకాశం ఉందని ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు అ నుమతులకు మించి అక్రమ తోలకాలు చేస్తున్న మాఫియా ఆటలు కట్టించాలని ప్రజలు, ప్రజా సంఘ నాయకులు, ప్రకృతి ప్రేమికులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## సివిల్స్‌లో మత్కేపల్లి వాసికి 231వ ర్యాంకు




**ప్రజాపక్షం/చింతకాని:**ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి నామవరం గ్రామానికి చెందిన నర్సింశెట్టి చరణ్ తేజ సివిల్స్‌లో 231 వర్యాంకు సాధించాడు.దేశ వ్యాప్తంగా జరిగిన పరిక్షలో లక్షలాది మంది విద్యార్దులు పరిక్ష కు హాజరవగా గ్రామీణ స్థాయి వ్యక్తి చరణ్ తేజ 231వ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్దులు హర్షం వ్యక్తం చేశారు. చరణ్ తేజను మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

# మహిళ

## ఫోకస్

### జీవకళ ఉట్టిపడే షానియా చిత్రాలు

షానియా మెక్‌డొనాగ్... జీవకళ ఉట్టి పడే బొమ్మలు వేయడంలో అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిన ఐర్లాండ్ చిత్రకారిణి. 2014లో, కేవలం 16 ఏళ్ల వయసులో ఆమె వేసిన పెన్సిల్ స్కెచ్‌లను చూసి ఫొటోలని భ్రమపడిన వారు ఎందరో. ఆమె పేరు అంతర్జాతీయ స్థాయిలో మారు మోగింది. పెన్సిల్‌తోనేకాదు... బ్రష్‌తోనూ ఆమె అద్భుతాలు సృష్టిస్తుంది. ప్రతి చిన్న అంశాన్ని కూడా నిశితంగా పరిశీలిస్తుంది కాబట్టే, షానియా వేసే బొమ్మలకూ, ఫొటోలకు ఎలాంటి తేడా కనిపించదు. శారీరక పరిస్థితుల నుంచి చర్మం తీరువరకూ... భౌనికత నుంచి ధ్వంద్వత్వం వరకూ..శరీర కొలతల నుంచి పరిమితుల వరకూ ప్రతి ఒక్క విషయాన్ని షానియా పరీక్షిస్తుంటది. అంచనా వేస్తుంది. ఆ తర్వాతే బొమ్మ వేయడం ప్రారంభిస్తుంది. పెన్సిల్ లేదా బ్రష్.. ఆయిల్ పెయింట్ లేదా గ్రీజ్... ఆమె దేనితోనైనా బొమ్మ వేయగలదు. ఇంటెన్సివ్ ఇంటర్ డిసిప్లినరీ విధానాన్ని పాటిస్తుంది. సైన్స్, తత్వశాస్త్రం, సాహిత్యం సహా వివిధ విభాగాల నుండి ప్రేరణ పొందుతుంది. మనోఫలకంపై చిత్రాన్ని ఊహించుకుంటుంది. దానిని కాగితం లేదా కాన్వస్‌పై ఆవిష్కరిస్తుంది. మైనపు మోడలింగ్, వర్చువల్ మీడియా, ఇన్‌స్టాలేషన్ వంటి ఎన్నో ప్రక్రియల్లో ఆమెకు నైపుణ్యం ఉంది. ఐర్లాండ్ పశ్చిమ ప్రాంతంలోని కో మాయోకు చెందిన షానియా 2020లో సెంటర్ ఫర్ క్రియేటివ్ ఆర్ట్స్ అండ్ మీడియా నుంచి సమకాలీన కళా విభాగంలో ఆనర్స్ డిగ్రీని, క్లారెమోరిస్ గ్యాలరీలో ఆమె గీసిన బొమ్మలు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తాయి. చిత్రకళలో తిరుగులేని ప్రతిభ కనబరుస్తున్న షానియాకు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయి.







# మహిళలకు పలు పథకాలు..

## వర్కింగ్ ఉమెన్ హాస్టల్ పథకం

వర్కింగ్ ఉమెన్ హాస్టల్ పథకం, ఉద్యోగ మహిళలకు సురక్షితమైన, సరసమైన వసతిని, వారి పిల్లలకు డే కేర్ సౌకర్యాలను సాధ్యమైన చోటల్లా ప్రోత్సహిస్తుంది. మహిళలకు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్న పట్టణ, సెమీఅర్బన్, గ్రామీణ ప్రాంతాలలో ఈ పథకం అమలవుతుంది.

## పోషకాహారం కోసం..

దేశంలో 11నుంచి 18 సంవత్సరాల వయస్సు గల బాలికల పోషకాహారం, ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం, స్వీయఅభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్న పథకం 'కిషోరి శక్తి యోజన'. ఇది యుక్తవయస్సులో ఉన్న బాలికకు విద్య, జీవిత నైపుణ్యాలు, అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలతో అవసరమైన సంబంధాన్ని విద్య ద్వారా అందిస్తుంది. సమాజికంగా మరింత ముందుకు వెళ్లడం, వివిధ రంగాలపై అవగాహన పొందడం, జీవిత నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం లేదా మరింత విస్తరింప చేసుకోవడం వంటి అంశాలపై ఈ పథకం దృష్టి సారిస్తుంది. మహిళా సాధికారత స్ఫూర్తిని రగిలిస్తుంది. వారి నిర్ణయాత్మక సామర్థ్యాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ పథకాన్ని కిశోర బాలికలు తప్పక ఉపయోగించుకోవాలి.

## లఖ్పతి దీదీ పథకం




ఇది భారతదేశంలోని కీలకమైన మహిళా సాధికారత పథకాలలో ఒకటి. లఖ్పతి దీదీ యోజన కింద, స్వయం సహాయక బృందాలలో (ఎస్‌జిహెచ్) పనిచేస్తున్న 2 కోట్ల మంది మహిళలకు వివిధ ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాల ద్వారా రూ.1 లక్ష కంటే ఎక్కువ మూలధనాన్ని నిర్మించడంలో సహాయం చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అదే విధంగా మహిళా ఇహాత్ అనేది మహిళలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి ఒక ఇ–మార్కెట్ ప్లేస్. మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక చేరికను సాధికారత కల్పించడం, బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం.

## నమో డ్రోన్ దీదీ పథకం



నమో డ్రోన్ దీదీ పథకం వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళలకు సాధికారత కల్పిస్తుంది. గ్రామీణ మహిళల్లో సాంకేతిక భాగస్వామ్యం, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించడానికి, పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేయడంలో సహాయపడటానికి 15,000 మహిళా స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) డ్రోన్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం.

## వన్-స్టాప్ సెంటర్ పథకం




వన్ స్టాప్ సెంటర్లు (ఒఎస్‌సి) ప్రైవేట్, పబ్లిక్ ప్రదేశాలలో, కుటుంబంలో, సమాజంలో లేదా పని ప్రదేశంలో హింసకు గురైన మహిళలకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించినవి. ప్రైవేట్, పబ్లిక్ ప్రదేశాలలో హింసకు గురైన మహిళలకు ఒకే చోట సమగ్ర మద్దతు, సహాయం అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. మహిళలపై జరిగే ఏ రకమైన హింసకు వ్యతిరేకంగా పోరాడటానికి వైద్య, చట్టపరమైన, మానసిక కౌన్సెలింగ్ మద్దతుతో సహా అనేక రకాల సేవలను సింగిల్ విండో విధానం క్రింద తక్షణ, అత్యవసర, అత్యవసరం కాని ప్రాప్యతను సులభతరం చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలు.

## ముద్ర యోజన

భారత ప్రభుత్వ ప్రధాన పథకమైన ప్రధాన మంత్రి ముద్ర యోజన (పిఎంఎంవై)ను 2015, ఏప్రిల్ 8న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాల కోసం కార్పొరేట్‌యేతర, వ్యవసాయేతర చిన్న, సూక్ష్మ వ్యవస్థాపకులకు రూ.20 లక్షల వరకు సులభంగా పూచీకత్తు లేని సూక్ష్మ రుణాన్ని సులభతరం చేయడానికి దీనిని ప్రారంభించారు. పిఎంఎంవై కింద రుణాలను సభ్య రుణ సంస్థలు (ఎంఎల్‌ఐ) బ్యాంకులు, బ్యాంకింగ్‌యేతర ఆర్థిక కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి), సూక్ష్మ ఆర్థిక సంస్థలు (ఎంఎఫ్ఐ)లుసహా అన్ని రకాల ఆర్థిక సంస్థలు ఈ రుణాలను మంజూరు చేస్తాయి.

## దశ

మహిళలకు శిక్షణ, ఉపాధి కార్యక్రమం (ఎస్‌టిఇపి) మద్దతు పథకం లక్ష్యం మహిళలకు వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్యాలను అందించడం, వారు స్వయం ఉపాధి లేదా వ్యవస్థాపకులుగా మారడానికి వీలు కల్పించడం. ఈ పథకం దేశవ్యాప్తంగా 16 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుంటుంది. రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాలకు బదులుగా స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులకు గ్రాంట్లు నేరుగా అందిస్తారు. ఎస్‌సి, ఎస్‌టి మహిళా వ్యవస్థాపకులకు స్టాండ్‌అప్ ఇండియా పథకం కింద రూ. 10 లక్షల నుండి రూ. ఒక కోటి వరకు రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రుణం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 75 శాతం వరకు వర్తిస్తుంది, కొత్త సంస్థలను స్థాపించడంలో మహిళలకు మద్దతు ఇస్తుంది. మహిళా వ్యవస్థాపకులు తమ వ్యాపారాలను ప్రారంభించడానికి, విస్తరించడానికి అవసరమైన ఆర్థిక సహాయం పొందేలా చూడటం ద్వారా మహిళా సాధికారతలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుంది.

## సమానత్వం ప్రాథమిక మానవ హక్కు

సమానత్వం ప్రాథమిక మానవ హక్కు ప్రపంచ వ్యాప్తంగా లింగ సమానత్వాన్ని ప్రాథమిక మానవ హక్కుగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. నిజమైన మహిళా సాధికారత, లింగ సమానత్వాన్ని సాధించడమే లక్ష్యంగా సామాజిక న్యాయ లక్ష్యాన్ని ప్రోత్సహిస్తున్నది. కాగా, మన దేశంలో మహిళా జనాభా 50 శాతం. కానీ, హక్కులు, అవకాశాల్లో మాత్రం వారు నామమాత్రం. లింగ సమానత్వం, సాధికారత కలిగిన మహిళలు ఉన్న సమాజాతో పోలిస్తే, ఆ ఆలోచన లోపించిన వర్గాల్లో గృహ హింస, లైంగిక వేధింపులు చాలా ఎక్కువ. లింగ సమానత్వాన్ని బట్టే నిజమైన అర్థంలో సామాజిక న్యాయాన్ని అంచనా వేస్తారు. ఆ కోణంలో చూస్తే, మన దేశంలో మహిళలకు ఐక్యరాజ్య సమితి కల్పించిన హక్కు కూడా అమలుకావడం లేదు. మహిళల్లో సాధికారత సాధ్యమైతే, పురుషులతో పోలిస్తే, మహిళలు మెరుగైన ఎంపికలు చేసుకుంటారు. వారి సంపాదనలో ఎక్కువ భాగాన్ని వారి కుటుంబాలు, సమాజాలలో పెట్టుబడి పెడతారు. ఇది మన సమాజంలో సానుకూల మార్పు యొక్క అలల ప్రభావానికి దారి తీస్తుంది. చదువుకున్న బాలికలు ఆలస్యంగా వివాహం చేసుకునే అవకాశం ఉంది. ఆరోగ్యకరమైన పిల్లలను కంటారు. వారి స్వంత పిల్లలను పాఠశాలకు పంపుతారు. అందువల్ల, విద, మహిళా సాధికారత మధ్య బలమైన సంబంధం ఉంది. చదువుకున్న అమ్మాయిలు ఆలస్యంగా వివాహం చేసుకుని ఆరోగ్యకరమైన పిల్లలను కనే అవకాశం ఉంది. ఇవన్నీ సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మొత్తం అభివృద్ధి, పెరిగిన ఆర్థిక శ్రేయస్సు మధ్య బలమైన సంబంధాన్ని లింగ సమానత్వం సూచిస్తుంది. మహిళలకు ఉపాధిలో సమాన అవకాశాలు, న్యాయమైన వేతనాలను అందించడం వలన కార్యాలయంలో లింగ సమానత్వం పెరుగుతుంది. ఇది మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యరేటును ప్రోత్సహిస్తుంది. తద్వారా నైపుణ్యాలు, దృక్పథాల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కాగా, లింగ సమానత్వం విభిన్న దృక్పథాలు, ప్రతిభను పట్టికలోకి తెస్తుంది, ఇది మరిన్ని ఆవిష్కరణలు, మెరుగైన పరిష్కారాలకు అవకాశాలను మెరుగుపరుస్తుంది. రాజకీయ రంగాలలో లింగ సమానత్వం, విధాన రూపకల్పన ప్రక్రియలలో మహిళల దృక్పథాలు, అవసరాలకు ప్రాతినిధ్యం వహించేలా చేస్తుంది. ఇది సమాజంలోని అన్ని సభ్యులకు ప్రయోజనం చేకూర్చే మరింత సమ్మిళితమైన, ప్రభావవంతమైన పాలనకు దారితీస్తుంది. నాయకత్వ పాత్రలలో మహిళలను ప్రోత్సహించడం, మద్దతు ఇవ్వడం వలన ఆర్థిక అసమానత, సామాజిక అన్యాయాలు, వాతావరణ మార్పు వంటి జాతీయ, ప్రపంచ సవాళ్లకు మరింత వైవిధ్యమైన, వినూత్న పరిష్కారాలు లభిస్తాయి.




# సమాజాన్ని చీల్చే దిశగా పెచ్చరిల్లుతున్న మతోన్మాదం

- ప్రపంచ గమనాన్ని మార్చిన మహనీయుడు లెనిన్ : బాగం
- ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి







**ప్రజాపక్షం/ఖమ్మం:** సిద్ధాంతం, ఆచరణ, పోరాటంతో ప్రపంచ గమనాన్ని మార్చిన మహనీయుడు విఐ లెనిన్ అని ఆయన మార్గం నేటికి ఆదర్శనీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మార్క్స్ భావజాలంలోని విప్లవ సారాంశాన్ని సిద్ధాంతంగా కార్యచరణ రూపంలోకి తీసుకు వచ్చిన మహా మేధావి లెనిన్ అన్నారు. విఐ లెనిన్ 155వ జయంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో మంగళవారం లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ లెనిన్ కార్మిక, ఉత్పాదిక వర్గాలను సైద్ధాంతికంగా, రాజకీయంగా చైతన్యం చేసి సాయుధులను చేశారన్నారు. మారిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లెనిన్ మార్గం, ఆచరణ మరోమారు ఎజెండాపైకి వచ్చిందన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపద అతి కొద్ది మంది చేతుల్లో పోగుపడుతున్న సమయంలో ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత వామపక్ష లౌకిక శక్తులపై ఉందన్నారు. సమాజాన్ని చీల్చే దిశగా మతోన్మాదం పెచ్చరిల్లుతుందని ఇటువంటి ప్రత్యే క పరిస్థితుల్లో ప్రజల పక్షాన పోరాడటమే లెనిన్‌కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమి యా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు క ళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**లెనిన్ ఆశయ సాధనకు పాటుపడాలి : మేకల రవి**

రష్యన్ విప్లవ సేనాని సమ సమాజ నిర్మాత లెనిన్ ఆశయ సాధనకు యువత పాటుపడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో జరిగిన కామ్రేడ్ విఐ లెనిన్ 155వ జయంతి సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మేకల రవి మాట్లాడుతూ లెనిన్ విద్యార్థి దశ నుండే మార్క్సిజాన్ని అధ్యయనం చేసి రష్యాలో నెలకొన్న దుర్భర, దారిద్ర్య పరిస్థితులను అర్థం చేసుకొని, రష్యా భౌతిక పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజాన్ని అన్వయించి నియంత జార్ ప్రభుత్వంపై విప్లవించి, ప్రపంచంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు దేశాన్ని ఏర్పాటు చేసి దేశంలో ప్రజలందరూ అంతరాలు లేకుండా ధనిక పేద అనే తేడాలు లేకుండా సమ సమాజాన్ని నిర్మించిన యోధుడు లెనిన్ అని కొనియాడారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్‌కె భాష్‌మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంగి ఎలేందర్, జిల్లా సమితి సభ్యులు పరికిరాల రమేష్, ల్యాదల్ల శరత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలి

రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు రామచంద్రం




**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,రైతు సంఘం జాతీయ కౌన్సిల్ స భ్యులు గురిజ రామచంద్రం కోరారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలు నేలపాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వడగల్లు అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చే యాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత కల్లోలాలను సృష్టించేందుకు పాటుపడుతుందని అందులో భాగంగానే వక్స్ బోర్డు సవరణ బిల్లు సవరించడమే అందు కు నిదర్శనమని ఆందోళన వ్యక్తం చేశారు.ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టివెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశా రు. జిల్లాలో నూతన పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు.మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్,గట్టుప్పల్, నారాయణపూర్ మునుగోడు ప్రాంతాల్లో కాలుష్య ఫార్మా కంపెనీల అనుమతులను రద్దు చేయాలని కోరారు.సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు.మేడే ఉత్సవాలు గ్రామ గ్రామా న కార్మికులు కర్షకులు ఘనంగా జరుపుకోవాలని అన్నా రు. ఈ సమావేశానికి బి.లాలు అధ్యక్ష వహించన సమావేశంలో మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య,మండల స హాయ కార్యదర్శి మందుల పాండు,సింగిల్ విండో డైరెక్టర్ మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్,బిసి.హక్కుల సాధన సమితి నాయకులు ఈదుల కంటి కైలాస్, ఎండీ జానీ, కాగితం వెంకన్న, దుబ్బ వెంకన్న, కృష్ణయ్య,ఎల్లయ్య, శంక ర్, లింగస్వామి, దయాకర్,మందకృష్ణ,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 'మహాలక్ష్మి'తో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి



ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా

**ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట నివారణగా ప్రతి కార్మికుడికి నెలకు రూ.12వేలు పరిహారం అందించి ఆదుకోవాలని ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డులో ఎఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన అడ్డా ఏర్పాటు చేశారు. అడ్డా ప్రారంభం సందర్భంగా ఎఐటియుసి జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న పోరాటాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజల సంక్షేమానికి అవసరమయ్యే చట్టాలు కాకుండా ఇబ్బందులకు గురిచేసే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు కొరకు ఉద్యమాల ఉధృతిని పెంచాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, భీమా సౌకర్యం, పెన్షన్ పథకాలు అమలుచేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమల య్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గెద్దాడి నగేష్, మాజీ కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి కృషి ఫలితమే సింగరేణిలో కార్పొరేట్ విద్య విధానం ఏర్పాటు

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** సింగరేణిలో కార్మికుల పిల్లలకు కార్పొరేట్ సెంట్రల్ సెలబస్ విద్య విధానం అమలు ఎఐటియుసి గుర్తింపు సంఘం కృషి ఫలితమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. గుర్తింపు సంఘం కార్మికుల పిల్లల ఉన్నత చదువుల అమలు కోసం స్ట్రక్చర్ మీటింగ్‌లో చైర్మన్, డైరెక్టర్‌తో చర్చించడం జరిగిందని, సింగరేణి పాఠశాలల్లో కార్మికుల పిల్లలు చదవడం లేదని, లక్షలు పెట్టి కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసిస్తున్నారని, కార్మికుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు సంఘంగా యాజమాన్యంతో చర్చించి సింగరేణి కార్మిక పిల్లలకు సెంట్రల్ సెలబస్ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబిఎస్ఇ సిలబస్ కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటగా ఆర్జి 1, 2, 3 లో ఈ సిలబస్ ఒకటి నుండి 8 తరగతుల వరకు యాజమాన్యం అవకాశం కల్పించిందని ఆ తరువాత 9, 10 తరగతిలకు సెంట్రల్ విద్య ప్రారంభమవుతుందని తెలిపారు. శ్రీరాంపూర్, భూపాలపల్లి, మణుగూరు కొత్తగూడెం, సిబిఎస్ఇ సిలబస్ కోసం కొత్త స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని ఏరియాలలో కార్మికుల పిల్లల చదువుల కోసం సెంట్రల్ సిలబస్ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్మికుల పిల్లల మెరిట్ స్కాలర్షిప్ అమలు జరుగుతుందని, బదిలీ వర్కర్ పదాన్ని రద్దుచేసి వారి డిసిగ్నేషన్ జనర ల్ అసిస్టెంట్‌గా ఏర్పాటు కాబోతుందని దాంతో 16 వేల మంది కార్మికుల డిసిగ్నేషన్ మారుతుంది అన్నారు. అట్లాగే క్యాంటీన్‌లో ఫుడ్ నాణ్యత లోపంగా ఉందని అండర్ గ్రౌండ్ మైన్స్‌లో సింగరేణి యాజమాన్యం క్యాంటీన్లు నడపాలని, మైనింగ్ స్టాఫ్‌కు సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని 2018 నుండి డిస్మిస్, మారు పేర్లు విషయంలో లీగల్ సమస్యలు ఉన్నాయని ఆ విషయాన్ని త్వరగా పరిష్కరించాలన్నారు. త్వరలోనే ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా గుర్తింపు సంఘం ప్రయత్నం జరుగుతుందని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, ఏఐటీయూసీ నాయకులు సప్ప కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


# మెరిట్ స్కాలర్ షిప్ సర్క్యులర్ విడుదల చేసిన యాజమాన్యం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణిలో ఎఐటియుసి కృషితో యాజమాన్యం మెరిట్ స్కాలర్ షిప్ స ర్క్యులర్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల పిల్లలకు గతంలో 2000 ర్యాంక్ వచ్చి, ప్రభుత్వ కాలేజ్ లో సీట్ వస్తే 10,000 రూపాయల స్కాలర్షిప్ వచ్చేదని, సంవత్సరానికి 57 మందికి గాను 6 నుంచి 8మందికి మాత్రమే వచ్చేదని, దీని వల్ల చాలా మంది అర్హులైన కార్మికుల పిల్లలకు నష్టం జరుగుతుందని యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం జాతీయ స్థాయిలో పరీక్షలు ఉంటున్నాయి, కాబట్టి ఎక్కువమందికి రావట్లేదని, దీనిపై గుర్తింపు సంఘం ఎఐటియుసి యూనియ న్ 2024 నవంబర్ 28న కొత్తగూడెంలో డైరెక్టర్ ఫాస్థా యి సమావేశంలో (స్ట్రక్చర్ మీటింగులో) మాట్లాడి 2000 ర్యాంక్‌కు బదులుగా 8000 ర్యాంక్ వరకు వచ్చిన వారికి 10వేల రూపాయల నుండి 16 వేల పారితోషికం (స్కాలర్ షిప్)ఇవ్వడానికి యాజమాన్యాన్ని ఒ ప్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, దీని పై యాజమాన్యం సర్క్యులర్ కూడా జారీ చేసిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు కనుక కార్మిక సోదరులు ఎఐటియుసి కృషి ని గమనించగలరని విజ్ఞప్తి చేశారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## 993మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఇంటర్ ఫలితాల్లో సిద్దిపేట ప్రతిభ విద్యార్థులు తన సత్తా చాటి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో హర్షిత 993 మార్కుల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్‌ను సాధించారు. బిపిసిలో మరియాం 989 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో కార్తిక్‌రెడ్డి 470 మార్కులకు 466 మార్కులు సాధించారు. ఎంఈసీలో అర్పిత 500 మార్కులకు 475 మార్కులు, బిపిసిలో సానియా 434 మార్కులు సాధించింది. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపల్ ప్రభాకర్ చారి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థు లను, ఉపాధ్యాయులను అభినందించారు.

## ఎస్‌విజెసి విద్యార్థుల సునామీ



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కరీంనగర్ ఎస్‌విజెసి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. ఇంటర్ ఎంపిసి ప్రథమ సంవత్సరంలో సిహెచ్ రాజశేఖర్ రెడ్డి (468), బి.వెన్నెల 466, బి.శ్రీనిత్య 466, బి.హారిణి 465, అరుణ్ తేజ్ 464,కె.సహస్ర, ఎస్.కె తమన్నా 463, జె.సునీల్ 462, పి.సంజన 462, ఎ.హర్షవర్ధన్ 462, బైపిసి విభాగంలో పి.సహస్ర 437, డి.శివకుమార్ 437, డి.శ్రీనిధి యాదవ్, ఎం.స్పందన 434, అనికేత్ మిశ్రా 434, ఎల్.శ్రీవల్లి 432, బి.రుచిత 431, ఎస్.నిహారిక 430 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపిసి విభాగంలో ఇ.దిలీప్ 994, జె.వర్షరాణి 992, డి.స్వాతి 992, కె.రోహిణి 989, ఇ.హర్షిత 988, ఎంపిసి విభాగంలో పి.లిఖిత 992, ఎం.స్వాతి 992, ఎస్.రిషిక 991, టి.లిఖిత్ గౌడ్ 989, ఆర్.మేఘన 988, కె.కార్తిక్ 988, ఎస్.లావణ్య 987, ఎం.త్రిజ 987, ఎస్.రక్షిత్ 987 మార్కులు సాధించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉట్కూరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గత పుష్కర కాలం నుంచి రాష్ట్రస్థాయి మార్కులను ఎస్‌విజెసి విద్యాసంస్థ సాధిస్తోందన్నారు. సహకరించిన అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సాన్వి' అఖండ విజయం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో పాటు ఉత్తీర్ణత శాతంలో రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులు సాధించినట్లు చైర్మన్ ఎర్రంశెట్టి మునీందర్ తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో రాచకొండ రాజు 985, పల్లె శివరాం 975, ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో పసన అజయ్ 464, దిడ్డి అభినయ్ 459, సీఈసీలో దూలం సిద్దార్థ 474 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునీందర్ విద్యార్థులను వేర్వేరుగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునీందర్ మాట్లాడుతూ సాన్వి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌తో పాటు డిఫెన్స్ ఉద్యోగాలకు సిద్ధమవుతూనే ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడంతో పాటుగా ఐఐటి వంటి పోటీ పరీక్షల్లో కూడా ప్రతిభ కనబరచడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ జనార్దన్, నవీన్ జగదీశ్వర్, మమత పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ కళాశాల టాపర్‌గా గడ్డం సాయిప్రియ



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్ గా గడ్డం సాయి ప్రియ నిలిచింది. మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదు వుతున్న గడ్డం సాయి ప్రియ 1000 మార్కులకు గాను 912 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. కాగా, టా పర్ గా నిలిచిన గడ్డం సాయి ప్రియను కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిఎల్ఎన్ రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## సత్తాచాటిన ఢిల్లీ జూనియర్ కళాశాల





**ప్రజాపక్షం/కొత్తపల్లి:**రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటి అత్యుత్తమ ఫలితాలను నమోదు చేసినట్లు చైర్మన్ సతీష్‌రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో 467, 466, 465 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 990, 989 మార్కులు అదే విధంగా మొదటి సంవత్సరం సీఈసీలో 488 మార్కులు, ద్వితీయ సంవత్సరం సీఈసీ 942 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సత్తాచాటినట్లు స్పష్టం చేశారు. అనంతరం కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.



## గాయత్రి కళాశాల విజయకేతనం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం బై.పి.సి. నిర్మల్ సానియా మొహవిన్ కి 440 గాను 436 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, దాతియా షిఫా 427/440. బి వంశిక 420/440 మార్కులను సాధించింది. వీటితోపాటు అలాగే యం.పి. సి లో కె అమృత్ కి 470 గాను 464 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, శ్రీ హర్షిని 457/470, వందన 455/470 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో హర్ష 1000 మార్కులకుగాను 974 సాధించారు బైపీసీ విభాగంలో స్పందన 1000 మార్కులకు 962సాధించారు,వీటితోపాటు ఎంపీసీలో బి. అజయ్ 966 /1000, మేకల ఉమా 942 /1000.టి.వెంకటసాయి 932 /1000 మార్కులు సాధించారు. విద్యార్థులను ఎల్లంకి శ్రీనివాస్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

## విద్యార్థినికి అభినందన



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం రోజున వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జూ నియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు .ద్వితీయ సంవత్సరంలో 104మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 76శాతం ఉత్తీర్ణతతో మంచి ప్రదర్శన కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ ఏనుగు మల్లయ్య తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను నార్ల రోషిని 929 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని నార్ల రోషిని ని కళాశాల ప్రిన్సిపాల్ ఏ మల్లయ్య సీనియర్ అధ్యాపకులు ఎం రమేష్ అభినందించారు.

# అన్ని విభాగాల్లో 'ఆల్ఫోర్స్' జయభేరి









**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్జ్ జూనియర్ కళాశాలలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించారు. సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను జె.అంజనా 997 మార్కులు సాధించి రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచింది. 11మందివిద్యార్థులు 990ఆ పై మార్కు లు సాధించారు. ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు కె.రుత్విక్ 996 రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలవగా పి.శ్రీనిత్య రెడ్డి 995, యం.రుత్విక 995, ఎ.లక్ష్మి ప్రసన్న 995, ఎస్.సేవిత 994, వి.రుషికేష్ 994, ఎం. అక్షత 994, వి.సాహితి 994,ఎస్.కార్తికేయ 994, జి.లక్ష్మి ప్రసన్న 994, కె.వర్షిణి994, యం.కీర్తి 994 మార్కులు సాధించిఉన్నత స్థానంలో నిలిచారు. 128 మంది విద్యార్థులు 990 ఆపై మార్కులు సాధించడం విశేషం. 900 ఆ పైమార్కులను 2293మంది విద్యార్థులు సాధి ంచారు. ఎంఈసీ విభాగంలోనూ వెయ్యి మార్కులకు గాను వి.అక్షయ్వర్ధన్ 988, వి.రిషీత 988 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎస్.లహరి 468 హప్స హస్నాన్ 468, తహూరా నూర్ 468,టి.అన్విత రెడ్డి 468, సిహెచ్ అమతౌరాజ్ 468, పి.కీర్తి శ్రీ 468, జె.ప్రసూనాశ్రీ 468, ఎన్.క్రిష్ణవేణి 468, జి.తరుణ్ 468 డి.నాగాసాగర్ 468, జె.ప్రణవ్ 468, జి.సూర్యప్రకాష్ 468, ఎ.శశివర్ధన్ రెడ్డి 468, ఎల్.హాసిని 468, యం.శ్వేత 468, కె.పల్లవి 468, కె.అనుపవ 468, ఎ.నిచిత 468, జి.తరుణ్ 468, జి.లక్ష్మి ప్రియ 468, మొత్తం 20 మంది విద్యార్థులు 468 మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 66 మంది విద్యార్థులు 467 మార్కు లు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని పెంచారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను నభలాతరీమ్ 438, జోహ మహవీష్ 438, సామాపిరదోష్ 438 మార్కులు సాధించారు. 10 విద్యార్థులు 437 ఆపై మార్కులు సాధించారు. ఎంఈసీలో 500 మార్కులకు గాను ఆర్.చిద్విలాస 491,సిఈసీలో 500 మార్కులకు గాను పి.భవజ్ఞ 493 మార్కులు సాధించారు. అత్యుత్తమ విద్య ద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని, నాణ్యమైన బోధన ద్వారా అద్భుత ఫలితాలు సృష్టించవచ్చనడానికి ఇంటర్ ఫలితాలే నిదర్శనమన్నారు.ఇటీవల ప్రకటించబడిన ఐఐటి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగారాణించారని, రాబోయే నీట్, ఎంసెట్ ఫలితాలలోనూ అఖండ విజయం సాధిస్తారని ప్రగాఢంగా విశ్వసించారు. విద్యార్థులను, వారి తల్లి దండ్రులను అభినందించారు.

## పేదల పక్షాన నిరంతర పోరాటం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



**ప్రజాపక్షం / జమ్మికుంట :** అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పేదలపక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల సిపిఐ పదవ మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యలపై ఉద్యమ పోరాటాలు చేస్తున్న కమ్యునిస్టులకు అండగా నిలవాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుటకు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సిపిఐ నిరంతరం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని, మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడి లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, పెన్షన్స్ పెంపు, రైతుల రుణమాఫీ తదితర హామీలను నెరవేర్చాలని, లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జమ్మికుంట మండల సిపిఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గజ్జి అయిలయ్య, సహాయ కార్యదర్శిగా గరిగె రాములు, శీలం రాజేందర్, 11 మందిసభ్యులతో కార్యవర్గం ఎన్నుకున్నారు.ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కళ్యాణ్, మహిళా సమాఖ్య నాయకురాలు శారద, ఐల రాజేందర్, శ్రీరాములు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నవారిని విస్మరిస్తే చర్యలు

### జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి :** వయో వృద్ధులైన కన్నవారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బి.సత్యప్రసాద్ హెచ్చరించారు.మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు2007 రూల్స్ 2011 లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను,కరపత్రాలను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందించారు.చట్టానికి సంబంధించిన పోస్టర్లు అంటించడం,కరపత్రాలు పంచడం ,ఫ్లెక్సీలతో అందరికీ అవగాహన కలుగుతుందన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు సూచనలతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టాస్కా ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్‌రెడ్డి,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుపి.ఆశోక్‌రావు, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,దేవేందర్ రావు, ఎం.డి.ఇక్బాల్,నారాయణ,కొండాపూర్‌యాకూబ్ ఉన్నారు.

## అత్యుత్తమ మార్కులతో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫస్టియర్‌ఎంపిసిలో ఆర్.స్పందన 460 మార్కులు, ఎ.జెస్సికా షర్లిన్ 460 మార్కులతో మండల టాఫర్లుగా నిలిచారు. అదేవిధంగా కె. సింధూజ 459, ఎ. అక్షయ 454, కె. జన్విత 452, ఇ. నేహ 451 మార్కులు సాధించారు. బై పిసిలో ఎం.నిహారిక 432,ఎ. అక్షిత 424, పి.అంజలి 415 మార్కులు సాధించారు.సిఇసిలో జె. అక్షయ 399, వి.గీతిక 363 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో జి. అశ్విత 964, ఆర్. శ్రావణి 948, డి.కీర్తన 919, డి.సిరి 900, బైపిసిలో బి. సుష్మిత 906, పి.అంజలి 894, సిఇసిలో ఎ. జాహ్నవి 938, డి. నవ్య 878, శ్రీవల్లి 863 మార్కులు సాధించారు. అదేవిధంగా ముత్తారం కెజిబివి విద్యార్థులు సెకండియర్ సిఇసిలో 912, ఎంపిడబ్ల్యూహెచ్ సెకండియర్ లో ఐలి అమూల్య 962 మార్కులు సాధించారు. ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్ సిఇసిలో సిహెచ్ శివకుమార్ 428, ఫస్టియర్ బైపిసిలో దామ శ్రీవిద్య 420, సెకండియర్ బైపిసిలో ఎల్లె హర్షిత 800 మార్కులు సాధించారు. వీరిని అధ్యాపకులతో పాటు, విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు అభినందించారు.

## ఘనంగా ధరిత్రి దినోత్సవం



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** భూతాపం నివారించడానికి చెట్ల పెంపకమే శరణ్యమని హెచ్ ఎం వెంగల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మానవుని స్వార్థం కోసం ప్రకృతిని వినాశనం చేస్తూ, భూతాపాన్ని పెంచుతున్నామని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటకుండా,వర్షాభావ పరిస్థితులు తలెత్తకుండా, భూమి వేడెక్కకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు పెంచాలని సూచించారు. అనంతరం చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, కవిత పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇంటర్ ఫలితాలలో ఇల్లందకుంట మండలంలోని మోడల్ కాలేజీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డి.అయిలయ్య పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపిసికి చెందిన వై.రామ్ చరణ్ తేజ వెయ్యి మార్కులకు గాను 943, బి.శృతి 732 మార్కులు సాధించగా బైపికి చెందిన ఆర్.ఉషశ్రీ 893, టి.పల్లవి 774 మార్కులు, సిఈసికి చెందిన జి.అమృత 665 మార్కులు సాధించారని, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపిసికి చెందిన బి.మౌనిక 470 మార్కులకు గాను 411, బి.హరినిత 400 మార్కులు సాధించగా బైపిసిలో వై.సూర్యతేజ 440 మార్కులకు గాను 391 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం మంగళవారం అభినందించారు.

## సాదా బైనామా దరఖాస్తులకు భూభారతితో పరిష్కారం

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పు డూ సిద్ధంగా ఉంటారని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, కమాన్‌పూర్ తహసిల్దార్ వాసంతి, రైతు లు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ జూనియర్ కళాశాల ప్రభంజనం





**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల & జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ ,ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు అన్నారు .జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండియర్ లో 119 మంది విద్యార్థులు పరీక్ష రాయగ 107 మంది ఉత్తీర్ణులైనారు.ఉత్తీర్ణత 90 శాతం వచ్చిందని వారు తెలిపారు .అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కుల గాను 989 మార్కులతో కాలేజ్ టాపర్ గా ,మామిడిపల్లి హన్సిక 988 ,ఎనుగందుల వైష్ణవి 978 మార్కులు సాధించారు .అదేవిధంగా బైపిసి రెండవ సంవత్సరం గొర్రె స్పందన 1000 మార్కులకు గాను 943 ,మ్యాదవరం దీక్షిత 902 మార్కులను సాధించారు .సి ఈ సి రెండవ సంవత్సరం వడ్లకొండ మయూరి 1000 మార్కులకు 961 ,ఎస్సపల్లి స్ఫూర్తి 942 ,పడాల పల్లవి 935 మార్కులను సాధించారు.మొదటి సంవత్సరం ఎంపీసీలో బంక వైష్ణవి 470 మార్కులకు464, నాగపురి శివాని 463, గుర్రం హర్షిత 460 మార్కులను సాధించారు .బైపిసి మొదటి సంవత్సరంలో పన్యాల మయూరి 430 మార్కులకు గాను 412 ,కొల గాని అభిసారిక 385 మార్కులను సాధించారు.సిఈసి మొదటి సంవత్సరం ఏండ్ల జ్యోతిక 500 మార్కులకు గాను 434 ,జెల్లా వైష్ణవి 432 ,చెవుల మేఘన 417 మార్కులు సాధించారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపకులు,వారి తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని గొప్ప ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.





## కెజిబివీలో సత్తాచాటిన విద్యాకుసుమాలు



**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండల కేంద్రం కేశవపట్నంలోని కెజిబివీ విద్యార్థినులు ఇంటర్మీడియట్ విద్యలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఎంపిసిలో కె.హాసిని 960 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. బైపిసిలో ఎ.అక్షయ 949 ఉత్తమ మార్కులతో టాపర్ స్థానం సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో పి.స్వాతి 460, బైపిసిలో కె.శరణ్య 428 ఉత్తమ మార్కులను సాధించడం పట్ల మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రశంసించారు.



### ఆదర్శ పాఠశాలలో.



మండల కేంద్రం కేశవపట్నంలోని ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో నాభా మహమ్మదీ 982 అత్యుత్తమ మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ స్థానంలో రొంటాల 934 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో బుర్ర వర్షిని 463 అత్యుత్తమ మార్కులను సాధించి మండల టాపర్ కైవసం చేసుకుంది. శనిగరపు భవ్యశ్రీ 459 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.





బైపిసిలో పిజ్జా 422 ప్రథమ స్థానంలో, చౌడమల్ల కృతిక 406 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ వి.సరిత జ్ఞాపికలను అందజేసి ప్రశంసించారు.

## రైతులను ఇబ్బంది పెట్టొద్దు



**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** యాసంగి పంట కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ధాన్యం కొనుగోలుపై సంబందిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుం డా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఇప్పటివరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుండి 16వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. డిఆర్‌డివో శేషాద్రి, డిఏవో అఫ్జల్‌బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ ఉన్నారు.

## కార్మికుల సమస్యలు పట్టవా?



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 4వ మహా సభలు మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ మహాసభలకు హాజరైన ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం కు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని 1025 నెంబర్‌లో గల భవన నిర్మాణ కార్మిక సంఘానికి నిధులు మంజూరు చేయాలని, పవర్‌లూం కార్మిక సమస్యలు అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటియూసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు వినతి పత్రం అందజేశారు. 55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 5వేల పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్ ఫైల్స్ ఇవన్నీ సమస్యలు ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లాలని కోరారు.



# స్థానికం

REGIONAL NEWS

కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తాలు లేకుండా యంత్రాల ద్వారా శుభ్రం చేసి తూకం వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు. మంగళవారం వెల్దుర్తి మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. రైతులు ధాన్యాన్ని శుభ్రం చేయడానికి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని శుభ్రం చేయడం వల్ల రైతులకు లాభం కలుగుతుందని పాల్గొన్న ధాన్యాన్ని తూకం వేస్తే లారీ ధాన్యానికి 8 నుంచి 10,000 వరకు నష్టం వస్తుందన్నారు. ప్రతి రైతు ధాన్యాన్ని ఆరబోసి కాలు లేకుండా శుభ్రం చేసి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో 489 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికే చాలా కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నారని, మరికొన్ని కేంద్రాలకు హమాలీలు ఆలస్యంగా రావడం వలన ధన్యం తూకం ప్రారంభమవుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కేంద్రాల నిర్వహకులకు ఆదేశించామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఏపీఎం శంకరయ్య, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

## భూసమస్యలకు పరిష్కారం

### 'భూభారతి' అవగాహన సదస్సులో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని సిర్పూర్ యు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై రైతులకు ఏర్పాటు చేసన అవగాహన కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ చట్టంలో పొంది పరిచిన అంశాలు, హక్కులను రైతులు తెలుసుకోవాలని, తద్వారా సమస్యల పరిష్కారానికి మార్గాలు లభిస్తాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలపై చాలా దరఖాస్తులు వస్తున్నాయని, ఇకముందు అలాంటి అవసరం లేకుండా చాలా సమస్యలు తహసీల్దార్ కార్యాలయంలోని పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. శాసనమండలి సభ్యులు దండే విట్టల్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ధరణి చట్టం వల్ల రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయారని, అయినా వారి సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. భూభారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఈ చట్టంలో అప్పీలు వ్యవస్థ, సాదా బైనమాల పరిష్కారం, పార్ట్ బి లో ఉన్న పెండింగ్ భూముల పరిష్కారానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ చట్టంలోని అంశాలపై రైతులు అవగాహన చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడండి..

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విద్యాశాఖ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక గౌతమ్‌నగర్ లో విద్యాశాఖ మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రయివేటుకు ధీటుగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఓ అశోక్, ఎంఇఓ వెంకటనారాయణ, ఎఇ ఉదయ్ కిరణ్, కాంట్రాక్టర్ యాదగిరి, నాయకులు, మాయావర్ సాయి, రంజిత్, సంతోష్, తదితరులున్నారు.



## కార్పొరేట్ స్థాయిలో 'కస్తూర్బా' ప్రతిభ

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా కస్తూర్బా విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య మాట్లాడుతూ మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో 445 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 78.43 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 441 మంది విద్యార్థులు హాజరుకాగా 86.85 శాతం ఉత్తీర్ణులయ్యారు. కెజిబివి మందమర్రి విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని విద్యార్థులను, ఉపాధ్యాయులను డిఇఓ అభినందించారు.

## సత్తాచాటిన 'లక్షెట్టిపేట' బాలికలు

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట :** లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ ఫలితాల్లో విజయం సాధించింది. కళాశాల ప్రిన్సిపల్ కె.రమా కళ్యాణి తెలిపిన వివరాల ప్రకారం, మొదటి సంవత్సరం ఎంపిసిలో 86 శాతం, బైపిసిలో 88 శాతం, ఒకేషనల్ విభాగంలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండవ సంవత్సరం ఎంపిసి, బైపిసి, ఒకేషనల్ విభాగాల్లో వరుసగా 100 శాతం, 94 శాతం, 96శాతం ఫలితాలు వచ్చాయి. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ కె.మహేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.

## రాష్ట్రంలోనే కొమురం భీం జిల్లా రెండవ స్థానం.. బాలికలదే పైచేయి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఇంటర్ ఫలితాల్లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రాణించడంతో రాష్ట్రంలోనే 75.46 శాతంతో రెండో స్థానంలో నిలిచారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 70.49 శాతం, ద్వితీయ సంవత్సరం 79.52 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు డిఐఇఓ కల్యాణి తెలిపారు. మొత్తం 9676 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు.మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభంకానునట్లు తెలిపారు.

## తిర్యాణి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 90శాతం ఉత్తీర్ణత



**ప్రజాపక్షం/తిర్యాణి :** ఇంటర్ ఫలితాల్లో తిర్యాణి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 90 శాతం, ప్రథమ సంవత్సరంలో 71 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు తెలిపారు. మొత్తం 91 మంది ప్రథమ సంవత్సర విద్యార్థులకు గాను 61 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసి విద్యార్థిని గున్నాల పూజిత 990 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు అభినందించారు.

## దిలావర్పూర్ కెజివిబి ఇంటర్‌లో విద్యార్థుల ప్రభంజనం




**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో నిర్మల్ జిల్లాలోని దిలావార్పూర్ మండలంలో గల కేజీబీవీ జూనియర్ కాలేజీ వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పి.శైలజ ఎంపీసీలో 470 మార్కులకు గాను 423 మార్కులు,కే.అలేఖ్య 426 మార్కులు,బి.అర్చన బైపీసీలో 427 మార్కులు,కే.అలేఖ్య 426 మార్కు లు సాధించడం జరిగింది.90శాతం విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారని,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎస్.మీనాక్షి 1000 మార్కుల గాను 915 మార్కులు,ఎల్ దీక్షిత 906 మార్కులు,బైపీసీ లో కె.పూజ 946 మార్కులు ఏ సవిత 933 మార్కులు.సాధించారని అలాగే 900 పైన మార్కులు 90 శాతం మంది విద్యార్థులకు వచ్చాయని స్పెషల్ ఆఫీసర్ అపర్ణ తెలిపారు.

## 'దీక్ష' విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని కళాశాల పిన్సిపాల్ సిహెచ్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాలలో జి.శ్రీనిత్య 467,ఇక్ర నూరిన్ 466,మహిసూర్ పిర్దోస్ 462,నిఖిల్ 461,బైపీసీబీ భాగంలో సామీహ సదా 435,పాతిమా ఉన్ని సాబేగం 427,దీపిక 424,అక్షయ 424,సీఈసీలో రింజిమ్ 488,నీరు కున్వర్ 480,ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో రోహన్ 991,ఐశ్వర్య 982,కృష్ణ 981,బైపీసీ విభాగంలో గంగోత్రి 993,సోహ ఫాతిమా 987,అంకుష్ 981,సిఈసి విభాగంలో 977 మార్కులు సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులనుఅభినందించారు.

## 'స్నేహ' విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట స్నేహ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో రుతుశ్రీ 467/470మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాదించారు. బైపిసి ద్వితీయ సంవత్సరంలో అంచల్‌సింగ్ 982/1000 మార్కులతో డివిజన్‌లో ప్రథమ స్థానం సాదించారు. సిఈసి ప్రథమ సంవత్సరంలో పి.శ్రీహరి 452/500 మార్కులతో డివిజన్‌లో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఎంపీసీ విభాగంలో రెండవ సంవత్సరంలో లహరి 975/1000 మార్కులతో డివిజన్‌లో ద్వితీయ స్థానం సాధించారు. సీఈసి రెండవ సంవత్సరంలో పి.విష్ణు 915/1000 డివిజన్ ప్రథమ ర్యాంకు, బైపిసి మొదటి సంవత్సరంలో ఎస్.శివాని 426/440 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ వలిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

## 24న బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రజతోత్సవ వేడుకలు

### ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం /బాన్సువాడ :** బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24న నిర్వహించే రజతోత్సవ వేడుకలను పూర్వ విద్యార్థులు, అందరు కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1998లో కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు.25 సంవత్సరాలుగా కళాశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా రజతోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి, బీర్కూర్ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ దుర్గం శ్యామ నార్ల సురేష్ గుప్తా, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్, వెంకన్న గుప్తా పాల్గొన్నారు.

## గట్ల పంచాయతీలు లేని జిల్లాగా సంగారెడ్డి

### భూభారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** నూతన భూ భారతి చట్టంతో రైతులకు గట్ల పంచాయతీలు లేని జిల్లాగా సంగారెడ్డిని తీర్చిదిద్దాలని భూ భారతి చట్టం అవగాహన సదస్సులు కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం కంగ్టి ,కల్హేర్ ,మండలాల్లో భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, అదనపు కలెక్టర్ మాధురిలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు . భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14 ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబందిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు ,సీసీఎల్ఏ కు అప్పిల్ చేసుకోవచ్చని ఈ చట్టంలో కొత్తగా ల్యాండ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి కలక్టర్‌కు అధికారాలు కల్పించారని తెలిపారు. నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేస్తూ రైతు ప్రయోజనాలను కాపాడుతుందన్నారు. ఏకకాలంలో ఋణమాఫీ, జరిగిందని నారాయణఖేడ్ నియోజకవర్గానికి 250 కోట్ల రూపాయల వరకు రుణ మాఫీ జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా రైతులకు అనేక సౌకర్యాలు కల్పించి రైతును రాజుగా చూడడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడు సిద్దంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీ అశోక్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అదికారులు రైతులు ,రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి వేదిక భూభారతి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** భూ సమస్యల పరిష్కారానికి వేదిక భూభారతి నూతన ఆర్వోఆర్ 2025 చట్టమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 25, అవగాహన సదస్సును మంగళవారం శంకరంపేట (ఏ) మండల కేంద్రంలో రైతువేదికలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డిఓ రమాదేవి, మండల ప్రత్యేక అధికారి ఆర్అండ్‌బి ఈ సర్దార్ సింగ్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విఠల్ రెడ్డి, సంబంధిత రైతులుతో కలిసి కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

**రేగోడు** : మండల పరిధిలోని రైతు వేదికలో భూభారతి పోర్టల్ అమలులో భాగంగా మండలం రేగోడు గ్రామం రైతు వేదిక లో భూభారతి ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వార అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు ఎలాంటి గొడవలు లేకుండా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు

**ప్రభుత్వ అసుపత్రి తనిఖీ...**రేగోడు ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ రాహుల్ రాజ్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు అనంతరం మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విధుల్లో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, తహసీల్దార్ దత్తారెడ్డి, వ్యవసాయ అధికారి జావిద్, ఎంపీడీవో సీతారావమ్మ, ఎస్సై పోచయ్య, వైద్య అధికారి శ్వేత, వికాస్ తదితరులు పాల్గొనారు .

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. సోమవారం మండల పరిధిలోని పాపన్నపేట, కొత్తపల్లి, ఎనికెపల్లి, లక్ష్మీ నగర్, పొడిచనపల్లి, శానాయిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి, సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. అదే విధంగా ఎక్కువ రోజుల వరకు ధాన్యాన్ని కేంద్రాల్లోనే పెట్టుకోకుండా నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, లారీలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట నాయకులు శ్రీకాంతప్ప, ఆకుల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, నీలకలా క్షప్ప, ఆరేపల్లి రాజశేఖర్, నరేందర్ గౌడ్, కిష్టయ్య, ఏపీఎం సాయిలు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిచెనులో పోలీసుల కార్డన్ సెర్చ్


### 30 వాహనాలకు జరిమానా, ఇద్దరిపై ఎక్సైజ్ కేసులు



**ప్రజాపక్షం/ కాసిపేట, మందమర్రి :** అనుమానాస్పద వ్యక్తులు, ఆశ్రయం కల్పించవద్దని, అపరిచితులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కాసిపేట మండలంలోని కోమటిచెను గ్రామంలో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ సూచనలతో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (కార్డన్ సెర్చ్)నిర్వహించారు. కార్యక్రమంలో కాసిపేట, దేవపూర్, రామకృష్ణాపూర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు తీరుపై రైతుల రాస్తారోకో

**ప్రజాపక్షం/కోటగిరిః** ధాన్యం కొనుగోలు తీరును నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం రైతులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కోటగిరి మండలం ఎత్తొండ సహకార సంఘం పరిధిలోని రైతులు, గన్నీ సంచులు, హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. కొనుగోలు కేంద్రంలో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని వారు ఆరోపించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించడంతో రాస్తారోకోను విరమించారు.



## ఇంటర్ ఫలితాలలో దిలావర్పూర్ జూనియర్ కాలేజి ఉత్తమ ఫలితాలు

**ప్రజాపక్షం/దిలావర్ పూర్:** దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు మంగళవారం రోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పి.సుదర్శన్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో ఉత్తీర్ణత 94 శాతం,ద్వితీయ సంవత్సరంలో 88 శాతం వొకేషన్ విభాగంలో మొదటి సంవత్సరంలో 78 శాతం ద్వితీయ సంవత్సరంలో 96 శాతం అని తెలిపారు.ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య 90 రోజుల యాక్షన్ ప్రణాళిక రూపొందించడం వల్ల మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందని ఈ యాక్షన్ అమలు చేయడంలో అధ్యాపకులు విశేషమైన కృషి చేశారని ఈ సందర్భంగా అధ్యాపకులను కూడా అభినందించారు.మా కళాశాల అత్యధిక మార్కులు సాధించిన ఆణిముత్యాలు ద్వితీయ సంవత్సరం అన్నారు.రెండవ సంవత్సరం ఫలితాలలో ఎం.పి.సి కె.సాయికుమార్ 937,ఎస్.అమూల్య 856 కాగా బైపిసి లో యం.సువర్ణ 848,ఎన్.శృతి 806,సి.ఇ.సిలో ఎస్‌కె.పర్వీన్ 761,ఎన్,మానస 704,ఎఆండ్ టి లో డి.ముత్యం 886,జె.భూమేష్ 827,మొదటి సంవత్సరంలో ఎం.పి.సి బి.నవీన్ 416,బైపిసీ పి.జ్ఞానేశ్వరి 362,సిఇసి బి.విష్ణువర్ధన్ 388 ఆర్ అండ్ టి డి. వంశీ 466 ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు.

## 'సత్య సాయి' ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రభంజనం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి 2025 పరీక్ష ఫలితాలను మంగళవారం రోజు విడుదల ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఒకేషనల సత్య సాయి కాలేజ్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు.జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వరుసగా కంప్యూటర్ సైన్స్ నందు కుచర్ల అక్షయ 477/500, ఎలక్ట్రికల్ టెక్నిషియన్ నందు రాథోడ్ శ్రీకాంత్ 471/500 ఎంపిహెచ్ డబ్ల్యు కోర్సు నందు రాథోడ్ పూజ 469/500,మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నందు రాథోడ్ కాజల్ 466/500 మార్కులతో రాష్ట్ర ర్యాంకులతో ముందున్నారు.రెండవ సంవత్సరం విద్యార్థులకు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ నందు గడివే మాధవ్ 968/1000 ఎం.పి.హెచ్ డబ్ల్యు,జాదవ్ సునీత,935/1000,మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నందు బుష్రా ఖానమ్ 914/1000 కంప్యూటర్ సైన్స్ నందు వన్నెపెన్నే వైష్ణవి 906/1000 రాష్ట్ర ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా సత్యసాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ చిలవేరి సురేష్ బాబు,మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరించిన విద్యార్థులను అభినందించారు.సత్య సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల రాష్ట్ర ర్యాంకులు సాధించడంతో ఎప్పుడూ ముందుంటుందని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ర్యాంకులు సాధించిందని గర్వంగా తెలియజేశారు.సత్య సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లాల విజయరామరాజు మాట్లాడుతూ మా సత్య సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం మా రికార్డులను మేమే బ్రేక్ చేసుకుంటున్నాము అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ చిలవేరి మురళీకృష్ణ తో పాటు,అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లాలో 61.52 ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో మెదక్ జిల్లా 61.52 ఉత్తీర్ణత సాధించింది. జిల్లావ్యాప్తంగా మొత్తం 5,572 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,428 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారు. ఇందులో బాలురు 2,899 మంది పరీక్షలకు హాజరు కాగా 2,266 పాస్ అయ్యారు. బాలికలు 3,185 మంది పరీక్షకు హాజరు కాగా 2,162 మంది ఉత్తీర్ణత సాదించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా రాష్ట్ర వ్యాప్తంగా మెదక్ జిల్లా ఇంటర్ ఫలితాల్లో వెనకబడి ఉంది.

# క్రీడ

## నా కుమారుడిని క్రికెటర్‌ను మాత్రం చేయను

యువరాజ్ సింగ్



రాజకీయాలు, సినిమాలు, వ్యాపారంలోనే కాదు క్రికెట్‌లో వారసత్వం మామూలే. దిగ్గజ, మాజీ ఆటగాళ్ల సంతానం క్రికెటర్లుగా మారడం చూశాం. అయితే.. వాళ్లలో కొందరు విజయవంతం కాగా.. మరికొందరు రెండు మూడు మ్యాచ్‌లకే పరిమితం అయ్యారు. అయినా సరే ప్రతి మాజీ ప్లేయర్ తమ పిల్లల్ని తమలా మైదానంలో చూడాలని ఆశ పడుతుంటారు. కానీ, యువరాజ్ సింగ్ మాత్రం తన కుమారుడిని మాత్రం క్రికెటర్‌ను చేయాలనుకోవడం లేదట. ఈ విషయాన్ని యూవీనే స్వయంగా చెప్పాడు. అందుకు కారణం ఏంటో కూడా వివరించాడు. టీమిండియా గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకడైన యువరాజ్ ఈ మధ్యే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడాడు. ఈ సందర్భంగా మీ అబ్బాయిని క్రికెటర్ చేస్తారా? మొదటి కోచ్ మీరే అవుతారా? అనే ప్రశ్నలకు ఈ మాజీ ఆల్‌రౌండర్ ఆసక్తికర సమాధానమిచ్చాడు. 'ఈ రోజుల్లో క్రికెట్‌కు ఆదరణ మరింత పెరిగింది. అయితే.. నేను మాత్రం నా కుమారుడు ఓరియన్‌ను క్రికెటర్‌గా చూడాలని అనుకోవడం లేదు. నా తండ్రి యోగ్‌రాజ్ సింగ్ నాకు కోచింగ్ ఇచ్చినట్టు నేను మావాడికి శిక్షణ ఇవ్వాలనుకోవడం లేదు. మా అబ్బాయి వేరే ఏదైనా కెరియర్ ఎంచుకుంటే బాగుంటుందని భావిస్తున్నా. ఎందుకుంటే .. ప్రస్తుత కాలంలో క్రికెట్ ఆడే పిల్లలపై ఎంతో ఒత్తిడి ఉంటోంది. అంతేకాదు ప్రతి పిల్లాడు తమ తండ్రి వారసత్వాన్ని తలచుకుంటూ ఉంటారు. ఒకవేళ ఒరియన్ క్రికెటర్ అవ్వాలనుకుంటే మాత్రం నేను అడ్డుపడను. అతడికి సంపూర్ణంగా సహకరిస్తాను' అని యూవీ వెల్లడించాడు.

## మర్క్‌రమ్, బదొని మెరుపులు

ఢిల్లీ లక్ష్యం 160

లక్నో 6 వికెట్ల కోల్పోయి 159 పరుగులకే పరిమితమైంది



సొంతగడ్డపై లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్లు దంచేశారు. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (52) హాఫ్ సెంచరీతో గర్జించగా.. మిచెల్ మార్ష్ (45) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అయితే.. పవర్ ప్లే తర్వాత పుంజుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్లు లక్నోను కట్టడి చేశారు. ముకేశ్ కుమార్ (4–33) ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి లక్నోను దెబ్బకొట్టాడు. అయితే.. ఇంప్యాక్ట్ ప్లేయర్ ఆయుష్ బదొని (36), డేవిడ్ మిల్లర్ (14 నాటౌట్)లు డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడారు.ముకేశ్ వేసిన 20వ ఓవర్లో బదొని బౌండరీతో స్కోర్ 150కి చేరింది. అదే ఓవర్లో మరో రెండు ఫోర్లు రావడంతో, లక్నో ప్రత్యర్థికి 160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. సొంతగడ్డపై లక్నోసూపర్ జెయింట్స్ శుభారంభాన్ని సద్వినియోగం చేసకోలేకపోయింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు మర్క్‌రమ్(50), మిచెల్ మార్ష్(32)లు చెలరేగి ఆడారు. ముకేశ్, స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీలతో విరుచుకుపడ్డారు. వీళ్లిద్దరి జోరుతో పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 51 రన్స్ కొట్టింది లక్నో. 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదిన మర్క్‌రమ్ జోరు పెంచే క్రమంలో చమీర బౌలింగ్‌లో ఔటయ్యాడు. స్టబ్స్ స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. 87 వద్ద తొలి వికెట్ కోల్పోయిన లక్నోకు స్టార్క్ డేంజరస్ నికోలస్ పూరన్(9)ను వెనక్కి పంపి మరో షాకిచ్చాడు.

ముకేశ్ ఇక తనవంతు అన్నట్లు ఒకే ఓవర్లో అబ్దుల్ సమద్(2), మార్ష్‌ను ఔట్ చేసి లక్నోను దెబ్బతీశాడు. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్గా వచ్చిన ఆయుష్ బదొని(36) డేవిడ్ మిల్లర్(14 నాటౌట్)లు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. డెత్ ఓవర్లలో ధాటిగా ఆడి స్కోర్ 150 దాటించారు. ముకేశ్ వేసిన 20వ ఓవర్లో రెచ్చిపోయిన బదొని హ్యాట్రిక్ ఫోర్లు సాధించాడు. కానీ, నాలుగో బంతికి బౌల్డయ్యాడు. పంత్(0) సైతం బౌల్డ్ కావడంతో, లక్నో 159కే పరిమితమైంది.

## తల్లైన గుత్తా జ్వాల!

భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ గుత్తా జ్వాల తల్లైంది. పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఆమె భర్త, తమిళ హీరో విష్ణు విశాల్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 'మాకు ఆడపిల్ల పుట్టింది. ఆర్యన్ ఇప్పుడు అన్నయ్య అయ్యాడు. మా నాలుగో పెళ్లి రోజే కూతురు పుట్టడం చాలా సంతోషంగా ఉంది. మాకు దేవుడు ఇచ్చిన బహుమతిగా భావిస్తున్నాం. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదం కావాలి'అని ఎక్స్ వేదికగా పాప ఫొటోను పంచుకున్నారు. ఇప్పటికే విష్ణు విశాల్‌కు ఆర్యన్ అనే ఒక కొడుకు ఉన్నాడు. ఈ స్టార్ కపుల్‌కు ఇరు రంగాల ప్రముఖులు, అభిమానులు విషెస్ చెబుతున్నారు. సుదీర్ఘ కాలం ప్రేమించుకున్న జ్వాలా విష్ణు 2021న ఏప్రిల్ 22న పెళ్లి చేసుకున్నారు. నాలుగేళ్ల తర్వాత సరిగ్గా ఇదే రోజు పాప పుట్టడంతో ఎంతో ప్రత్యేకమని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.



## ఎఐ చిత్రాలకు కూడా ఆస్కార్ అవార్డు!



సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది. ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది. చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటుందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీపడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది. ఇక అకాడమీ 'స్టంట్ డిజైన్' జాబితాలోనూ అవార్డులు ఇవ్వనున్నట్లు ఇటీవల అధికారికంగా వెల్లడించిన విషయం తెలిసిందే. 2027 నుంచి విడుదల కానున్న చిత్రాలను ఈ జాబితాలో ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు.

# రీల్

## డిజాస్టర్ అని అప్పుడు డిక్లేర్ చేయండి

– నాని




సినిమా బాగున్న కూడా కొన్ని వెబ్‌సైట్‌లు కావాలని నెగిటివ్ ప్రచారం చేస్తున్నాయని.. టాలీవుడ్‌లో రివ్యూలు బ్యాన్ చేయాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. తాజాగా ఇదే విషయంపై కథనాయకుడు నాని స్పందించాడు. నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మేకర్స్ ప్రమోషన్స్‌లో షురూ చేశారు. ఇందులో భాగంగానే వరుసగా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు నాని. తాజాగా ఒక ఇంటర్వ్యూలో నానిని.. సినిమా విడుదల కాగానే రివ్యూలు ఎందుకు అని ఈ మధ్య అంటున్నారు. దీనిపై మీ స్పందన ఏంటి అని అడుగగా.. నాని మాట్లాడుతూ.. సినిమాలకు రివ్యూలు ఇచ్చేవారు ఒకరోజు ఆగమని చిత్రయూనిట్‌లు చెబుతున్నాయి. వాళ్లు ఎందుకు ఆగుతారు. దీనిని ఒక్కరోజు లాగవచ్చు.. లేదా రెండు రోజులు లాగవచ్చు.. కానీ చెప్పాల్సింది మాత్రం ఆపరు. ఇంతకుముందు అంటే సోషల్ మీడియా లాంటివి లేవు. కానీ ఇప్పుడు ఏం చేసిన తెలుస్తుంది. కానీ రివ్యూలు ఇచ్చేవాళ్లు కూడా.. నాకు నచ్చలేదని చెప్పకుండా.. ప్రజలకు నచ్చట్లే అని చెప్పడం కరెక్ట్ కాదు. అందుకు నాకు నచ్చలేదని చెప్పండి. మీరు చెప్పింది 10 రోజుల్లో జరిగితే అది డిజాస్టర్ అని డిక్లేర్ చేయండి.

## 'డ్రాగన్'.. వేట మొదలు



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూ.ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్‌నీల్ మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలవగా.. ఎన్టీఆర్ తాజాగా ఈ చిత్ర షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. కర్ణాటకలోని మంగళూరులో ఈ చిత్ర షూటింగ్ జరుగుతోంది. ప్రత్యేకంగా వేసిన పోర్ట్ సెట్‌లో ఈ చిత్ర షూటింగ్ జరుగుతోంది. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను ఇందులో చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ నాలుగు రోజుల పాటు జరగనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ పెట్టేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## గీత కార్మికుల సమస్య పరిష్కరించాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** గీత వృత్తిదారుల అపరిష్కృంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గీత పనివారల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులను తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిల్ గౌడ్, కో ఆర్డినేటింగ్ సెక్రటరీ బొమ్మగాని నాగ భూషణం, సంఘ ఉపాధ్యక్షులు కెవిఎల్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి.జి. నరేంద్ర ప్రసాద్‌తో కూడిన ప్రతినిధి వర్గం కలిసి విజ్ఞప్తి పత్రం అందించారు. నిజామాబాద్ జిల్లా, ఎరగడ్ల మండలం, తాళ్ళరాంపూర్ గీత వృత్తిదారులను గ్రామ బహిష్కరణ చేసిన విలేజ్ డెవలప్మెంట్ కమిటీ వారిపై తాటివనం ధ్వంసం చేసిన వారిపై చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకుని బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని మంత్రుల దృష్టికి సంఘం ప్రతినిధులు తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో గీత వృత్తిదారులకు ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలకు, పెన్షన్ రూ.5000 పెంచాలని, అర్హులైన గీతవృత్తిదారులందరికీ సేఫ్టీ కిట్స్ అందించాలని వారు కోరారు. రాష్ట్రంలో గీత వృత్తిదారులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా డబ్బు, పెన్షన్, బకాయిలు చెల్లించాలని, వన పెంపకానికి సహకార సంఘాలు, టిఎఫ్‌టిలకు 10 ఎకరాల భూమి ఇవ్వాలని, భర్త చనిపోయిన కార్మికుని భార్యకు విధిగా పెన్షన్‌ను కొనసాగించాలని, రాష్ట్రంలో గీత వృత్తిదారులకు ఆర్థిక సహకారం అందించేందుకు చర్యలు చేపట్టడం, స్కిల్ యూనివర్శిటీలో గీత వృత్తిదారులకు శిక్షణ ఇచ్చే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు. అందుకు చర్యలు తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చారు.


## జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానం



**ప్రజాపక్షం / హైదరాబాద్:** గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం జూన్ 14న ఉంటుందని తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్‌డిసి) చైర్మన్ దిల్ రాజ్ తెలిపారు. హెచ్‌ఐసిసి వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ గద్దర్ అవార్డ్స్ కర్టెన్ రైజ్ కార్యక్రమంలో ఈ విషయాన్ని దిల్‌రాజ్ వెల్లడించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టిఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు, గద్దర్ ఫిల్మ్ అవారడ్స్ జ్యూరీ ఛైర్మన్ జయసుధ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**సినిమా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రోత్సాహం:**

కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తున్నాయని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలుగు చిత్రాలను మాత్రమే కాకుండా ఉర్దు చిత్రాలను కూడా ప్రోత్సహిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సినిమా అవార్డులు నిర్లక్ష్యానికి గురైందన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం బలంగా ఉపయోగపడే తెలుగు సినిమా పరిశ్రమను బాధ్యతాయుతమైన ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఆ సినిమాల ద్వారా సమాజానికి సందేశాలను అందించాలని ఈ ప్రభుత్వం భావిస్తున్నదన్నారు. అందుకే సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఈ ప్రభుత్వం తప్పనిసరిగా తెలుగు సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తంగా చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అని తన పాటలతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. గద్దర్ పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం అని హైదరాబాద్ నగరంలో జరగబోయే చలనచిత్ర అవవార్డుల ప్రదానోత్సవం గురించి ప్రతిచోట మాట్లాడుకునేలా గొప్పగా నిర్వహిస్తామన్నారు. అందుకు అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి అందజేస్తామన్నారు. అవార్డుల కోసం ఎలాంటి రాగద్వేషాలకు అతీతంగా సినిమాల ఎంపిక ఉండాలని జ్యూరీని కోరారు. గద్దర్ అవార్డుతో వ్యక్తులుగా చలన చిత్రపరిశ్రమకు గొప్ప పేరు తీసుకువచ్చిన వారి పేరుమీద వివిధ అవార్డులు ఇస్తున్నామని చెప్పారు. ఈ అవార్డులు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని చెప్పారు.



## స్థానిక సంస్థలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

### ములుగు జిల్లాలో మావోయిస్టుల గాలింపు చర్చలు ఆపాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 'గ్రామ సీమలే'' దేశానికి పట్టుకొమ్మలని, అందుకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేయాలంటే తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగ గ్రామపంచాయతీలోని ఫ్రీజ్ చేసిన నగదును విడుదల చేయాలని, ఈ కారణంగా సిబ్బందికి వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడ లేదన్నారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, మండల, జిల్లా పరిషత్లకు విధిగా ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల వాటి స్వయం ప్రతిపత్తిని కోల్పోయి రాష్ట్ర ప్రభుత్వం మీద ఆధారపడాల్సివస్తుందని పేర్కొన్నారు. 1992లో ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థలకు నేరుగా నిధులు విడుదల చేయాలని, విధిగా ఐదేళ్లకోసారి ఎన్నికలు జరగాలని ఉద్దేశంతో 73,74 సవరణలు తీసుకొచ్చారని, అందుకు అనుగుణంగా తక్షణమే ఎన్నికలు నిర్వహించాలన్నారు. గతంలో పనిచేసిన మాజీ సర్పంచులు అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులు చేపట్టారని, ఇందుకు సంబంధించి పెండింగ్ బిల్లులనువెంటనే విడుదల చేయాలని చాడా వెంకటరెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

**ములుగు జిల్లాలో మావోయిస్టుల గాలింపు చర్చలు ఆపాలి**

మావోయిస్టులపై జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేసి, వారితో కేంద్రం శాంతి చర్చలు జరపాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా చత్తీష్‌ఘడ్, తెలంగాణ సరిహద్దులోని ములుగు, కర్రె గుంటలో సిఆర్‌పిఎఫ్ బలగాలు మోహరింపును ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్రంలో 3వసారి అధికారంలోకి వచ్చిన బిజెపి వామపక్షభావజాలంపై యుద్ధం ప్రకటించారని, నక్సలిజంను అంతం చేయడానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పంతం పట్టి మరీ బూటకపు ఎన్‌కౌంటర్లతో వందల మంది మావోయిస్టులను మట్టే పెట్టారన్నారు. సిద్ధాంతం నమ్ముకున్న మావోయిస్టులు ఇప్పటికే చాలా మంది లొంగిపోయారని, మిగిలిన వారు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నా, ఎందుకు కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ప్రశ్నించారు. మావోస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం దేశంలోని పౌరులను అంతం చేయాలని ఆలోచన వీడనాడి మానవీయత కోణంలో ఆలోచించాలని, పంతం వీడి తక్షణమే చర్చలకు తగిన వాతావరణ కల్పించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తోందని చాడ వెంకటరెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు.






Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com